RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఘనంగా రాఖీ

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :115 ఆదివారం , ఆగష్టు 10, 2025, పేజీలు -20 వెల :5/-

## మేం లేకుండా శాంత చర్చలా?

-రష్యాతో ఎటువంటి రాజీలు చేయబోం-

-ట్రంప్, పుతిన్ భేటీపై జెలెన్స్కీ వ్యాఖ్యలు- 2

## ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

-అమెరికా ఆర్థికవేత్త కీలక వ్యాఖ్యలు-

-ఓపిక పట్టండి అంటూ భారత్‌కు సలహా- 2

## ఇండియా ఎవరి ముందూ తలవంచదు

కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ 2



## రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి



2లో.

-కవ్విట్ బిజెపి నినాదంతో ముందుకు వెళ్లాల్సందే

-గాంధీభవనల్‌ఓ క్వింట్‌ఇండియా కార్యక్రమంలో పిసిసి చీఫ్



-సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు

-రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి

-సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

హైదరాబాద్,ఆగస్టు9: తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.



## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

-కావాలనే రిజర్వేషన్లపై బీజేపీ రాద్ధాంతం

-పొన్నం ప్రభాకర్

## ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర

-పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన

-బిసి రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

-మీడియా చిట్‌చాట్‌లో మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్,ఆగస్ట్9: ఏఐసీసీ ఆదేశాల మేరకే జనహిత పాదయాత్ర చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ పాదయాత్రకు పెద్దఎత్తున స్పందన వచ్చిందన్నారు. ప్రజలు కూడా నేరుగా వచ్చి కలుస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతినెల కొన్ని నియోజకవర్గాల్లో జనహిత పాదయాత్ర చేస్తానన్నారు. ఈ నెల చివరి వారంలో దీనికి రెండో దశ ఉంటుందని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల దిల్లీ ధర్నాకు ఖర్గే, రాహుల్ గాంధీ రాలేకపోయారని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. భాజపా మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని భాజపా జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందుకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. బీసీ జనాభా లెక్కలు తెలుసుకునేందుకే కులగణన చేసినట్లు- తెలిపారు. ఆ తరువాతే.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చేసిందని, చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. కులగణన మోడల్‌ను రాహుల్, ఖర్గే ప్రశంసించారని హర్షం వ్యక్తం చేశారు. ధర్నాకు రాహుల్, ఖర్గే

## బహుశా రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటా : మల్లారెడ్డి



హైదరాబాద్,ఆగస్టు9 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

### ఫోన్ ట్యాపింగ్‌లో తండ్రీకొడుకుల హస్తం : బండిసంజయ్



కరీంనగర్,ఆగస్టు9: ఎప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుపాలు కావల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలన్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుందని పేర్కొన్నారు. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉందని, కానీ విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

-ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్



ఢిల్లీ, ఆగస్టు 9: ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్నీ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు.

## యాంటీ ర్యాగింగ్ వీక్ పెట్టాల్సిందే

-మెడికల్ కళాశాలలకు ఎన్ఎంసీ ఆదేశాలు-




హైదరాబాద్,ఆగస్టు9 దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఆగస్టు 12 నుంచి ఆగస్టు 18 వరకు యాంటీ ర్యాగింగ్ వీక్‌ను పాటించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తన పరిధిలోని అన్ని మెడికల్ కాలేజీలను కోరుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆగస్టు 12వ తేదీని యాంటీ ర్యాగింగ్ డేగా అన్ని మెడికల్ కాలేజీల్లో సెలబ్రేట్ చేసుకోవాలని పేర్కొంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. యూజీసీ నిర్దేశించిన యాంటీ-ర్యాగింగ్ ఫ్రేమ్‌వర్క్ అమలులో భాగంగా దీనిని పాటించాలని తన నోటీసులో పేర్కొంది. ఈ నిబంధనలు తప్పనిసరని స్పష్టం చేసింది. అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఈ నిబంధనలలో పేర్కొన్న పర్యవేక్షణ విధానాలుతో సహా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కూడా పేర్కొంది. యాంటీ-ర్యాగింగ్ వీక్ సందర్భంగా మెడికల్ కాలేజీల్లో పలు కార్యకలాపాలను నిర్వహించాలని యూజీసీ వివరించింది. ఈ సందర్భంగా యాంటీ-ర్యాగింగ్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, నినాదాలు రాయడం, వ్యాస రచన, పోస్టర్ తయారీ, ఫోటోగ్రఫీ పోటీలు, వీధి నాటకాలు, యాంటీ-ర్యాగింగ్ ఇతివృత్తాలపై డిబేట్స్ వంటి కార్యకలాపాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని సూచించింది.

· మిగతా2లో

## భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

-చెరువులను తలపిస్తున్న రహదారులు

-నిండుకుండలా హిమాయత్‌సాగర్

5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల

తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్..

మరో 4 రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్,ఆగస్టు9 : కనీవినీ ఎరగని వర్షం. ఈ మధ్యకాలంలో ఇలాంటి వర్షాన్ని మేము చూడలేదని ప్రజలు చెబుతున్నారు. దాదాపు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన వర్షం... ఆ తర్వాత తీవ్ర రూపం దాల్చింది. కేవలం రెండు గంటల్లో నగర వ్యాప్తంగా సగటున 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దీంతో ఉద్యోగాలు, ఇతరత్రా పనులపై బయటకు వెళ్లినవారికి మొన్నటి రాత్రి కాళ రాత్రి అనే చెప్పాలి. రోడ్డుపై ప్రయాణించిన వారికి పట్టపగలే చుక్కలు కనిపించాయి. గత రెండు మూడేళ్లలో ఈ రేంజ్ వర్షం పడలేదని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో క్లౌడ్ బరస్ట్ కావడంతో ఒక్కసారి వర్షం పడింది. ఇక రాజధానిలో నాలాల కెపాసిటీ 2 సెంటిమీటర్ల వర్షం వరకు తట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఎక్స్ పాండ్ చేయలేదు. ఒక మొన్న గురువారం ఒక్కసారిగా అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లన్ని నదులను తలపించాయి. ముఖ్యంగా ఆమీర్ పేట మెట్రో కింద బస్సులు మునిగిపోయేంత నీళ్లు చేరాయి. ఒక్క ఆమీర్ పేట మాత్రమే కాదు.. యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్, మలక్ పేట, కందికల్ గేట్, రాజన్నబావి, హైటెక్ సిటీ, ఛత్రినాక, అంబర్ పేట, గాంధీ నగర్, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఇక బయటకు వాహనాలపై వెళ్లిన టూ వీలర్స్ వాళ్లకు చుక్కలు కనిపించాయనే చెప్పాలి. చాలా మంది బండ్ల సైలెన్సర్ లోకి నీళ్లు చేరడంతో బండి ముందుకు పోలేని పరిస్థితులు నెలకున్నాయి. దీంతో కొంత మంది బండ్లను అక్కడే ఒదలేసి ఆటోలను, క్యాబ్ లను ఆశ్రయించి బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరారు. సాధారణ రోజుల్లో ఇంటికి చేరుకోవడానికి పట్టే సమయం కన్నా.. మూడు నాలుగు గంటలు సమయం ఎక్కువే పట్టింది. నిన్న కూడా హైదరాబాద్ లో సరూర్ నగర్ లోని విరాట్ నగర్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అటు సంతోష్ నగర్ లోని ఖలేందర్ నగర్ లో 6.3 సె.మీ వర్షపాతం నమోదు అయింది. ఎల్బీ నగర్, చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ, బేగం బజార్ ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల నుంచి 4.5 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. ఇక రాబోయే 4 రోజుల్లో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడబోతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుసున్నాయి.

· మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# మేం లేకుండా శాంత చర్చలా?

న్యూఢిల్లీ,ఆగస్ట్9 :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరగనున్న శిఖరాగ్ర సమావేశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ శనివారం తీవ్రంగా వ్యతిరేకించారు. ఉక్రెయిన్ ప్రత్యక్ష ప్రమేయం లేకుండా కుదిరిన ఏదైనా ఒప్పందం అసమర్థమైనది, ప్రమాదకరమైనది అని అన్నారు. ఈ శుక్రవారం అలాస్కాలో జరగనున్న ఈ సమావేశం ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా ఒక సంభావ్య అడుగుగా అభివర్ణించబడుతోంది. అయితే అమెరికా, రష్యా మధ్య ద్వైపాక్షిక చర్చల ద్వారా మాత్రమే శాంతిని సాధించవచ్చనే భావనను జెలెన్స్కీ ఖండించారు. తన అధికారిక టెలిగ్రామ్ ఖాతాకు పోస్ట్ చేసిన సందేశంలో ఉక్రేనియన్ నాయకుడు తన రాజ్యాంగం ద్వారా రక్షించబడిన దేశ ప్రాదేశిక సార్వభౌమాధికారం చర్చలకు అర్హమైనది కాదని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ రష్యాకు తాను చేసిన పనికి ఎటువంటి అవార్డులు ఇవ్వదు అని జెలెన్స్కీ అన్నారు. ఉక్రేనియన్లు తమ భూమిని ఆక్రమణదారునికి ఇవ్వరు. ఉక్రెయిన్ లేని ఏవైనా పరిష్కారాలు అదే సమయంలో శాంతికి వ్యతిరేకంగా పరిష్కారాలు. అవి ఏమీ తీసుకురాలేవు. ఇవి నిర్జీవ పరిష్కారాలు అవి ఎప్పటికీ పనిచేయవు అని పేర్కొన్నారు. జెలెన్స్కీ వ్యాఖ్యలు ఉక్రెయిన్, యూరప్‌లో పెరుగుతున్న ఆందోళనలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఉక్రెయిన్‌ను పక్కనపెట్టి శాంతి ప్రక్రియను ఉక్రెయిన్, యూరోపియన్ ప్రయోజనాల నుండి దూరం చేయగలదని ఆందోళన చెందుతున్నారు. జెలెన్స్కీతో సంప్రదించే ముందు పుతిన్‌తో కలవాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఆ ఆందోళనలను మరింత తీవ్రతరం చేసింది

# ఇండియా ఎవరి ముందూ తలవంచదు

న్యూఢిల్లీ,ఆగస్ట్9 :

సుంకాల పేరుతో లొంగదీసుకోవాలనుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం టారిఫ్స్ ట్రంప్ విధించగా, ఎవరి దగ్గర దిగుమతి చేసుకోవాలో అమెరికా నిర్దేశించలేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇప్పుడు ఇండియా ఎవరి ముందు తలవంచదని తేల్చిచెప్పింది. ట్రంప్?కు మరోసారి పరోక్షంగా గట్టి సమాధానం పంపింది! ఈ మేరకు ఇటీవల జరిగిన బిజినెస్ టుడే ఇండియాఏ100 సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్, ఇండియా ఎవరి ముందు తలవంచదని వ్యాఖ్యానించారు. ప్రపంచ వాణిజ్య సమూహాలతో భారత్ భవిష్యత్తు సంబంధాలు చాలా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నాయని తెలిపారు. ఏటా ఆరున్నర శాతం వృద్ధి చెందుతుందని, మరింత వేగవంతంగా వృద్ధి చెందడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.గత సంవత్సరం కంటే ఈ ఏడాది భారత్ ఎక్కువ ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందని తెలిపారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగు దేశాల (యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్) కూటమితో జరిగిన చర్చలను గుర్తుచేసుకుంటూ, భారత్?ది నాలుగు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదేనని తెలిపారు. భారత్?లో యువ శక్తి ఉందని అన్నారు. %జుఖీూా% దేశాలు భారత్?లో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని కేంద్రమంత్రి వెల్లడించారు. దీని ద్వారా 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం 50 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని తెలిపారు. అక్టోబర్ 1 నుంచి %జుఖీూా% ఒప్పందం అమలులోకి రానుందని ప్రకటించారు. అక్కడ నుంచి నాలుగు దేశాల మధ్య వాణిజ్యం మరింత సులువుగా మారుతుందని తెలిపారు. దేశాల టారిఫ్స్, సాంక్షన్స్ కారణంగా వాణిజ్యంలో డీ గ్లోబలైజేషన్ అవుతోందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఇండియా ఎగుమతులు, దిగుమతులపై ఎవరూ ప్రభావం చూపలేరని తెలిపారు. భారత్ ఎవరి ముందు తలవొంచదని స్పష్టం చేశారు. దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్లు బలంగా ఉన్నాయని తెలిపారు. సవాళ్ల సమయాల్లో భారత్ ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ఉన్నత నాయకుడి నేతృత్వంలోని దేశం నేడు బలంగా, గౌరవంగా ఉందని తెలిపారు.

# భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

-మొదటిపేజీ తరువాయి

వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళు ్తండడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుంచి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ, కిస్మత్‌పూర్ బుద్వేల్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావొద్దని పోలీసులు సూచిస్తున్నారు.దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. చాలా యేళ్ల తర్వాత హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ కు చేరుకుంది. అటు మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అటు హిమాయత్ సాగర్, మూసీ, ట్యాంక్ బండ్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారీ వర్షాలు పడితే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు అనాల్సిందే.

# యాంటీ ర్యాగింగ్ వీక్ పెట్టాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

ఇందులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేసి, వారిని భాగస్వాములను చేయాలని తెలిపింది. డిజిటల్ పోస్టర్లు, షార్ట్ వీడియోలు, యాంటీ-ర్యాగింగ్ సందేశాలను హైలైట్ చేసే రీల్స్‌పై దృష్టి సారించేలా నేషనల్ కాంటెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కాలేజీలు, యూనివర్సిటీలు కృషి చేయాలని యూజీసీ ఆదేశించిందిఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు యాంటీ-ర్యాగింగ్ పోర్టల్ అందుబాటులో ఉన్నాయి. విద్యా సంస్థలు డిజిటల్ ప్రచారం కూడా చేయవచ్చు. ర్యాగింగ్ వ్యతిరేక సందేశాలను ప్రోత్సహించే సంస్థల నుంచి వీడియో సందేశాలను వినియోగించవచ్చని వివరించింది. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సెల్ఫీ కార్నర్‌ల వంటి సృజనాత్మక మార్గాలు వంటి అవగాహన కార్యకలాపాలను క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని సూచించింది. ఆఫ్‌లైన్ కార్యకలాపాలతో పాటు విద్యార్థులు, అధ్యాపకుల కోసం విద్యా సంస్థలు యాంటీ-ర్యాగింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న షార్ట్ మువీలు, అవగాహన వీడియోలను ప్రదర్శించాలని సంస్థలకు సూచించింది.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కేక్ కట్ చేసి, పటాసుల పేల్చి, మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ నాయకులు-

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 09)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశానుసారం, బోయినిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్,ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వడ్నాల యగ్నేష్, ఉపాధ్యక్షులు వెలమ కృష్ణారెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మంద వెంకటేష్, మాజీ మండలాధ్యక్షుడు నాగుల వంశీ, నక్క శ్రీకాంత్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, జలంధర్, గడ్డి కమలాకర్, రఫీ,యాస అనిల్ ,మారుతి,భూమేష్,మండల శ్రీను,శ్రీకాంతాచారి, వివేక్ ,రమేష్, సాగర్, మిరపల రమేష్, పోల రమేష్, పోలే హరీష్ , మ్యాకల ప్రశాంత్, శేఖర్ , తిరుపతి, శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

న్యూఢిల్లీ,ఆగస్ట్9: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పేరుతో భారత్?పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. దానిపై సొంత దేశంలోనే ట్రంప్?కు వ్యతిరేకత ఎదురవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు ట్రంప్ టారిఫ్? వార్?ను ఖండిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్?పై ట్రంప్? సుంకాల అంశంపై మాట్లాడారు. సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా అర్థరహితమని ఓ జాతీయ మీడియా సంస్థతో స్టీవ్ హాంకీ వ్యాఖ్యానించారు. తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిదని అప్పట్లో నెపోలియన్ చెప్పారని అన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచదేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోందని స్టీవ్ హాంకీ తెలిపారు. టారిఫ్‌లపై ట్రంప్ విధానాలు చాలా చెత్తగా ఉన్నాయని విమర్శించారు. సుంకాల అంటూ ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని ఆయన దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్, ట్రంప్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలని తెలిపారు. అమెరికన్ల వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని అంచనా వేశారు. దీనివల్ల అమెరికా ఆర్థికవ్యవస్థకే నష్టం చేకూరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భారత్?పై ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంలో తొలుత 25 శాతం టారిఫ్స్ విధించారు. అవి ఇటీవల అమల్లోకి కూడా వచ్చాయి. అంతకుముందు రోజే సుంకాలను మరో 25 శాతం పెంచారు. దీంతో 50 శాతానికి చేరాయి. రెండో పెంచిన సుంకాలు మరికొద్ది రోజుల్లో అమల్లోకి రానున్నాయి. ఇవి కాకుండా భవిష్యత్తులో మరింతగా విధిస్తామని తెలిపారు. సుంకాల విషయం తేలేవరకు న్యూదిల్లీతో వాణిజ్య చర్చలు కూడా జరపబోమని తేల్చిచెప్పారు. దీంతో రెండు దేశాల మధ్య విబేధాలు వచ్చాయి. ట్రంప్ సుంకాలను భారత్ తీవ్రంగా ఖండించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎవరికీ తలవంచమని తేల్చి చెప్పింది. "భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల నిర్ణయం పూర్తిగా అర్థరహితం ఎక్కడో విషయం ఏంటంటే.. "తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్ళకపోవడం మంచిదే"ననేది నెపోలియన్ చెప్పిన మాట. ఇప్పుడు ట్రంప్ తో ప్రపంచ దేశాలకు ఇదే వర్తిస్తుంది. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధం చేస్తున్న ట్రంప్ తనని తానే నాశనం చేసుకుని సమయం వస్తుందని అనిపిస్తుంది. భారతదేశ విషయానికి వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపికతో ఉంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను కదిలించకపోవడం మంచిది. ఎందుకంటే ట్రంప్ కట్టే టారిఫ్ పేక మేడ త్వరలోనే కుప్పకూలుతుంది" అని ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు. ఇతర దేశాల దిగుమతులపై సుంకాలు అధికంగా పెంచుతున్న నేపథ్యంలో అమెరికాను తమ వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని హాంకీ అంచనా వేశారు. డోనాల్డ్ ట్రంప్ టారీఫ్ విధానాలు పరమ చెత్తగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాతో భారత్ వాణిజ్యం పెట్టుకుందని కారణంతో మన దేశంపై డోనాల్డ్ ట్రంప్ అధిక సంఖ్యలను విధించిన విషయం తెలిసిందే. ఇటీవలే 25 శాతం సుంకాలను విధించిన ట్రంప్ ఇప్పుడు మరో 25 శాతాన్ని అదనంగా టారిఫ్‌లు పెంచుతూ మొత్తంగా 50% విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ సుంకాల విషయం తేలే వరకు ఢిల్లీ తో అనగా మోడీ ప్రభుత్వంతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య విభేదాలు ఏర్పడినట్లు అయ్యింది. అయితే ఇప్పటికే ట్రంప్ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇది అన్యాయం, అసమంజసమైనదని పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తామంటూ స్పష్టం చేసింది.

## హైకోర్టు ఆదేశాలకనుగుణంగా స్థానిక ఎన్నికలు

హైదరాబాద్,ఆగస్టు9(ఆర్ఎన్ఎ): బీసీల రిజర్వేషన్లపై బీజేపీ పార్టీ కావాలనే రాద్ధాంతం చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే స్థానిక ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా పేర్కొనలేదని స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కావాలనే బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు.. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి సోదరులకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా సీతక్కకు మంత్రి పొన్నం చీరను బహూకరించారు. సీతక్క నుంచి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సీతక్కకు పొన్నం ప్రభాకర్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాఖీ పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీ కట్టారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సోదరి సీతక్క అంటూ ఆత్మీయంగా పలకరించి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుకి మంథని నియోజకవర్గ మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

హైదరాబాద్,ఆగస్టు9(ఆర్ఎన్ఎ): రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్ర ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీ-ష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్య్ర కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కొమురం భీం ప్రాజెక్టు కాలువ కు గండి

-పూర్తిగా కుంగిపోయిన మట్టి
-పక్కకు మల్లుతున్నా కాలువ నీళ్ళు
-ఆందోళన చెందు తున్నా కాలువ పరివాహక గ్రామ వాసులు

వాంకిడి ఆగష్టు 9 (తెలంగాణ పత్రిక):-





కొమురం భీం జిల్లా లో గత పదిహేను రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దాంతో కొమురం భీం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు కాలువ గేట్లను ఎత్తి నీళ్ళను దిగువన వదులుతున్నారు.దాంతో ప్రాజెక్టు కాలువ లో నీళ్ళు భయకరం గా ఉరుకులు వేస్తున్నాయి.వాంకిడి మండలంలోని వాంకిడి (ఖుర్ద్) గ్రామం శివారులో కొమురం భీం ప్రాజెక్టు కాలువ గండి పడి పెద్ద గుంత ఏర్పడటంతో అక్కడున్న మట్టి మొత్తం కుంగి పోవడడం తో ప్రాజెక్టు కాలువ నీళ్ళు పక్కకు మల్లు తున్నాయి.దాంతో కొమురం భీం ప్రాజెక్టు కాలువ ప్రవహిస్తున్నా దిగువన ఉన్నా గ్రామ వాసులు ఎప్పుడు ఏ క్షణాన ఏమి జరుగుతుందని బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్నా వాంకిడి తాజా మాజీ సర్పంచ్ బండే తుకారాం ప్రమాదం ఉందని నిన్న మండల తహశీల్దార్ డి.కవిత, మరియు జిల్లా నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి, కాలువ గండి పడిన చోటు జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను తన తో పాటు తీసుకొని వెళ్లారు. అనంతరం దగ్గరుండి గండి పడిన చోట వెంటనే మరమ్మత్తులు చేసి, కాలువ పరివాహక గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే ఈ సమస్య కు త్వరిత గతిన శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని, మాజీ సర్పంచ్ తుకారాం సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా జరిగిన రక్షాబంధన్ వేడుకలు





కామారెడ్డి,ఆగష్టు9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను కామారెడ్డి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు శివాలయాలలో ప్రత్యేక పూజలు యజ్ఞాలు భక్తులు నిర్వహించి అత్యంత వైభవంగా రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు వేలాదిమంది భక్తులు మహిళలు చిన్నలు తేడా లేకుండా అందరూ ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయాల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు నూలు పున్నమి సందర్భంగా శివాలయాలను రంగురంగుల పూలదండలతో పాటు రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు ఉదయం నుండి భక్తులు పవిత్ర స్థానాలు ఆచరించి చెరువు నుండి నీటిని తీసుకువచ్చి శివలింగంపై కుంబాభిషేకం నిర్వహించారు ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. ప్రతీ ఇంట్లో సోదరి మణులు తమ సోదరులకు రాఖీలు కట్టి అప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. సోదరులకు సోదరీమణులు రాఖీ లు కట్టి స్వీట్లు తినిపించారు దీనితో ఇతర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో సోదరీమణులు గ్రామాలకు వచ్చి వెళుతుండడంతో ఆర్టీసీ బస్సులు బస్టాండ్ లో మహిళలతో నిండి పోయాయి గ్రామాలలో పెద్ద ఎత్తున భక్తుల సందడి కొట్టొచ్చినట్టు కనిపించింది కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు దోమకొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉదయం కుంబాభిషేకం అనంతరం భద్రావతి భవనాలు శిల కళ్యాణోత్సవ వైభవంగా నిర్వహించారు అనంతరం జగ్నోపదేశం భక్తుల మధ్య వేద పండితుల మంత్రోచ్చానారాయణ మధ్య వైభవంగా జరిపించారు అనంతరం భక్తులకు జంజాలను పంపిణీ చేశారు ప్రత్యేకంగా నూలుకున్న ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు సాయంత్రం వేళ అలంకరించిన ప్రత్యేక రథంపై ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు ఊరేగించారు ఈ కార్యక్రమాలలో ఆలయాల కమిటీల ప్రతినిధులు భక్తులు పాడిదారులు యువకులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

-మొదటిపేజీ తరువాయి

కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, శనివారం రోజున యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, గూడూరు మండల కేంద్రంలోని ఏపూరు సుభాష్ రెడ్డి ఇంటి వద్ద, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్ ఆధ్వర్యంలో, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని గుండెంగా, మదనాపురం గాజుల గట్టు అయోధ్య పురం మొదలుకొని పలు గ్రామాలలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ నరేష్ రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి,



జిల్లా నాయకులు బుడిగె సతీష్ గౌడ్ , జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. రసూల్, పట్టణ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలు నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణ, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్ గౌడ్, అర్రెం వీరస్వామి, పట్టణ యూత్ అధ్యక్షుడు వల్లెపు నాగరాజు, కృష్ణ,



సునీల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, అభిరామ్, నరేష్ నాయక్, మోహన్, సాజహాన్ సతీష్, అశోక్, రవి వర్మ, మధు, కళ్యాణ్ భాస్కర్, రాజు, రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ అంతర్జాతీయ దినోత్సవం

"తెలంగాణ పత్రిక" మంచిర్యాల జిల్లా ఆర్సి తుడుం జితేందర్, ఆగస్టు 9

జన్నారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీ సంఘ నాయకులు శనివారం ఉదయం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే తమ హక్కులు సాధించుకోవచ్చు అన్నారు. 1994 డిసెంబర్ 23న జరిగిన 49/214 తీర్మానం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ, ప్రపంచ మూలవాసుల అంతర్జాతీయ దశాబ్దం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ మూలవాసుల అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ తేదీ



1982లో మానవ హక్కుల ప్రచారం మరియు రక్షణపై ఉప-కమిషన్ యొక్క మూలవాసుల జనాభాపై యూనియన్ వర్కింగ్ గ్రూప్ యొక్క మొదటి సమావేశం జరిగిన రోజును సూచిస్తుంది. జన్నారం మండల అద్యక్షులు తుడుందెబ్బ రాయి సిడం కాలి, రాయిసెంటర్ సారె మెడి, నుర్సుకోల సంపత్, పూసం సోనేరావు, ఆదివాసి సేన మండల అధ్యక్షులు, దుర్వ యెశ్వంత్ రావు, తోటి సంఘం రాష్ట్ర నాయకుడు పెంద్రం రాజేష్, ప్రధాన్ సంఘం మండల నాయకులు, కుర్సింగ ముతి రాజేష్వర్, మండల అద్యష్టలు. కొడప ఆనందరావు, ఉర్వేత దర్ము, తోడషం గంగు పటేల్ మండెడి ననేశ్వర్, మర్సుకొల శ్రావణ్, ఆడ హన్మంతరావు. మడేవి నాగార్జున్, రాయిసేడం జ్యోరాం, జఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ ఆదివాసీ సంఘం నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైపోయింది

-హాస్టళ్లలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులుకునాణ్యమైన విద్యతోపాటు రుచికరమైనభోజనం

-ప్రభుత్వ హాస్టళ్లలో.. పురుగుల అన్నమే పరమన్నమా.

-విద్యార్థుల బాగుగోలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నా ప్రిన్సిపాల్‌పై అధికారులు చర్యలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు సంగారెడ్డి జిల్లా మునిపల్లి, ఆగస్టు 9:

హాస్టళ్లలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైపోయింది. దీంతో బుదేరా మహిళ డిగ్రీ రెషిడెన్సీయల్ హాస్టళ్ళల్లో సంబంధిత ప్రిన్సిపాల్ ఇష్టరాజ్యంతో విద్యార్థులకు రుచికరమైన భోజనాలు కరువయ్యాయి. మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో గల తెలంగాణ మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో



విద్యార్థులకు పురుగుల అన్నమే పరమాన్నం మాదిరిగా వడ్డిస్తున్నా పట్టించుకునే వారే లేరా అని పలు సంఘాల నాయకులు అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాలు పెడుతున్నారా లేదా అని పలు సంఘాల నాయకులు మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్‌కు వెళ్లి తనిఖీలు చేపడుతుండగా వారిపై ప్రిన్సిపల్ దురుసుగా మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లోకి రావాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి ఉండాలి. అలాకాకుండా లోపలోకి వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించినట్లు తెలిపారు. విద్యార్థులకు పురుగుల అన్నం




పెడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హాస్టల్‌లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెప్పిన వారిపై కూడా ప్రిన్సిపాల్ కక్ష గట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సంఘాల నాయకుల దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. విద్యార్థుల బాగుగోలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నా స్థానిక ప్రిన్సిపాల్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీపౌర్ణమి

-ఇంటింటా ఆత్మీయబంధం'రక్షా బంధన్'

-ప్రజలంతా ఘనంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి

-సోదరభావానికి ప్రతీక

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 9 ( తెలంగాణ పత్రిక )

తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం' ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని నేడు ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకోనున్నారు. అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపారు. భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరునికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది. ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం



లేకుండా జరుపుకునే పండుగ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ వేడుక.. రక్తసంబంధానికి ప్రతిరూపం.. తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం.. రక్షాబంధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. ఆప్యాయతలకు సాక్షిభూతమై అవనిపై అజేయంగా వర్ధిల్లుతున్న సంబురం.తోడబుట్టిన అన్నాచెల్లెళు ,,అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధ(రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా కుటుంబ బంధాలు,రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని,మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు .భారతీయ సంస్కృతికి,జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు.అన్నాదమ్ముళ్లకు రాఖీలు





కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ వేడుక.. రక్తసంబంధానికి ప్రతిరూపం.. తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం.. రక్షాబంధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. ప్రధానంగా సోదరుల క్షేమాన్ని కాంక్షించి అక్కాచెల్లెళ్లు మహావిష్ణువును ధ్యానిస్తూ సోదరుల చేతికి రక్ష కట్టే సందర్భంగా చెబుతారు. అందుకే ఈ పండుగను రక్షాబంధనం అంటారు. దీన్ని శ్రావణ పౌర్ణమి రోజున తోడబుట్టిన వాళ్లు తన సోదరులకు రాఖీ కట్టి తమ పేగుబంధాన్ని చాటుకుంటారు..

# ఎత్తోండ లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

-మాల సంఘం ఆధ్వర్యంలో....

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 9.

కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామంలో బుద్ధ మందిరములో బుద్ధుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచశీల ప్రార్థనలు చేశారు. బుద్ధుని విగ్రహం వద్ద ప్రతినెల పౌర్ణమి నాడు గ్రామ ప్రజలకు పండ్లను పంపిణీ చేస్తామని కోటగిరి మాల సంఘ మండల అధ్యక్షులు దండు భూమేష్ తెలిపారు. నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని గ్రామ ప్రజలకు రాఖీలను పంపిణీ చేస్తూ స్వీట్లు పండ్లను పంపిణీ చేశామని తెలిపారు. రాఖీ పౌర్ణమి నాడు గ్రామంలో రాఖీలను పంపిణీ చేయడంతో అక్క చెల్లెళ్లతో ఆప్యాయతంగా పలకరింపులు, ప్రేమానురాగాలను పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు రాఖీలను కడుతూ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలుపుతూ అన్నదమ్ములకు ఆశీర్వాదం ఇచ్చారు. వారు మాట్లాడుతూ.... అన్నలు తమ్ముళ్లు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల మాల సంఘం అధ్యక్షుడు దండు భూమేష్ ఎత్తోండ గ్రామ సంఘం అధ్యక్షుడు చిన్న సాయిలు ఆవుల గంగారాం దండు సాయిలు మంచుకురి అశోక్ కిరణ్ బేగరి గంగాధర్ దండు లాలు సూర్యకాంత్ శంకర్ పటేల్ దశరత్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం





తెలంగాణ పత్రిక జహీరాబాద్ టౌన్ ఆగస్టు 09 :

పట్టణంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ 65వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి యూత్ కాంగ్రెస్ జెండాన్ని ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు హర్షవర్ధన్ రెడ్డి,ఇంద్రసేన రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జహీరాబాద్, మొగడంపల్లి మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్,సునీల్,%చీూఖ×% అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్,జహీర్ అరబ్బీ,సాయి తేజ గౌడ్,మోహీన్,కార్తీక్,దత్తు,. ప్రవీణ్ కుమార్ సత్వార్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం భూమి పూజలో

తెలంగాణ పత్రిక ఆగస్టు 09



మొగుడంపల్లి మండల పరిధిలోని లో విట్టు నాయక్ తండా లో శ్రీశ్రీ భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం భూమి పూజలో శ్రీ బాబు సింగ్ మహారాజ్ మా రాష్ట్ర ఎమ్మెల్సీ గారితో కలిసి ప్రోగ్రాంలో పాల్గొన్న మొగుడంపల్లి మండల్ మాజీ జెడ్పిటిసి విజయ్ మోహన్ రెడ్డి గారు భవాని మాత సేవలాల్ మహారాజ్ మందిరాన్ని తన వంతు 5 లక్షలు సాయం అందించారు ఈ ప్రోగ్రాం లో ఎంపీటీసీ సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు నాయక్ కారబారి తాండ పెద్దలు తాండ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ఆగస్టు,09,తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ , వేములవాడ పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగ0 మురళి, వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్నారం సాగర్,వేములవాడ అర్బన్ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, కోనరావుపేట మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్ సోషల్ మీడియా ఇంచార్జ్ అజయ్,వినయ్ సాగర్ భాస్కర్ సునీల్ ఇర్ఫాన్ నవీన్. అశోక్ వంశీ శేఖర్ హరీష్ నాగరాజ్ సల్మాన్ నవీన్ నక్క . యూత్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన డివిఎంసి, మెంబర్ జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పంబల్లా దుర్గాప్రసాద్.



సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఆగస్టు 09 న్యూస్ ప్రతినిధి టి .మాణిక్యం..

సంగారెడ్డి మండలంలోని పట్టణ ప్రజలకు డివిఎంసి, నెంబర్ జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సంగారెడ్డి తరఫున నివాసంలో రక్షబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అందరికీ సోదరీ సోదరీమణులకు పాటు, పట్టణ మహిళలకు అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వారి సోదరులతో రాఖీ కట్టించుకున్నారు చెల్లెళ్లకు అన్నలకు అనుసంధానమైనటువంటి రాఖీ పౌర్ణమి అందరూ జరుపుకోవాలని ఆయన తెలిపారు.రాఖి అంటే రక్ష.. భరోసా అని తెలిపారు, అనుబంధాల లోగిల్లో ఆత్మీయతను ఉలకబోస్తూ సోదరత్వానికి ప్రతీకగా జీవన మజిలీలో సురక్ష ఒక రక్ష. అమ్మలు సగం నాన్నలో సగం అన్నగా అనురాగాన్ని పంచి మేనమామగా పుట్టు వెంట్రుకలు, ఒల్లెలు అక్క చెల్లెళ్ల గమనంలో నిరంతరం సాగుతుంది చేతికి కట్టే రక్ష నాడీ స్పందన ప్రతిక్షణం, అనురాగాలు పలికి తీయని బంధం రక్షాబంధనం అని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంట్లో రాఖీ పండుగ సందడి



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :

రాఖీ పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఇంట్లో పండుగ సందడి.మల్లారెడ్డి అక్క చెల్లెల్లు నాగ మణి,కళావతి, ప్రమీల అన్నదమ్ములు అయినా మల్లారెడ్డి, నర్సింహా రెడ్డి, గోపాల్ రెడ్డి కు రాఖీలు కట్టి,స్వీట్ లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

-ఎంఎల్ఏ కు రాఖీ కట్టిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 9



జగిత్యాల పట్టణ 17 వ వార్డులో 10 లక్షలతో,18 వ వార్డులో 10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .రక్షా బంధన్ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలిపిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, మెప్మా సిబ్బంది,మహిళలు తదితరులు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎ ఒ శ్రీనివాస్,చుక్క నవీన్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,డిఇ వరుణ్,ఎఇ అనిల్ మాజీ కౌన్సిలర్ లు,వార్డు నాయకులు, అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## పాడే మోసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజుల ఆదిరెడ్డి శుక్రవారం కొత్తపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శనివారం గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన అంతిమయాత్రలో శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం పాల్గొని, ఆదిరెడ్డి మృతదేహానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి పాడెను మోశారు. ఆదిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మంచి కార్యకర్తను కోల్పోయిందని పేర్కొంటూ, ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :



సోదర సోదరీమణుల ఆప్యాయతకు నిదర్శనమైన రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమాను రాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు.ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సీనియర్ మహిళా నాయకురాలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసానికి చేరుకుని రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ మహిళలు అందరు పాల్గొని కార్పొరేటర్ ముద్దమన్నకు రాఖీ కట్టి,స్వీట్లు తినిపించారు.అనంతరం కార్పొరేటర్ సతీమణి ముద్దం భాగ్యమ్మ ఆడపడుచులకు కానుకలు ఇచ్చి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు..ల

## అన్న చెల్లెలి అనుబంధానికి నిదర్శనం రాఖీ బంధన్

తెలంగాణ పత్రిక ఆగస్టు09



రాయికోడ్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా రాఖీ బంధన్ పండుగ సందర్భంగా అన్న చెల్లెలి అనుబంధానికి ప్రేమకు నిదర్శంగా రాఖీ పండుగ నాడు రాయికోడ్ మండల బిఆర్ఎస్ నాయకుడు దత్తు పటేల్ కు అక్క, చెల్లెమ్మలు రాఖీని కట్టడం జరిగింది.

## ఘనంగా రక్ష బంధన్ వేడుకలు



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 9.

కోటగిరి మండల కేంద్రంలో రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరి ంచుకొని రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోదరి సోదరిమణిలు సోదరులకు రాఖి కట్టి రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్క చెల్లెల అనుబంధానికి, అక్క తమ్ముళ్ల అనురాగానికి పత్రిక రాఖీ పండుగ అని అన్నారు. అనంతరం ఒకరిని ఒకరు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకున్నారు.

# చెల్లి నేను నీకు రక్ష.. అన్న నువ్వు నాకు రక్ష...

-మనిద్దరం ఈ దేశానికి,ధర్మానికి రక్షగా ఉంటాం
-అక్షిత్ కుమార్,నిశ్చితా

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :





సోదర సోదరీమణుల ఆప్యాయతకు నిదర్శనమైన రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమాను రాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం.చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్య కు కట్టేదే ఈ రాఖీ.ఈ రాఖీపౌర్ణమినాడు నిత్యపూజలు చేసి ఇంటిలో ఒక చోట ముగ్గు,పీట వేసి సోదరుడుని కూర్చోబెట్టి బొట్టు పెట్టి రాఖీ కట్టవలెను.మిఠాయిలు తినిపించవలెను. సోదరుడు కృతజ్ఞతగా తన సోదరికి ధనం,బట్టలు,నగలు గానీ కానుకగా ఇవ్వడం ఆచారం.పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలోతలదాచు కుంటాడు.భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది.భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది.అదిగమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. ఈ సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడికి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్పగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట.అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట.దానికి కృతజ్ఞతగాఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు.అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితో పాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొని పోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. లియేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః ఎ తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల ఎఎ పై శ్లోకాన్ని పఠిస్తూ సోదరి-సోదరునకు విజయ ప్రాప్తి కోసం సోదరుని ముంజేతికి రాఖీ కట్టవలెను.శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా,ఓ రక్షాబంధనమా ! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుముఅని పై శ్లోకం అర్ధం.ఈసందర్భంగామనం అందరం ఈ దేశానికి,ధర్మానికి రక్షఉండాలి.ప్రజలందరి కీ అక్షిత్ కుమార్, నిశ్చితా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు..

# వేములవాడలో అంబరాన్ని అంటిన రాక్షబంధన్ సంబురాలు

వేములవాడ ఆగస్టు 9 తెలంగాణ దినపత్రిక

ప్రతి సంవత్సరం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రక్షాబంధన్ జరుపుకుంటారు. శ్రావణ మాస పౌర్ణమి నాడు వచ్చే పండగే రాఖీ పౌర్ణమి. అయితే చాలావరకు అసలు ఈ పండుగ ఎందుకు వస్తుందో కొందరికి తెలియదు. రాక్షసుల నుంచి కాపాడడం కోసమే వచ్చిందే రక్షాబంధన్. ఇది రాఖీ పండుగగా ప్రాచుర్యం పొందింది. అన్నాచెల్లెళ్లకు ఎటువంటి చిన్నచిన్న మనస్పర్థలు ఉన్నా గానీ కనీసం ఈ పండుగకు అయిన మనస్పర్థలు తొలగిపోయి కలిసిమెలిసి మెలగాలని రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం. ఈ రాఖీ పౌర్ణమి రాఖీ, రక్షా బంధన్, రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి అలాగే జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమతో సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.భారతదేశం అనేది సంపన్నమైన సంప్రదాయాలు, వైవిధ్యభరితమైన పండుగలు, మరియు బలమైన కుటుంబ బంధాలకు ప్రసిద్ధి. ఇలాంటి ఎన్నో పండుగల్లో రక్షా బంధన్అ అనే పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. రాఖీ అనే పేరుతో ప్రసిద్ధమైన ఈ పండుగ, అన్నా-చెల్లెళ్ల బంధాన్ని, ప్రేమను మరియు పరస్పర బాధ్యతను గుర్తుచేస్తుంది. "రక్షా బంధన్" అనే పదం రెండు సంస్కృత పదాల నుండి వచ్చింది 'రక్షా' అంటే రక్షణ, 'బంధన్' అంటే బంధం లేదా గాఢమైన అనుబంధం. ఈ పండుగలో చెల్లెల్లు తమ అన్నల చేతికి రాఖీ అనే పవిత్ర తాడు కడుతూ, వారు సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తారు. అన్నలు ఆమెను రక్షిస్తానని వాగ్దానం చేస్తారు. ఇది ప్రేమ, నమ్మకం, మరియు పరస్పర బాధ్యతలకు ప్రతీక.



## బీహార్లో 60 లక్షల ఓట్లు తొలగింపు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన.

సంగారెడ్డి ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం..



బీహార్ రాష్ట్రంలో 60 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ, బీహార్ లో బిజెపిని గెలిపించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్లను తొలగించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలన్న చిత్తశుద్ధి బిజెపికి లేదని ఆయన విమర్శించారు. ఓటర్లను మభ్యపెట్టి ఓటర్లను స్కీములు పెట్టి పార్టీలకు అలవాటుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఇలాంటి పార్టీలు చాలా రోజులు ఉండవని ఎత్తుగడలు ఏసి ప్రజలను మోసం చేసి, కార్మికులను దగా చేసి, గద్దెలకి ఎక్కినటువంటి పార్టీలు ఎన్నో కాలంగా ఉండయని తొందరలోనే మాయమైపోతాయని జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉంటూ ఉన్న ఓట్లను తీసివేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు వచ్చినా ఓటర్ల జాబితాలో ఉన్నటువంటి పేర్లు 60 లక్షలు ఏకంగా తొలగింపు అంటే అందువలన కలిగిస్తుందని బిజెపి పార్టీకి స్వయంగా గెలిచి సత్తా లేదని అలాంటప్పుడు ఇలాంటి అడ్డదారులు వెతుక్కుంటూ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఇలాంటి పార్టీలకు అతీతంగా ఉండరాదని ఎర్రజెండా పార్టీలు ఏకంగా కొట్లాడుతాయి పోరాడుతాయి కాబట్టి సిపిఎం లాంటి గట్టి పార్టీలను పట్టుకోవాలని ఆయన సూచించారు.

## జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయా సంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సేన, తుడుం దెబ్బ జన్నారం మండల అధ్యక్షులు దుర్వ యశ్వంత్ రావు, సిడం కాళీ మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం పాటు పాడాలని కోరారు. ఆదివాసీల అభివృద్ధికి అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 49 ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత్, సోనేరావు, రాజేష్, శ్రీనివాస్,రాజేశ్వర్,ఆనంద్ రావు,ధర్ము,గంగు పటేల్, లక్ష్మణ్, మందాడి ననేశ్వర్, శ్రావణ్,హన్మంత్ రావు, నాగార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## 98జీవో బాధితులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి

-బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసి కురువ చిన్న మల్లయ్య



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ 09

గత నలభై సంవత్సరాల నుంచి శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగాలిస్తామంటూ గత ప్రభుత్వాలు హామీలిచ్చి నేటి వరకు ఇవ్వలేదని,మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకుని ముంపు బాధితులకు ఉద్యోగాలిప్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మల్లయ్య డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రంలో ఉన్న మాదాసి కురువలను ఎస్సి జాబితాలోకి చేర్చాలని కోరారు.జర్నలిస్టులపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని,ముఖ్యమంత్రి జర్నలిస్టులను విమర్శించడం కరెక్ట్ కాదని సమాజానికి నాల్గవ స్థంభం జర్నలిజం అని అలాంటి జర్నలిస్ట్ ల మధ్య అక్రిడేషన్ కార్డు ఉంటేనే విలేఖర్లు లేకపోతే లేదని అనడం విడ్డూరంగా ఉందని,సంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు ఉండి వార్తలు రాసే ప్రతి ఒక్కరూ జర్నలిస్టులేననీ పత్రికాముఖంగా తెలియచేశారు.కార్యక్రమంలో నాయకులు పల్లె మద్దిలేటి,రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి పట్టణ పద్మశాలి సేవాసంఘంలో జంధ్యాల నూలుపౌర్ణమి వేడుకలు

గొల్లపల్లి, ఆగస్టు 09తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలం కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘ భవనంలో (జంధ్యాల నూలుపౌర్ణమి) వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమినీ పద్మశాలి లు నూలు పౌర్ణమి వేడుకలుగా నిర్వహిస్తారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సంఘ భవనంలో మార్కండేయుని చిత్రపటానికి పూలమాలవేసి అర్చకుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి మంత్రోపదేశ0 చేస్తూ సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యం) ధరింపజేశారు. సంఘ సభ్యులకు రక్షాబంధనం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ నూలు పౌర్ణమి రోజున యజ్ఞోపవీతం మార్చుకోవడం ద్వారా, తమను తాము శుద్ధి చేసుకుంటారని నమ్ముతారన్నారు.నూలు పౌర్ణమి గురు శిష్య సంబంధాన్ని సూచిస్తుందనీ గురువు శిష్యుడికి ఉపదేశం ఇచ్చి, అతని ఆధ్యాత్మిక ప్రగతికి బాటలు వేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మణ్, కోశాధికారి అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, అంకం లక్ష్మీనారాయణ, ఎనగందుల సుదర్శన్, జక్కుల శ్రీనివాస్, కోమాకుల భూమయ్య,గుండేటి సత్యనారాయణ,ఎల్లే పవన్, అనుమాండ్ల శ్రీధర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన యువత ఉన్నత విద్యను అభ్యసించాలి

-జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

అక్కంపేట తెలంగాణ పత్రిక.09

గిరిజన యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని గిరిజన అభివృద్ధి అధికారి సంగీత పిలుపునిచ్చారు..నేడు కరీంనగర్లోని విజయపురి లోని గిరిజన సంక్షేమ హాస్టల్లో నిర్వహించిన ప్రపంచ గిరిజన దినోత్సవం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కొమరం భీమ్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గిరిజన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు..తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ మాట్లాడుతూ ఆగస్టు 9, 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ గిరిజన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా పిలుపునిచ్చింది..అందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయస్థాయిలో గిరిజన దినోత్సవం అని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.. 10 శాతం గిరిజన రిజర్వేషన్లను పార్లమెంట్లో చట్టం చేసి రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో తక్షణమే చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. సేవాలాల్ మహారాజ్, కొమురం భీం, ఏకలవ్యుడు, టాను నాయక్ ల స్ఫూర్తితో గిరిజన తెగలు ఐక్యంగా తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. గిరిజన యూనివర్సిటీని తక్షణమే ప్రారంభించాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమ ను ప్రారంభించి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి ఐటీడీలను ఏర్పాటు చేయాలని కోరారు..ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవీందర్ మాట్లాడుతూ పోడు సాగు దారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన అభివృద్ధి అధికారి దివాకర్ రావు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్,జిల్లా నాయకులు శివరాజు, కునుసోథ్ శ్రీనివాస్ నాయక్, తుడుం దెబ్బ నాయకులు సుమన్,వెంకటరావు, గిరిజన నాయకులు మోహన్ నాయక్, శ్రీనివాస్,రవీందర్, వీరన్న, గిరిజన శాఖ ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...







# జిల్లా కలెక్టర్లతో విద్యుత్ శాఖ పై సెక్రటేరియట్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వీడియో కాన్ఫరెన్స్







- గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు
- ఇందిరా సౌర గిరిజల వికాసం వేగవంతం చేయాలి..
- ఏజెన్సీ ప్రాంత అధికారులు
-ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల వివరాలు పంపండి

తెలంగాణ పత్రిక కరీంనగర్ :

సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, SPDCL సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాదు నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ కార్యాలయాల్లో మంచి డిజైన్లు ఉంటే ఆయా కలెక్టర్లు హైదరాబాద్ కు పంపవచ్చని డిప్యూటీ సీఎం సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపిస్తున్నాం అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెద్ద ఎత్తున ఖాళీ స్థలాలు ఉన్నాయి వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసింది ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం కలెక్టర్లకు వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గం లో ప్రారంభించాం ఈ నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఎలాంటి సందేహాలు ఉన్న విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, npdcl సీఎండీలు, REDCO VC&MD ని సంప్రదించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జంపన ప్రతాప్ నివాసంలో ఘనంగా రాఖి పర్వదిన వేడుకలు







సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :

రాఖీ పండగ తో అన్నదమ్ములు అక్కాచెల్లెళ్లు మధ్య అనుబంధాలు, ప్రేమానురాగాలు పెరుగుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి, న్యూసిటీ కాలని లోని జంపనప్రతాప్ నివాసంలో రాఖీ పండుగ ఘనంగా జరిగింది.జంపన ప్రతాప్,జంపన రవి లకు ఆయన సోదరీమణులు ఇరువురు సరోజ,సక్కుబాయి రాఖీ లు కట్టి స్వీట్స్ తినిపించి ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని దీవించారు. అదేవిధంగా కంటోన్మెంట్ కు చెందిన రిసోర్స్ పర్సన్స్ (ఆర్పి)లు సందడి చేసారు.జంపనప్రతాప్ కు రాఖీ లు కట్టి స్వీట్లు తినిపించి వాళ్ళ ప్రేమ అనురాగాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆర్పి లకు తోడుగా ఉంటానని జంపన.ప్రతాప్ హామీచ్చారు.ఈ కార్యక్రమం లో అర్పి లు ఆదిలక్ష్మి,మంజుల,శైలజ తదితరులు పాల్గొన్నారు..

-అంతర్జాతీయ సాంస్కృతిక భాషా దినోత్సవ,రాఖీ వేడుకలు..

న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్ పోర్టు రోడ్ లోని తిరుమల తిరుపతి వేదాంతి వర్ధిని సంస్కృత కళాశాలలో అంతర్జాతీయ సాంస్కృతిక భాషా దినోత్సవ వేడుకలు, శ్రావణ నక్షత్రం రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి గా కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బానోతు సురేందర్ నాయక్,జి.కిషన్, పి.పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీపౌర్ణమి

మందమర్రి టౌన్ ఆగస్టు 0 9 (తెలంగాణ పత్రిక)

తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం’ ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని నేడు ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకోనున్నారు. అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపారు. భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరునికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది. ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ వేడుక.. రక్తసంబంధానికి ప్రతిరూపం.. తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం.. రక్షాబంధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు.



# రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పార్టీ అధ్యక్షులు బసరాజ్ పటేల్

తెలంగాణ పత్రిక జూలై ఆగస్టు 9

రాయికోడ్ మండల పరిధిలోని కుసునూరు గ్రామ మాజీ సర్పంచ్ కుశాల్ పటేల్ నివాసంలో శనివారం మధ్యాహ్నం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ ఆయన సోదరీమణులతో పాటు మహిళలు కార్యకర్తలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ పండగ అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక అని గ్రామ ప్రార్టీ అధ్యక్షులు బసరాజ్ పటేల్ అన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంఆమోదించాలి

-దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, ఆగస్టు 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయాలి అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి , బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును వెంటనే పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఆమోదించి ప్రజల కోరిక తీర్చాలని దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారుతెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయాలి అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి , బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును వెంటనే పార్లమెంట్లో పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఆమోదించి ప్రజల కోరిక తీర్చాలని దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి, సీతారాం మధు , నల్లపు శ్రీనివాస్, షమ్మీ, అబ్రబోయినా రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



మందమర్రి టౌన్ ఆగస్టు0 9 (తెలంగాణ పత్రిక)

యూత్ కాంగ్రెస్ఆధ్వర్యంలో మందమర్రి పట్టణం B- 1 కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేకు కట్ చేసి వేడుకలు చేయడం జరిగింది.తదుపరి యూత్ కాంగ్రెస్ ఆవిర్భావం సందర్భంగా యువజన నాయకులు రాయబారపు కిరణ్, జావీద్ ఖాన్,చిప్పకుర్తి శశిధర్ మరియు యువజన నాయకులు కలిసి,చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మరియు మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బియ్యపు రవికిరణ్ లకు షాల్వతో సన్మానించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాయబారపు కిరణ్ మాట్లాడుతూ 1960 సంవత్సరం ఆగస్టు 9 తారీకు రోజు యువజన కాంగ్రెస్ ని ఆవిర్భవించడం జరిగింది.మరి ఆనాటి నుండి ఇప్పటివరకు యువ నాయకులు రాజకీయాల్లో గాని సమాజంలో కానీ యువ నాయకులు తమ పాత్ర పోషిస్తున్నారు.అలాగే ఎన్నో అభివృద్ధి పనులకు తమ వంతుగా చేయూతనిస్తూ కార్యక్రమాలను తమ మీద బాధ్యత వేసుకొని జరుపుతున్నారు.అలాగే రాష్ట్ర రాజకీయాల్లో కూడా యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర ఎంతో ఉందని తెలియజేయడం జరిగింది. నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నేరటి వెంకటేష్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ 65వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ఎన్నికలలో యువజన కాంగ్రెస్ పార్టీ ఎంతో కీలక పాత్ర పోషించిందని అలాగే యువ నాయకుడు ఎంపీ గడ్డం వంశి గారి విజయంలో కూడా యువజన కాంగ్రెస్ పార్టీ ఎంతో కష్టపడిందని రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండి గెలిపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో యువజన నాయకులు ఒజ్జ గణేష్, సురేందర్, తౌసిఫ్, సాయి, కిరణ్, మహేష్, సతీష్, చింటూ, సాజన్, తరుణ్, వేణు, రాజేష్, వెంకటేష్, యాసిన్, మనిధీప్, విజయ్, సోహెల్ బన్నీ యువ నాయకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి వాసికి రాఖీ కట్టిన వైఎస్ షర్మిల



కామారెడ్డి, ఆగస్టు 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డికి చెందిన నీలం రమేష్ కు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శనివారం రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టారు. షర్మిల తెలంగాణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి నీలం రమేష్ పార్టీలో కొనసాగారు. పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పనిచేస్తున్నప్పటికీ ఆమె వెంటే ఉండడంతో ఆమె సోదరునిగా భావిస్తూ అతనికి రాఖీ కట్టి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రిని కలిసిన కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం

తెలంగాణ పత్రిక ఆగష్టు9



సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం మంత్రి దామోదర్ రాజనర్సింహా ను మర్యాదపూర్వం కలిసి కాసేపు ముచ్చటించడం జరిగింది

## రక్షణకు ప్రతీక రాఖీ పండుగ



అక్కన్నపేట తెలంగాణ పత్రిక.09

రాఖీ పండుగ సంబరాలు. పంతులు తండా. గ్రామం.. తారచంద్ తండా. లో. జరుపుకున్నారు. మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ .ఈరోజున సోదరి తన సోదరుడి చేతికి రాఖి కట్టి అతని క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ ప్రేమ ,రక్షణ మరి సోదరుభావానికి ప్రతీక. మరియు తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి ఏట శ్రావణ పౌర్ణమి రోజు రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారు. రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు తన సోదరి సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుంది మరియు సోదరుడు తన సోదరిని అన్ని హానీలనుండి కాపాడతానని మాట ఇస్తాడు చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదురుగాలని కోరుకుంటుంది. అమ్మలో మొదటి అక్షరం నాన్నల చివరి అక్షరం................ అన్నగా మారి అమ్మా నాన్నల చూసుకుంటావు నీ ప్రేమను మర్చిపోలేను అన్న తన సోదరి చెప్పుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రమాదేవి , సుమలత, రాధిక తదితరులు పాల్గొన్నారురక్షణకు ప్రతీక రాఖీ పండుగ

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

జన్నారం భోజనపు సురేందర్ ఆగష్టు 9 (తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కొత్తపేట, కొలాంగూడ, రాయి కుంటలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల కన్వీనర్ ఆత్రం రవికుమార్ మాట్లాడుతూ ఆదివాసీలు దట్టమైన అడవి ప్రాంతంలో జీవిస్తున్నారని, ప్రకృతితో మమేకమైన జీవనం గడుపుతూ స్వచ్ఛమైన సెలయేళ్లు, దట్టమైన అడవులు, విస్తారమైన కొండలు, పక్షుల కిలకిల రాగాలు, పచ్చని ప్రకృతి అందాలు వీటి మధ్య వెనుకబడి సజీవ సాక్షిగా అమాయక గిరిజనులు నివసిస్తున్నారన్నారు. గిరిజనులు ఎంతో మనసున్న వారని, వారి జీవనమే ఐక్యతకు నిదర్శనమన్నారు. ఆహారపు అలవాట్లు, పెళ్లిలు, పుట్టుక, చావు,పండుగలు, పూజించే దేవతలు ఆదివాసులకు ప్రత్యేకమైనవిగా ఉంటాయన్నారు. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు హక్కులు రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. గత 11 ఏళ్లుగా కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వ పాలన ఆదివాసుల భూములు, అడవులు వారి జీవనాధారాల మీదనే కాక ఏకంగా సంస్కృతిని కూడా బిజెపి దెబ్బతీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కనికరం అశోక్, కూకటి కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, ఆత్రం రాజ్ కుమార్, ఆత్రం అన్ని భాయ్, టేకం ధర్మం, గంగుబాయి, చిన్ను బాయ్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇక రాజకీయాలకు గుడ్ బై..
## ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలనం వ్యాఖ్యలు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :



రాఖీ పండుగ వేళ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంచలనం వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను రాజకీయంగా బీజేపీ వైపా,టీడీపీ వైపా,బీఆర్ఎస్ వైపా అన్నది కాదు.నేను ఇప్పుడు బీఆర్ఎస్ లో ఉన్నా,నేను ఇప్పుడు ఏ వైపుకు చూసేటట్టు కూడా లేను.నాకు 73 సంవత్సరాలు వచ్చాయి.ఇంకా ఏ వైపుకు చూడాల్సిన అవసరం ఏముంది .ఎంపీ, మినిస్టర్, ఎమ్మెల్యే అయిన ఇంకా మూడేళ్లు ఉంటా, రాజకీయమే వద్దనుకుంటున్న. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్న అని మీడియ కు తెలియజేశారు..

# కేటీఆర్ మీ పేరే అబద్ధం

## – జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి–

కామారెడ్డి ,ఆగస్టు 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు , మీ నాన్న స్వలాభం కోసం పుట్టినప్పుడు పెట్టిన పేరుని మార్చిన ఘనత మీది కాదా, టిడిపిలో ఎమ్మెల్యే టికెట్ కోసం నందమూరి తారక రామారావు వద్ద, నీ పేరు అజయ్ ఉంటే కల్వకుంట్ల తారక రామారావు పేరు పెట్టి టికెట్ పొందిన ఘన చరిత్ర మీది కాదా అని మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ డ్రామా కంపెనీలో మీరందరూ అబద్ధాల రావులే, తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ చచ్చుడు అని చెప్పి ప్రజలను నమ్మించి, దొంగతనాన దీక్షను విరమించింది కేసీఆర్ కాదా? పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టె దొరకలేదని, డ్రామాలాడింది మీ బావ హరీష్ రావు కాదా? లిక్కర్ బిజినెస్ చేసి అక్రమంగా దొరికిపోయింది సోదరి కవితా రావు కాదా? అధికారం పోయిందని అబద్ధపు ఆరోపణలతో కాంగ్రెస్ను బదన%శీ% చేసుడే తప్పు, ప్రజల పక్షాన నిలబడి,ప్రతిపక్ష పాత్ర పోషించవలసిన మీరు, రాజకీయాల కోసం అబద్ధాలు మాట్లాడుతున్న డ్రామారావు నీవు కాదా? దళిత ముఖ్యమంత్రి అని చెప్పి దళితులను దగా చేసింది మీరు కాదా? రైతులకు 24 గంటల కరెంటు అని చెప్పి, 18 గంటలు సరఫరా చేసి అబద్ధం ఆడింది మీరు కాదా? దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి మాటతప్పింది మీరు కాదా? నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట తప్పింది మీరు కాదా? రైతులకు ఉచిత ఎరువులు పంపిణీ చేస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా? రైతు రుణమాఫీ చేస్తామని పంగనామం పెట్టింది మీరు కాదా? ఎక్కడ ఉప ఎన్నికలు జరుగుతే అక్కడ అభివృద్ధి జపం చేసి, ప్రజా సమస్యలు గాలికి వదిలేసింది మీరు కాదా? బీడీ కార్మికులకు పింఛన్ కట్ ఆఫ్ డేట్ 2018 చేస్తామని చెప్పి అబద్ధం కాదా? అయ్యా దొర కేజీ టు పీజీ చెప్పి అమలు చేశారా? టైగర్ నరేంద్ర అన్నను, అన్ని నువ్వే అని చెప్పి, పేరు లేకుండా చేశావు,అక్క చెల్లి అని చెప్పి నమ్మబలికి విజయశాంతి పెట్టిన పార్టీని విలీనం చేసుకున్నావు. గాదే ఇన్నయ్య, చంద్రశేఖర్, ఇలాంటి వారిని వాడుకొని వదిలేసిన చరిత్ర మీది కాదా? ఇన్ని అబద్ధాల పార్టీ కాంగ్రెస్పై విమర్శిస్తూ, అబద్దాల కాంగ్రెస్ అని మాట్లాడే అర్హత నీకు లేదు అబద్ధాల రామారావు, అసెంబ్లీ ఎన్నికల్లో మెల్లకన్నుతో గెలిచి, పార్లమెంటులో ఉన్న కళ్ళు ఊడిపోయిన ఇంకా మీరు ఆత్మ పరిశీలన చేసుకోకుండా, ప్రజలను అబద్దాలతో మభ్యపెడితే ఊరుకోరు. టిఆర్ఎస్ పేరు పెట్టుకుని తెలంగాణను దోచుకున్నారు. బి ఆర్ ఎస్ పేరు పెట్టుకుని భారతదేశాన్ని దోచుకుంటామంటే, ప్రజలు అబద్దాల పార్టీని గమనించి ఇంటికి పంపింది నిజం కాదా? గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గాని, కాంగ్రెస్ పార్టీపై గాని ఇలాగే నువ్వు అబద్దాలు చెబుతూ , విషం చిమ్మితే నిన్ను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం.

# సోదర భావం,ఆప్యాయతకు ప్రతీక..రాఖీ పండుగ

**–శిశువిహార్ పిల్లలకు రాఖీలు కట్టి స్వీట్స్ అందజేసిన : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్09తెలంగాణ పత్రిక :







రాఖీ పండుగ సోదర భావం, ఆప్యాయతకు ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శనివారం రక్షాబంధన్ సందర్భంగా శిశు విహార్ సందర్శించి పిల్లలందరికీ రాఖీలు కట్టి స్వీట్లు చాక్లెట్లుతో పాటు డ్రాయింగ్ పుస్తకాలు అందచేసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పిల్లలందరికీ సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలుఅందించడం తోపాటుఆట వస్తువులతో ఎక్కువ సమయం గడిపేలా చూడాలని అన్నారు.త్వరలో ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు జూ పార్క్ చూపించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారుముఖ్యాంగా శారీరక మానసిక వికలాంగుల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.తదుపరి పిల్లలతో మమేకమైన కలెక్టర్ వివిధ దేశాలకు సంబంధించిన అన్ని ఫ్లాగ్ లను చూపించి పిల్లల నుండి వివరాలు రాబట్టారు.అలాగే ప్రపంచ పటంలోని వివిధ దేశాల పేర్లను కూడా అడిగి తెలుసు కొనిపిల్లలు ఈ సందర్భంగా అభినందించారు.తదుపరి శిశు విహార్ లో పిల్లల వివరాలు,పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం,వైద్య సదుపాయాలు,ఆట వస్తువులు తదితర అంశాలపై సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంతోషి, ఈవోలు సవిత, తస్లీమా, నర్స్ అలివేలు, రూమ్ టీచర్లు, ఆయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామ న రాఖీ పండుగ

**– ఆనంద ఉత్సవాల మధ్య ఆడపడుచులు**
**– ఆత్మీయత అనురాగాల మధ్యన అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధాల పండుగ......**
**– తరాలు మారిన తరగని ఆడపడుచుల అభిమానం....**
**– అదే మన తెలుగు ఇంటి రాఖీ పండుగ గొప్పతనం....**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం వ్యాప్తంగా శనివారం రాఖీ పండుగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ప్రతి కుటుంబంలోని బాధపడుతున్న ఆనందోత్సవాల నడుము తమ అన్న తమ్ములకు చేతికి రక్షాబంధనం కట్టి ఆడపడుచుల అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచుల సంప్రదాయబద్ధమైన తరాలు మారిన తరగని చిరునాముగా ఈ రాఖీ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించుకుంటారు. తెలంగాణలో ప్రత్యేకంగా రాఖీ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది తెలంగాణ పౌరుషాల పోటీగడ్డకు రాఖీ పండుగ రక్షాబంధనం కట్టిన ఆడపడుచులకు నిలువెత్తు అద్దంలో నిలుస్తుంది. చరిత్ర పుటలలో రాఖీ పండుగకు చాలా గొప్పతనం ఉంది ఆస్తుల కోసమో ఐశ్వర్యల కోసమో కాకుండా అనుబంధాల మధ్య అన్న చెల్లెలు ఆత్మీయత అనురాగాల మధ్య కుటుంబాలు సంతోషంగా గడపాలని ఇంటి ఆడబిడ్డలు ఇలివేలుపు దేవతలుగా అన్నల యొక్క అభిమానానికి రక్షణ కవచంగా ఉంటారని ప్రత్యేకత ఈ రాఖీ పండుగను గ్రామాలలో పెద్ద ఎత్తున జరుపుకుంటారు ప్రతి కుటుంబంలోనూ ఈ పండుగ ఆనవైతిని ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు ఆనవాయితీగా జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతకని తారతమ్యం లేకుండా తెలుగింటి సంప్రదాయ బద్ధంగా ఈ రాఖీ పండుగను అక్కలు చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ పువ్వులు కట్టి రక్షబంధన్ యొక్క గొప్పతనాన్ని ఆడపడుచుల యొక్క విమానాన్ని కుటుంబాలలో నిలువెత్తు చూపిస్తూ ఉంటారు.

# సోదర భావంతో మంత్రికి రాఖీలు





(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంలో మెరిసింది. వివిధ హోదాల్లో ఉన్న మహిళలు, గృహిణులు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి సోదర భావంతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు అందించారు."మీరు మా సోదరుడు మాత్రమే కాదు%ౌ% మా కుటుంబానికి అండ" అని పలువురు మహిళలు హృదయపూర్వకంగా పేర్కొన్నారు. మంత్రి కూడా స్నేహపూర్వకంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుభకార్యక్రమాలకు హాజరైన మంత్రి, అక్కడ కూడా మహిళల నుంచి రాఖీలు కట్టించుకున్నారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, ఆగస్టు, 09, తెలంగాణ పత్రిక.





రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పునస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఆది శ్రీనివాస స్వగృహంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి చెల్లలు లీల,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాహిత బ్రహ్మ కుమారి ఈశ్వరియా విశ్వవిద్యాలయ రాజా యోగ శిక్షణ కేంద్ర సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..ప్రభుత్వ విప్ మట్లాడుతూ అక్కతమ్ముడు అన్నా చెల్లెళ్ళ మధ్య అపారమైన ప్రేమను సూచించే ఈ రాఖీ పండుగ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేల ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఈ రాఖీ పండగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తు, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# సోదర భావంతో మంత్రికి రాఖీ... పండుగ వాతావరణంలో సత్తుపల్లి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రాఖీ పండుగ అనుబంధాన్ని సత్తుపల్లి పట్టణం ఈసారి మరింత ఆత్మీయంగా ఆస్వాదించింది. సత్తుపల్లి నియోజకవర్గ పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి సోదర భావంతో రాఖీ కట్టి శు భాకాంక్షలు అందించారు. మంత్రి చేతికి రాఖీ కడుతూ.. "మీరు ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారు మా ప్రాంతానికి మరింత అభివృద్ధి చేకూరాలని కోరుకుంటున్నాను" అని హృదయపూర్వకంగా రాగమయి అన్నారు. మంత్రి కూడా ఆప్యాయంగా స్పందిస్తూ "రాఖీ అనేది కేవలం దారమే కాదు హృదయాలను కట్టే బంధం. మీ



విశ్వాసం నాకు ప్రేరణ" అని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సందర్భంలో ఇరువురి మధ్య నవ్వులు, స్నేహపూర్వక సంభాషణలు చోటుచేసుకున్నాయి. రాఖీ పండుగ



సోదరసోదరీ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి బంధాలు సమాజాన్ని మరింత బలపరుస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు.

# రక్షణకు ప్రతీక రాఖీ పండుగ

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.09

రాఖీ పండుగ సంబరాలు. పంతులు తండా. గ్రామం.. తారచంద్ తండా. లో. జరుపుకున్నారు. మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ .ఈరోజున సోదరి తన సోదరుడి చేతికి రాఖి కట్టి అతని క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ ప్రేమ ,రక్షణ మరి సోదరుభావానికి ప్రతీక. మరియు తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి ఏట శ్రావణ పౌర్ణమి రోజు రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారు. రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు తన సోదరి సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుంది మరియు సోదరుడు తన సోదరిని అన్ని హానీలనుండి కాపాడతానని మాట ఇస్తాడు చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదురుగాలని కోరుకుంటుంది. అమ్మలో మొదటి అక్షరం నాన్నల చివరి అక్షరం........... అన్నగా మారి అమ్మా నాన్నల చూసుకుంటావు నీ ప్రేమను మర్చిపోలేను అన్న తన సోదరి చెప్పుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రమాదేవి ,సుమలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.



# క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి

కామారెడ్డి ,ఆగస్టు 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా గాంధీభవన్ లో జండా ఎగారావేసిన పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ %ఎ%,రాష్టం రవాణా మరియూ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ,వి.హన్మంత్ రావు ,టీపీసీసీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతు, భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం ఒక ముఖ్యమైన మైలురాయి. మహాత్మా గాంధీ గారు 1942 ఆగస్టు 8 న ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు. బ్రిటీష్ వారు భారతదేశాన్ని వీడి వెళ్లాలని ఈ ఉద్యమం కోరింది. ఈ ఉద్యమం "విజయమో, వీరస్వర్గమో" అనే నినాదాన్ని ప్రజలకు అందించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. క్విట్ ఇండియా ఉద్యమం జాతీయోద్యమాన్ని తీవ్రతరం చేసింది. దీని ఫలితంగా 5 సంవత్సరాలలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. గాంధీజీ ఈ ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న బొంబాయిలోని గోవాలియా ట్యాంక్ మైదానంలో ప్రారంభించారు. బ్రిటీష్ పాలనను వెంటనే ముగించాలని మరియు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీర్మానం చేసింది. ఈ ఉద్యమం భారతదేశంలో బ్రిటీష్ పాలనను తీవ్రంగా దెబ్బతీసి, స్వాతంత్ర్యం భారతదేశ గుమ్మంలోకి తీసుకువచ్చింది.

# రోటరీ ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమం

-సామాజిక సేవకు ముందుకు రావాలి

కామారెడ్డి ,ఆగస్టు 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో బాలసదన్ లో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం.స్వరూపా రాణి,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ రక్షాబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్ష గా ఉండాలని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ




ముందుకు రావాలని తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. సిడీపీఓ ఎం స్వరూపారాణి మాట్లాడుతూ బాలసదన్ లో రోటరీ క్లబ్ వారు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు సంతోషంగా ఉందని,రక్షాబంధన్ కార్యక్రమం మన దేశంలో ఆడపడుచుల పండగగా రక్షాబంధన్ ను పిలుచుకుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు పరీక్ష అట్టలను, కంపాక్స్ బాక్స్ పరీక్ష కిట్టు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు శంకర్,ట్రెజరర్ రమణ కుమార్ రోటరీ మెంబర్స్ బాలరాజు, ధనుంజయ్,నాగభూషణం,దత్తాద్రి రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,బాలసదన్ సూపరిండెంట్ సంగమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# అప్డేటెడ్ తెలంగాణ ఆధార్ ఉంటేనే ఉచిత ప్రయాణం : అధికారులు




(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ RTC బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించాలంటే ఆధార్ కార్డు అప్డేట్ అయి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఫొటోతో పాటు తెలంగాణ చిరునామా కార్డుపై అప్డేట్ అయి ఉండాలని పేర్కొన్నారు. ఇటీవల నిర్మల్(D) భైంసా నుంచి NZB వెళ్తున్న బస్సులో కొందరు మహిళలు ఉమ్మడి AP ఆధార్ కార్డు చూపించగా జీరో టికెట్ ఇచ్చేందుకు కండక్టర్ నిరాకరించారు. దీంతో మహిళలు ఆగ్రహించిన సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ అని ఉన్నవారు తక్షణమే ఆధార్ కార్డులో తెలంగాణగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్







(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

# సోదరభావానికి పునాదివేసిన రాఖీ పౌర్ణమి సందడి...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

రాఖీ పండుగని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే కి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన అక్కచెల్లమ్మలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములతో పాటు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరిమణుల అందమైన అనుబంధానికి ప్రతీకగా, ప్రేమతో పరస్పర రక్షణకు ప్రతిరూపం రాఖీ పండుగ మాత్రమే అన్నారు. రాఖీ పౌర్ణమి ద్వారా అక్కచెల్లమ్మలు అందరి జీవితంలో వెలుగులుజిమ్మేలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



దేవరుప్పుల, ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ప్రజలు రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడి గ్రామాల కోడళ్ళు వాళ్ల తల్లిగారింటి వద్దకు వెళ్లి అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. అక్కడి గ్రామాల్లో అత్తారింటి వద్ద ఉన్న మన ఆడపడుచులు ఇక్కడికి గ్రామాల తల్లిగారింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించి అక్క తమ్ముళు ,, అన్నా చెల్లెలు అనురాగానికి ప్రతికగా నిలిచారు. ఒకరినొకరు రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవికి మాజీ జెడ్పిటిసి పల్లా భార్గవి, మాజీ ఎంపీపీ బసవ సావిత్రి రాఖీలు కట్టారు. వీరు సోదర సోదరి భావానికి ప్రతీకగా నిలిచారు.

# రావూరి పెళ్లి వేడుక కు హాజరైన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా అన్నారుగూడెం గ్రామం ఆదివారం సాయంత్రం సంబరాల్లో మునిగిపోయింది. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు రావూరి అప్పారావు -విజయలక్ష్మి దంపతుల ప్రధమ పుత్రుడు రావూరి నవీన్ వివాహం లలితతో ఘనంగా జరగింది. గ్రామంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ వేడుక సంప్రదాయ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ శు భకార్యానికి ముఖ్య అతిథిగా ఆర్బిజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించి, తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సందర్శనతో పెళ్లి వేడుకకు మరింత వైభవం చేకూరింది. వేడుకలో నలబోలు జనార్దన్ రెడ్డి, రావూరి జగదీష్ – ఆశాలత దంపతులు, రావూరి అప్పారావు – విజయలక్ష్మితోపాటు పలువురు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వివాహ మహోత్సవం సందర్భంగా అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యంతో పాటు, రుచికరమైన భోజన విందు, సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాల మధ్య వధూవరులు మెరిసిపోయారు. విశిష్టంగా అలంకరించిన వేదిక, కలకలలాడిన అతిథుల సందడి, హర్షోల్లాస భరిత వాతావరణం ఇవన్నీ కలిపి ఈ వేడుకను చిరస్మరణీయంగా మార్చాయి. గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై తమ ఆశీస్సులు అందించడమే కాక, ఈ కార్యక్రమాన్ని సామాజికంగా ఓ గొప్ప సంఘటనగా అభివర్ణించారు.



# రక్షణకు ప్రతీక తోబుట్టుసోదర భావంతో రాఖీ పండుగ సంబరాలు

గొల్లపల్లి ఆగస్టు 09తెలంగాణ పత్రిక

రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ రోజున సోదరి తన సోదరుడి చేతికి రాఖి కట్టి అన్న క్షేమాన్ని కోరుకుంటుంది. బదులుగా సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడు. ఈ ప్రేమ ,రక్షణ మరి సోదరుభావానికి ప్రతీక. మరియు తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి ఏట శ్రావణ పౌర్ణమి రోజు రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారు. రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు తన సోదరి సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుంది మరియు సోదరుడు తన సోదరిని అన్ని హానీలనుండి కాపాడతానని మాట ఇస్తాడు చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదురుగాలని కోరుకుంటుంది అమ్మలో మొదటి అక్షరం నాన్నల చివరి అక్షరం...అన్నగా మారి అమ్మా నాన్నల చూసుకుంటావు నీ ప్రేమను మర్చిపోలేను అన్న తన సోదరి చెప్పుకుంటుంది.



# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే

కామారెడ్డి, ఆగస్టు 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పిట్లం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. నీటి సౌకర్యం,రోడ్లు, పాఠశాల భవనం,కాంపౌండ్ వాల్,డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కృషి చేశారు..



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## అన్నాచెల్లెళ్ల బంధానికి ఆప్త పౌర్ణమి... రాఖీ పౌర్ణమి

**-బిఆర్ఎస్ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

రాఖీ పండుగ మనకు చెప్పే సందేశం ఒకటేనని బంధాలను కాపాడుకోవాలి, ప్రేమను పంచుకోవాలి, రక్షణకు అంకితం కావాలని, కాలం మారుతున్నా, ఫ్యాషన్ మారుతున్నా, రాఖీ బంధం మాత్రం ఎప్పటికీ చిరస్మరణీయమే అని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఈ సందర్భంగా సోదర, సోదరీమణుల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకొని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, నాయకురాలు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతూ మంగళ హారతితో తమ సోదర భావాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలలో ప్రతీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని సోదర భావాన్ని తెలిపే రాఖీ పండుగ మరింత ప్రత్యేకమని, తన గెలుపులో ప్రత్యక్షంగా, పరోక్షంగా నా వెంట ఉండి నన్ను ప్రోత్సహించే మహిళామనులందరికీ, మహిళా నాయకురాళ్లకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు.

## రోడ్డు ఇస్తాం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అనిచెప్పి కాంగ్రెస్ పార్టీ లో నిన్న బలవంతంగా చేర్చుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తిరిగి సొంత గూటికి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 09 :-



ఆదిలాబాద్ జిల్లా లోని దేవాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ మరియు ఇతర కొంతమంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు తలమడుగు మండల కాంగ్రెస్ నాయకులు మీ చేన్లకు మట్టిరోడ్స్ మరియు ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే మా నాయకునితో చెప్పి ఇప్పిస్తామని చెప్పడంతో వారి మాటలు నమ్మి వారి కార్యాలయానికి వెళితే వీళ్ళ అభిప్రాయాలు తీసుకోకుండా వీరిని అడగకుండా బలవంతగా కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి దేవాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మా పార్టీ లో జాయిన్ కావడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు టీవీ మరియు పేపర్స్ లో ఇవ్వడం సిగ్గుచేటు మరియు ఇది వారి రాజకీయ దిగజారుడు తనానికి పరాకాష్ట ఇవాళ అదే నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి సమక్షములో తిరిగి బిఆర్ఎస్ పార్టీ లో జాయిన్ కావడం జరిగింది.

## సోదర సోదరీమణుల బంధానికి పౌర్ణమి కాంతులు... రాఖీ పండుగ...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఈరోజు రాఖీ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కి రాఖీలను కట్టి ఆశీర్వదించిన మహిళామణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది కేవలం పండుగ మాత్రమే కాదని, మనసుల మధ్య ఉన్న అజరామరమైన అనుబంధానికి ప్రతీక అని చెల్లెలి చేతికి రాఖీ కట్టినప్పుడల్లా అన్నయ్య హృదయంలో ఒక మాట మిగులుతుందని “ఎప్పటికీ నీకు రక్షణ కవచం నేను అని తెలిపే బంధమే రాఖీ పౌర్ణమి అన్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రత్యేకగా నిలిచి ఈ రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగష్టు 9 (తెలంగాణ పత్రిక)

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసి మండల అధ్యక్షుడు మడివి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి జై ఆదివాసి జై జై ఆదివాసి, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత, కుంజ వెంకటేశ్ దొర, చింత నరసింహారావు, సున్నం జయరాజు, సున్నం చిరంజీవి, కారం రాజేష్, సున్నం రమేష్, ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంజీరాల ధారణ

సదాశివపేట,ఆగస్టు 9, ( తెలంగాణ పత్రిక)



రక్షాబంధన్ సందర్భంగా శనివారం నాడు లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞోపవిత ధారణ ఆలయ మందిరం పంతులు చంద్ర శేఖర్ వేదమంత్రాలచే జంజీరాలను వేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ రక్షాబంధన్ సందర్భంగా లోపలి కోట కుల బాంధవులు నూతన జంజీరాలను ధరించుకోవడం జరిగిందన్నారు. యజ్ఞోపవీత ధారణ ప్రతి రక్షాబంధన్ రోజున ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ, పోల మనోహర్, పోల పెద్ద సిద్ధిరాములు, గాజుల అశోక్, మునిపల్లి మధు,పద్మ గణేష్ ,పద్మ మల్లేశం, పోల సురేష్, మినుపూరి లింగం, మిను పూరి శ్రీకాంత్, పోల సంగమేశ్వర్,పోల విజయ్, పోల నరేష్, తుల్జారాం లోపలి కోట కుల బాంధవులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోదర, సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే పండుగ రక్షాబంధన్

**-రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,09 (తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. రాఖీపౌర్ణమి నాడు నిత్యపూజలు చేసి ఇంటిలో ఒక చోట ముగ్గు, పీట వేసి సోదరుడుని కూర్చోబెట్టి బొట్టు పెట్టి రాఖీ కట్టవలెను. మిఠాయిలు తినిపించవలెను. సోదరుడు కృతజ్ఞతగా తన సోదరికి ధనము, బట్టలు, నగలు గానీ కానుకగా ఇవ్వడం ఆచారం. పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు. సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనం.. నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి. ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్పగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు. శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః ఎ తేన త్వామభి బధ్నామి రక్షమాచల మాచల ఎఎ పై శ్లోకాన్ని పఠిస్తూ సోదరి-సోదరునకు విజయ ప్రాప్తి కోసం సోదరుని ముంజేతికి రాఖీ కట్టవలెను. శ్రీ మహావిష్ణువు శక్తిచే మహాబలుడు అయిన బలిచక్రవర్తిని బంధించినట్లుగా, ఓ రక్షాబంధనమా ! నీవు చలించక వీనికి రక్షణ కల్పించుము అని పై శ్లోకం అర్థం.ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు

## మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ని సన్మానించిన ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 09 :-





ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ని ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు సన్మానించారు. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సరిగా ఇంద్రవెల్లి అమరుల స్థూపం వద్ద వెళ్లగా ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి సభ్యులు శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో షెడ్మకి ఆనంద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్ గోండు సేవ సమితి,ఇంద్రవెల్లి రాజ్ గోండ్ సేవ సమితి మండల అధ్యక్షులు కనక తులసీరాం ఉపాధ్యక్షులు కోవ వేణుగోపాల్ , మాజీ సర్పంచ్ మెస్రం నాగ్ నాథ్, మాజీ సర్పంచ్ మాడవి భీం రావు, మెస్రం జైరాం, మెస్రం మారుతీ పటేల్, కనక జుగది రావు, మాడవి శ్యామ్ రావు, రామ్ దాస్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**-ఆదివాసి సంఘాల ఐక్యవేదిక**

దమ్మపేట ఆగష్టు 9 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల ప్రధాన కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా అశ్వారావుపేట సీఐ నాగరాజు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ వాసం రాణి శ్రీను పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు అలాగే మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు మ్మట్లాడుతూ ఆదివాసులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, గడ్డం వెంకటేష్, రావుల శ్రీనివాసరావు,బండారు సూర్యనారాయణ, తంబళ్ల రవి, వాడే వీరాస్వామి మాట్లాడుతూ జీ వో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలనీ, 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి దినోత్సవం రోజున సెలవు ప్రకటించాలని, ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరటం కరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఏం పి పి సోయం ప్రసాద్,మాజీ జెడ్పీసి సున్నం నాగమణి ఏ ఏం సి వైస్ ఛైర్మెన్ కొయ్యల అచ్చుతరావు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు కుంజా చినబాబు,సోయం వీరభద్రం,సున్నం శ్రీను,పర్సిక మారేష్, తాళ్ళ దుర్గయ్య, ఆళ్ళ జంగం,తాటి చందర్ రావు, గుళ్ల రాంబాబు, అప్పిరెడ్డి వెంకన్న బాబు,చాప నాగరాజు,కట్టం ఏర్రప్ప, కుర్షం చిన్నారాజులు, తదితరులు పాల్గొన్నారు

## అన్న చెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.09



అన్న చెల్లెళ్ల పవిత్ర బంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి. రాఖీ పౌర్ణమి వచ్చిందంటే అక్క చెల్లెల్లు సహోదరులకు రాఖీలు కట్టి వారు క్షేమంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తారు. కానీ ఉన్న ఒక్కగానొక్క సహోదరుడు సైన్యంలో చేరి వీరమరణం పొందగా, సహోదరుని సమాధి వద్ద సహోదరుని ప్రతిరూపంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రతి ఏటా రాఖీలు కడుతూ తమ ప్రేమానురాగాన్ని చాటుతున్నారు ఆ అక్క చెల్లెల్లు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రాజు తండాకు చెందిన గూగులోతు లింగయ్య, సత్తవలకు రాజమ్మ, బులమ్మ, శ్రీలత ముగ్గురు కుమార్తెలు కాగా, నరసింహ నాయక్ ఒక్కగానొక్క కుమారుడు. నరసింహ నాయక్ సైన్యంలో చేరి సిఆర్పిఎఫ్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో 2014లో చత్తీస్గడ్ లో నక్సల్స్ అమర్చిన మందు పాతర పేలి వీరమరణం చెందాడు. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి ఏటా నరసింహ నాయక్ సమాధి వద్ద ఏర్పాటుచేసిన విగ్రహానికి అక్కాచెల్లెళ్ళు రాఖీలు కడుతూ, విగ్రహంలో తమ సహోదరున్ని చూసుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. రాఖీ పండుగ వచ్చిందంటే నరసింహ నాయక్ అక్క చెల్లెళ్లకు కన్నీరే సంతోషంగా మిగిలిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం అందలేదని నరసింహ నాయక్ అక్క చెల్లెలు, తల్లిదండ్రులు వాపోతున్నారు. కుటుంబంలో ఉన్న ముగ్గురు అక్కచెల్లెల్లలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నారు.

## కొమరం భీం ఆశయ సాధన కృషి చేసిన నాయకుడు కేసీఆర్

**-బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్**

**-ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి రాఖీ కట్టిన ఆదివాసీ మహిళలు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 09 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివాసీ ఆరాధ్య దైవం జల్ జంగల్ జమీన్ నినాదా సృష్టికర్త కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు చేసిన ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలను వీక్షించి వారికి నోటు బుక్కులను అందజేశారు. అనంతరం సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం, నిష్కల్మషమైన జీవితాలకు సాక్షాలే ఆదివాసీలని అన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసమే ఆదివాసీ దినోత్సవం జరపాలని అన్నారు. మావ నాటే మావ రాజ్ కళను సాకారం చేసి గూడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ గారిదని, గుస్సాడీ పండుగలను గుర్తించి ఏటా గుస్సాడీకి రూ. 10,000/- అందించి వారి పండుగలో భాగమైన ఘనత కేసీఆర్ దాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# రాఖీ శుభాకాంక్షలు తెలిపిన కరాటే వేణు

**–"అక్కాచెల్లెళ్ల బంధం బంగారు బంధం" అన్నారు**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

హైదరాబాద్, సంస్కృతికి ప్రతీక, సంప్రదాయాలకు చిహ్నం, ప్రేమానురాగాలకు పర్యాయంగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా, ప్రముఖ సంఘ సేవకుడు, క్రీడాకారుడు కరాటే వేణు తెలుగు ప్రజల నడుమ విశేష ఆదరణ పొందిన తన శుభాకాంక్షల సందేశాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలుగింటి ఆడపడుచులు, అక్కాచెల్లెళ్లందరికీ నా హృదయపూర్వక రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. బంధాలను గాఢతరం చేసే ఈ పవిత్ర వేడుక, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. రాఖీ కడతామని ఒకచోట కూర్చునే సందర్భమే కాదు, అది మన సంస్కృతి, మన అనుబంధాల విజయగాథ. ప్రతి అక్క, చెల్లి సుఖంగా, నిస్సంకోచంగా జీవించేందుకు అన్నలుగా మనం అండగా నిలవాలి" అని పేర్కొన్నారు. తెలుగువారి ఇళ్లలో ఈ పండుగకు ప్రత్యేక స్థానం ఉంటుంది. పిల్లలు చిన్ననాటి నుంచి ఈ పండుగకు ప్రాముఖ్యతను తెలుసుకుంటారు. చెల్లెళ్లు అన్నలకు రాఖీ కడతారు, అన్నలు చెల్లెల్లను రక్షించేందుకు మాటిస్తారు. ఇలాంటి సంప్రదాయాలు కుటుంబ విలువలకు బలం చేకూర్చుతాయని కరాటే వేణు అభిప్రాయపడ్డారు. అంతేకాదు, సామాజికంగా మహిళల ఆత్మగౌరవం, భద్రత, స్వేచ్ఛ కోసం సమాజం అంతా కలిసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. "ఈ రాఖీ పండుగను పురస్కరించుకుని, ప్రతి పురుషుడు తన కుటుంబంలోని మహిళలకే కాక, సమాజంలోని ప్రతి ఆడపడుచిని గౌరవించాల్సిన బాధ్యతను గుర్తించాలి" అని అన్నారు. అనేక యువతకు మార్గదర్శిగా నిలుస్తున్న కరాటే వేణు పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. మహిళా సాధికారత, యువతలో స్ఫూర్తిని నూర్చే కార్యక్రమాలు, క్రీడల ద్వారా అభివృద్ధికి దోహదపడే ప్రయత్నాలు చేస్తున్న ఆయన మాటలు నేటి తరానికి మార్గదర్శిగా నిలుస్తున్నాయి. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా కరాటే వేణు పేర్కొన్న ఈ సందేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచబడుతోంది. మహిళల పట్ల గౌరవం, బంధాల పట్ల బాధ్యతను గుర్తుచేస్తూ, ఈ శుభపర్వదినం ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని



కోరుకుంటూ ఆయన తన శుభాకాంక్షలను ముగించారు.

# బోథ్ నియోజకవర్గం లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ –ఆగష్టు 09 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోబోథ్, ఇచ్చోడ, నేరడిగొండ,

రాజ్ గోండ్ సేవా సమితి రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం గోండ్వానా పంచాయతీ రాయ్ సెంటర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చౌక్ నుండి కొమురం భీమ్ వరకు ర్యాలీగా వచ్చి కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జెండా ఆవిష్కరించడం జరిగింది. తరువాత సాధిఖానా లో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ గారు మాట్లాడుతూ . ప్రపంచ ఆదివాసీ దినోత్సవం (వరల్డ్ ట్రైబల్ డే) ప్రతి సంవత్సరం ఆగస్టు 9న జరుపుకుంటారు. ఈ రోజుని ఐక్యరాజ్యసమితి 1994 నుండి జరుపుతోంది, మరియు దీని ప్రధాన ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ ప్రజల హక్కులను కాపాడడం మరియు వారి సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కల్పించడం,

చరిత్ర:

1982, ఆగస్టు 9న, ఐక్యరాజ్య సమితి స్థానిక ప్రజల సమస్యలపై వర్కింగ్ గ్రూప్ యొక్క మొదటి సమావేశం



జెనీవాలో జరిగింది.

ఈ సమావేశం తరువాత, స్థానిక ప్రజల హక్కులను, సంస్కృతిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. 1994 లో, ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆగస్టు 9ని ప్రపంచ ఆదివాసీల అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుండి, ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల హక్కులను కాపాడడం మరియు వారి సంస్కృతిని చాటి చెప్పడం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తారు, మరియు ప్రభుత్వనికి వరదిగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమలు నిర్వహించాలని పని చేయాలనీ సూచించారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు



ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ ఉద్యగుల సంఘం డివిజన్ అధ్యక్షులు తొడసం భూమన్న అధ్యక్షులు మండడి సంబు దేవ్ మండడి నాగోరావ్. మాడవి లాలురం రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు మండల అధ్యక్షులు కనక అమృత్ రావు ఆదివాసీ నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామేల్లి భోజన్న ఉపాధ్యక్షలు కుర్మే రాజన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పక్స్ చైర్మన్ కదం ప్రశాంత్ ఆత్మ ఛైర్మెన్ గొర్ల రాజు యాదవ్ బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ సర్పంచ్ సంఘం అధ్యక్షులు బండారి శ్రీధర్ రెడ్డి అబుద్ జలై జాకు అక్కిన పల్లి లక్ష్మీన్ సంగెపు శంకర్ మరియు సర్మేడీలు వివిధ గ్రామాల పటేల్లు దేవరీలు మరియు ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# ప్రజల వద్దకే ప్రజా పాలన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,

సత్తుపల్లి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక)

గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో 4వ వార్డు కాకర్లపల్లి రోడ్, మసీదు రోడ్ ప్రజలతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ మమేకమవుతున్నారు. అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాక్ లో సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్స్,



సైడ్ డ్రైన్లు, పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్తుండటం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. మా ఆధ్వర్యంలో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ, నియోజకవర్గంను రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి మున్సిపాలిటీ అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

# తండ్రి సమాధికి రాఖీ కట్టిన కూతురు

గొల్లపల్లి ఆగస్టు 09తెలంగాణ పత్రిక



రక్షాబంధన్ అనేది సోదర సోదరీమణుల మధ్య ప్రేమ.. రక్షణ బంధాన్ని సూచించే పండుగ.ఈ బంధాన్ని భార్యాభర్తలు, తండ్రి–కూతురు, స్నేహితులు లేదా ఇతర ముఖ్యమైన వ్యక్తులతో కూడా జరుపుకోవచ్చు.రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ,ప్రేమను తెలియజేసే ఒక సంకేతం. ఒక కూతురు తన తండ్రికి రాఖీ కట్టడం ద్వారా, వారిద్దరి మధ్య ఉన్న ప్రత్యేకమైన అనుబంధాన్ని.. తండ్రి తన కూతురికి ఎల్లప్పుడూ రక్షణగా ఉంటానని తెలియజేస్తుంది. కాబట్టి, రక్షాబంధన్ రోజున కూతురు తన తండ్రికి రాఖీ కట్టడం అనేది వారిద్దరి మధ్య ఉన్న ప్రేమ, రక్షణ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఇక్కడ చూస్తున్న చిత్రంలోని ఫోటో తండ్రి కూతురు బంధానికి ప్రతీక నిలుస్తుంది.గొల్లపల్లి మండలం భీంరాజ్ పల్లి గ్రామానికి చెందిన బొమ్మెన మాధవి పెద్దపల్లి జిల్లా రాంపల్లి గ్రామానికి చెందిన తన తండ్రి రాజయ్య రెండేళ్ల క్రితం పతాన్మరణం చెందారు. ప్రతి ఏటా తన తండ్రి కి కూతురు రాఖీ పండుగకు రాఖి కట్టడానికి వెళ్ళేది. తండ్రి ఉంటే కట్టేదాన్ని.. కానీ తండ్రి లేకపోవడంతో బాధపడ్డ ఆ కూతురు ఆ బాధను దిగ మింగు కొని రాంపల్లిలోని తన తండ్రి సమాధి వద్ద కు వెళ్లి రాఖీ కట్టింది.తండ్రి కి ఇష్ట మైన పదార్థాలు చేసి పెట్టి మొక్కి రాఖీ కట్టి తండ్రి కూతురు రాఖీ బంధన్ని గుర్తుచేసుకుంది. ఆమెతోపాటు ఆమె కూతురు తాత సమాధికి కూడా రాఖీ కట్టడం రక్షాబంధన్ కు ఉన్న గొప్పతనాన్ని చాటి చెప్పింది.

# చల్....చలో...ఆగష్టు 11నాడు అదిలాబాద్ కు

**-ఏఐటీయూ అధ్యక్షుడు గోవర్ధన్.**




తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ –ఆగష్టు 09 :-

భారత్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 26వ మహాసభలు ఈ నెల 11 న అదిలాబాద్ జిల్లా లో తనీషా గార్డెన్లో నిర్వహించి మహాసభ కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగింది. ఈ మహాసభలను విజయవంతం చేయడం సిపిఐ , అభిమానులు, ప్రజల కర్తవ్యమని నాయకులు భారీ ఎత్తున తరలి రాగలరని బోత్ సిపిఐ కాంసెన్సీ పిలుపునిచ్చింది బోథ్ మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అదిలాబాద్ మహాసభలకు తరలి రావాలని కోరారు. కార్యక్రమం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటీయూ అధ్యక్షుడు గోవర్ధన్. సిపిఐ మండల కార్యదర్శి ఎల్ నరేష్. పట్టణ కార్యదర్శి పి కార్తీక్. మున్సిఫ్. సంతోష్.నరేష్. ముక్కురం. పాల్గొన్నారు

# కొడిమ్యాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ ఘనంగా ప్రారంభం

కొడిమ్యాల, ఆగస్టు 09: (తెలంగాణ పత్రిక.)

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలిసారిగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది.ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు కలిసి స్వామివారి విగ్రహంతో గిరి ప్రదక్షిణకు పూజా కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులు, మహిళలు, దాతలు, విద్యార్థులు ఆలయాన్ని చుట్టేసేలా భజనలు చేస్తూ గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం పుట్టిన తొలిసారి నిర్వహించిన ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు దాతలు, మహిళలు, విద్యార్థులు సహా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## కొత్త పాస్ బుక్ రైతులు రైతు భీమా దరఖాస్తులు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి రాలి**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 9.



కోటగిరి మండలంలోని రైతులు రైతు భీమా ధరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు తెలియజేశారు. నూతనంగా పట్టాపాస్ బుక్ పొందిన వారు జూన్ నెల 6వ తేది 2025 సం:లోపు పొంధిన ప్రతి ఒక్క రైతు రైతుభీమాకు అర్హులన్నారు.

రైతుభీమాకి కావలసినవి 1. రైతు ఆధార్ కార్డు 2. నామిని ఆధార్ కార్డు

3. ధరఖాస్తు ఫారాలను జత చేసి క్లస్టర్ల రైతు వేదికలలో ఏఈఓలకు చివరి తేదీ ఆగస్ట్ 12 తేది వరకు అందజేయాలన్నారు. ఏమైనా చేర్పులు మార్పులు ఉన్నచో సరి చేసుకోవాలని రైతులకు కోరారు.

## తండ్రి జ్ఞాపకార్థం సేవాస్ఫూర్తి ఫౌండేషన్ కు చేయూత

సత్తుపల్లి, ఆగస్టు, 09, (తెలంగాణ పత్రిక)



కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన మేకల రవికుమార్ – మాణిక్యం దంపతులు రవి తండ్రి నాగభూషణం జ్ఞాపకార్థం స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక. ఒక బలపం.ఒక పుస్తకం. కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా 50 నోట్ బుక్స్, 80 పెన్సిల్స్, 10 స్కేల్స్ ను శనివారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకి అందించడం జరిగింది. స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేసే సేవా కార్యక్రమాలలో మా వంతు చిరు సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమాలు చేయటం ద్వారా నిజమైన పేద విద్యార్థులకు సహాయం అందుతుందని అనుకుంటున్నాను, ఇలాంటి గొప్ప కార్యక్రమాలు మరెన్నో ఫౌండేషన్ ద్వారా నిర్వహించాలని కోరుకుంటు స్ఫూర్తి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయాన్ని అందించిన మేకల రవికుమార్ మాణిక్యం దంపతులకు కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదివాసీ హక్కుల కై పోరాడాలి

ఏన్కూర్ (తెలంగాణ పత్రిక )ఆగస్టు 09



మండల పరిధిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఆదివాసులను ప్రభుత్వం గుర్తించేలా చర్యలు తీసుకోవాలని శ్రీమతి ఆరేం వరలక్ష్మి మాజీ ఎంపీపీ ఏన్కూర్, జెండా ఎగరవేస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు మరియు ఆరేం రామయ్య సీనియర్ టిడిపి లీడర్ ఆదివాసుల హక్కులు కాపాడుకోవాలని ముఖ్యంగా 1/70, పేసా చట్టం ,49 జీవో ఆదివాసులు పై అడవుల నుంచి వేరు చేయడంపై పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆదివాసి హక్కులకై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులకై మనం పోరాడాలి ఎన్నో హక్కులు నెరవేర్చు కోలేక పోతున్నాము హక్కులను కాపాడుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మాజీ సర్పంచ్ చిర్రా వెంకన్న నాచారం మాజీ సర్పంచ్ వర్షా రాంబాబు , కృష్ణయ్య, ముక్తి వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీకాంత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వం ఆదివాసులకి అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్,**

సత్తుపల్లి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం ఆదివాసీలకు అండగా ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం

ఆదివాసుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లిలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు విషయంలో కూడా ఆదివాసులకి ప్రత్యేకంగా ఇవ్వటం జరిగింది అన్నారు. ఆదివాసి బిడ్డలందరికీ తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వము అండగా ఉంటుంది అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో మా గెలుపులో ఆదివాసీలు బిడ్డల పాత్ర కీలకమైనదని మాకు తెలుసు, వారు పెట్టుకున్న నమ్మకానికి తప్పకుండా వారికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి మా నుంచి ఆదివాసి బిడ్డలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు.

## సోదరులు అందరికీ రాఖీ శుభాకాంక్షలు

**సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



సత్తుపల్లి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక)

రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు బంధం చాలా బలమైందని, ఆ బంధానికి ప్రతిరూపంగానే ప్రతి ఆడబిడ్డ తమ సోదరులకు రాఖీ కట్టి వారి ఆనందాన్ని వ్యక్తపరుస్తారని, అదే భావంతో నియోజకవర్గంలో వున్న నా సోదరులు అందరు నా తోబుట్టువులు అనే నేను భావిస్తాను అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.నియోజకవర్గంలో ప్రతి ఇల్లు నాకు పుట్టిన ఇల్లు తో సమానం అని ప్రతి ఇంట్లో నాకు సోదరీ సోదరీమణులు ఉన్నారని మీ ఇంటి ఆడబిడ్డగా నా సోదరులు అందరకి మరో సారి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు.

# ఘనంగా రాఖీ పూర్ణిమ

**కొడకండ్ల ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక) :**



మండలకేంద్రంలో శనివారం రాఖీపూర్ణిమ పండుగను హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ రోజున సోదరులు ఎక్కడ ఉన్నా వారి ఇంటికి వెళ్లి రక్షాబంధనాలను చేతికి కట్టి సోదరులు చల్లగా ఉండాలని, వారి ఆశీస్సులు, అండా దండలు తమపై ఉండాలని సోదరీమణులు ప్రేమపూర్వకంగా ఆశీర్వదించారు. సోదరులు తమ సోదరీమణులకు తమకు ఆర్థికంగా చాతనైనంతలో కానుకలు ఇచ్చి సోదరీమణులను సంతోషపెట్టారు. ఇదే రోజున జంధ్యాల పూర్ణిమ కూడా కావడంతో యజ్ఞోపవీత సాంప్రదాయం ఉన్నవారు పాత యజ్ఞోపవీతం స్థానంలో కొత్త యజ్ఞోపవీతాన్ని శాస్త్రోక్తంగా మార్చుకున్నారు. మండలకేంద్రంలోని పద్మశాలీలు స్థానిక మార్కండేయభవన్లో పూజలు నిర్వహించి నూతన యజ్ఞోపవీతాన్ని ధరించారు. ఈ కార్యక్రమంలో మసురం రవీందర్, యెన్నం శ్రీనివాస్, పసునూరి మధుసూదన్ , రాజు, శ్రీనివాస్,మసురం వెంకటనారాయణ, దోర్నం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి జి సరిత**

**తెలంగాణ పత్రిక /ఆగస్టు 9/ అడవిదేవులపల్లి :**



2025 -26 కు గాను మరియు 5/ 8 /2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకములు పొందినవారు మరియు గతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు తేదీ 13 /8 /2025లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు తెలిపారు దీని కొరకు రైతు బీమా దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు తోపాటు నామిని ఆధార్ కార్డు జతపరిచి మండలంలోని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు అందజేయాలని తెలిపారు.

# ఓ సీఎం సార్ వెనకబడ్డ మా బోథ్నియోజకవర్గం అభివృద్ధి చేయూండ్రి

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య,**

**-బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 09 :-**



ఢిల్లీ లోని సీఎం అధికారిక నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా తాజా పరిస్థితులు అడగగా అంత సజావుగా ఉందని గత ఎన్నికల ప్రచారం లో భాగంగా మీరే స్వయంగా బోథ్ ప్రాంతానికి వచ్చారని అప్పుడు బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అలాగే కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. దయచేసి వెనకబడ్డ బోథ్ నియోజకవర్గం ప్రాంతాన్ని రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి ప్రాంత అభివృద్ధి కి సహకరించగలరు అని కోరడం జరిగింది.

## ఘనంగా 65వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చిట్యాల, తెలంగాణ ప్రతిక:**



రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో 65వ యువజన కాంగ్రెస్ దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సామాజిక హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ కిరణ్ ,తీగల నాగరాజు, కట్కూరి సుమన్, రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**చిట్యాల ,తెలంగాణ ప్రతిక,:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం మండలంలో సనాతన ధర్మానికి భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భంగా అన్నా ,చెల్లెలు జీవితమంతా సుఖ సంతోషాలతో ఆత్మీయత బంధం కడవరకు ఇలాగే కొనసాగాలని కోరుకుంటారు. రాఖీకి ఉన్న పవిత్రత శ్రావణ పౌర్ణమి రోజు అక్కాచెల్లెళ్ళు, సోదరులకు కట్టే రాఖీ ద్వారా తమ తమ అన్న తమ్ముళ్లు తలపెట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని, వారికి సకల శుభాలు చేకూరాలని కోరుకునే కోరికలకు సంకేతం. దానికి పత్యుపకారంగా తమ ప్రాణాన్ని త్యాగం చేసి అయినా, అక్కాచెల్లెల మర్యాదలు కాపాడుతానని అన్న, తమ్ముళ్లు ప్రమాణం కు నిదర్శనం.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ

**వేములవాడ, ఆగస్టు,09, తెలంగాణ పత్రిక.**



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పునస్కరించుకొని వేములవాడ పట్టణంలోని వారి స్వగృహంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ చెల్లెలు రాఖీ కట్టి శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది, ప్రతాప రామకృష్ణ మట్లాడుతూ అక్కతమ్ముడు అన్నా చెల్లెళ్ళ మధ్య అపారమైన ప్రేమను సూచించే ఈ రాఖీ పండుగ సౌభ్రాతృత్వం వెల్లివిరిసేల ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్నారు. ఈ రాఖీ పండగ ప్రతి మహిళా జీవితంలో ఆనందం నింపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తు, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దు

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ -**

**కోదాడ : ఆగస్టు 09 ( తెలంగాణ పత్రిక)**



వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కోసం కళాశాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ కళాశాలలో చదివే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఒకటి రెండు సంవత్సరాలుగా స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కొద్దిమంది అవినీతి ఆరోపణలను తరచుగా చేస్తున్నారు, కానీ దానిని రుజువు చేయుటకు అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోకుండా మరలా మరలా ఆరోపణలు చేయడం వలన కోదాడ పరిసర ప్రాంతాలలోని బాలికల విద్యా వికాసానికి, అభివృద్ధికి అవరోధంగా ఈ ఆరోపణలు నిలుస్తాయని భావిస్తున్నాము. ఎవరినైతే ఈ అవకతవకలకు ,అవినీతికి బాధ్యులుగా భావిస్తున్నారో వారు నిజ నిర్ధారణకు రమ్మని పిలిచినప్పుడు ఆ అవకాశాన్ని ఫిర్యాది దార్లు ఎందుకు వినియోగించుకోవడం లేదు అనేది ప్రశ్నార్థకం. నిజంగా అవినీతికి, అవకతవకలకు పాల్పడడం, నిబంధనలు పాటించకపోవడం మాత్రమే ఆరోపణలకు కారణాలు అయితే చట్ట ప్రకారం, చట్ట పరిధిలో పరిష్కారాన్ని కనుగొనాలి . అలా కాకుండా వ్యక్తిగతంగా వారి కుటుంబాలను అంతం చేసే వరకు వెళ్లడం అనేది అత్యంత నికృష్టమైన చర్య అని భావిస్తున్నానన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ గత రెండు రోజులుగా కుటుంబ సమేతంగా ఈ ఆరోపణలకు సమాధానం చెప్పుటకు అపోహలను నివృత్తి చేయుటకు తన సమయాన్ని కేటాయిస్తూ ఒక ప్రదేశంలో నిరీక్షించడం అనేది సమస్య కు పరిష్కార మార్గాన్ని సూచిస్తున్నది. ఆరోపణలు చేస్తున్నవారు వారు అట్టి అవకాశాన్నివినియోగించుకోకపోవడాన్నీ ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. ఏ దురుద్దేశం లేకపోతే ఆ సమయంలో మధ్యవర్తులను తీసుకొని వెళ్లి ఆరోపణల లోని నిజాయితీని నిరూపించుకున్నట్లయితే బాగుండేదన్నారు.దయచేసి ఇప్పటినుంచైనా ఆ కళాశాలపై అసంబద్ధమైనటువంటి ఆరోపణలను బహిరంగంగా చేసి తద్వారా ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల బాలికల ఉన్నత విద్యకు భంగం కలగకుండా ఉండేందుకుగాను వారు ప్రయత్నిస్తారని, ప్రయత్నించాలని కోరుకుంటున్నాను అన్నారు.

# సోదర బంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**(తెలంగాణ పత్రిక ), (జూన్ 9):**

సోదర అనుబంధానికి నిలువుటద్దంగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అన్నదమ్ముల క్షేమాన్ని కోరుతూ, వారి దీర్ఘాయుష్షు కోసం అక్కాచెల్లెళ్లు రాఖీ కట్టి, ఈ పవిత్ర బంధాన్ని మరింత దృఢం చేసుకున్నారు.ఉదయం నుంచే ప్రతి ఇంటా పండుగ సందడి కనిపించింది. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు నుదుట తిలకం దిద్ది, మంగళప్రదమైన రాఖీని వారి మణికట్టుకు కట్టారు. తమను జీవితాంతం రక్షించాలని కోరుకుంటూ, సోదరులకు మిఠాయిలు తినిపించారు. సోదరులు కూడా తమ అక్కాచెల్లెళ్లకు రక్షణ కవచంలా ఎల్లప్పుడూ ఉంటామని వాగ్దానం చేసి, వారికి బహుమతులు అందించారు. పట్టణాల్లోని మార్కెట్లు, దుకాణాలు రంగురంగుల రాఖీలు, మిఠాయిలు, పండుగ సామగ్రితో కిటకిటలాడాయి. రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన స్వీట్ బాక్సులు, బహుమతుల దుకాణాల వద్ద సందడి కనిపించింది. ఈసారి మార్కెట్లో వివిధ రకాల డిజైన్లలో, ముఖ్యంగా



పిల్లలను ఆకట్టుకునే కార్టూన్ పాత్రల రాఖీలు, పర్యావరణహితమైన రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దూర ప్రాంతాలలో ఉన్న అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు ఆన్లైన్ ద్వారా రాఖీలను, బహుమతులను పంపుకొని తమ ప్రేమను చాటుకున్నారు. రాఖీ పండుగ కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, ఇది మానవ సంబంధాల విలువను, కుటుంబ అనుబంధాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని పెద్దలు అభిప్రాయపడ్డారు. సాంకేతిక యుగంలో కూడా ఈ పండుగ సోదర బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని



వారు పేర్కొన్నారు. రాఖీ కట్టిన ప్రతి చేతికి ఒక బలమైన బంధం తోడై, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంధి

## డిగ్రీ కళాశాల భవనాన్ని నిర్మించారు కాని రోడ్డు సౌకర్యం కల్పించడం మరిచారు

**-వర్షాలతో కళాశాల మట్టి రోడ్డు పూర్తిగా బురద మయంగా మారడంతో ఇబ్బంది పడుతున్నా అధ్యాపకులు, విద్యార్థులు**

**-పట్టించుకోని అధికారులు**

**వాంకిడి.ఆగష్టు 9 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండలంలోని సంఖ్య 363 జాతీయ రహదారి టోల్ గేట్ సమీపంలో ఐదు సంవత్సరాల క్రితం విశాలమైన తరగతి గదులు ప్రశాంతమైన వాతావరణంలో గుట్టపైన ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించారు. కానీ కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు చేతులెత్తేశారు. ఈ కళాశాల లో మొత్తం 400 వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మోడల్ డిగ్రీ కళాశాలకు రోడ్డు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. జాతీయ రహదారి నుంచి కళాశాల వెళ్ళే వరకు దాదాపుగా 500 మీటర్ల మట్టి రోడ్డు ఉంది.అయితే గత పదిహేను రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మట్టి రోడ్డు మొత్తం బురద మయంగా మారడంతో కళాశాలకు వెళ్ళజి దానికి రహదారి లేక విద్యార్థులు మరియు అధ్యాపకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకుల కోసం జాతీయ రహదారుల ఇరువైపులా రోడ్డు పక్కకు



కూర్చోడానికి వీలుగా ఆశ్రయాలు లేకపోవడంతో బస్సు కోసం ఎదురు చూస్తూ, బస్సు వచ్చే వరకు వర్షం వస్తే వర్షంలో తడుస్తు న్నామని, పుస్తకాలు, కాపీలు, రికార్డులు విలువైన సామాగ్రి తడుస్తు న్నాయని, వేసవి కాలంలో కూడా ఎండ లోనే నిలబడు తున్నామని విద్యార్థులు మరియు అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మరియు మండల విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మరియు విద్యార్థులు పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులకు కళాశాల సమస్యల పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఉన్నతాధికారులు పట్టించు కోవడం లేదని



విద్యార్థి సంఘం నాయకులు మరియు విద్యార్థులు తెలిపారు. గత వేసవి కాలంలో స్థానిక ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారికి ఇరు పక్కల విద్యార్థుల కోసం ఆశ్రయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఆ హామీలు నీటి మూటలు అయ్యాయి అని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జాతీయ రహదారి నుంచి కళాశాలకు వెళ్ళే వరకు రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలి. మరియు అధ్యాపకుల మరియు బస్సులు నిలిచే చోట విద్యార్థుల కోసం ఆశ్రాయాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను విద్యార్థులు కోరుకుంటున్నారు.

# తెలంగాణ తిరుమల తిరుపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



**-వ్యవసాయ సలహాదారులు పోచారం, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ బాలరాజ్.**

**కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 9.**

బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో, బాన్సువాడ పట్టణ కేంద్రంలోని కోటగల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసంలో వచ్చిన శ్రవణా నక్షత్రం సందర్భంగా అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పోచారం శంభురెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బాన్సువాడ పట్టణంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే జంజీరాల పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాసుల బాలరాజు చేశారు. తదునానంతరం తాడ్కోల్ రైస్మిల్ వద్ద బాన్సువాడ సంగమేశ్వర కాలనీ శ్రీ మంజునాథ గణేష్ మండలి ( టీం గరుడ ) వారి ఆధ్వర్యంలో 18 అడుగుల భారీ గణేష్





విగ్రహం ఆగమన కార్యక్రమానికి హాజరైనారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బాన్సువాడ పట్టణ, బిర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కొడిమ్యాల పద్మశాలి సేవాసంఘంలో నూలుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కొడిమ్యాల, ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):**

కొడిమ్యాల పట్టణ పద్మశాలి సేవాసంఘం అధ్యక్షులు అంకం రాజేశం ఆధ్వర్యంలో సోమవారం నూలుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగాయి.మండల కేంద్రంలోని సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, యజ్ఞోపవీత (జంధ్యం) ధారణ చేశారు.శ్రావణ మాస పౌర్ణమినాడే నూలుపౌర్ణమిగా జరుపుకోవడం పద్మశాలులలో పురాతన ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సంఘ భవనంలో మహర్షి మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గాయత్రి మంత్రోపదేశంతో సామూహికంగా యజ్ఞోపవీతధారణ చేయించబడింది. రక్షాబంధన సంస్కారాన్ని పాటిస్తూ కుల



బాంధవులు పరస్పరంగా రక్షాసూత్రాలు కట్టుకున్నారు.ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు అంకం రాజేశం మాట్లాడుతూ, "నూలుపౌర్ణమి రోజున యజ్ఞోపవీత మార్పు ద్వారా వ్యక్తులు తమను తాము శుద్ధి చేసుకుంటారని విశ్వసించేవారు.ఈ వేడుక గురుశిష్య సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. గురువు ఉపదేశం ద్వారా శిష్యుడు ఆధ్యాత్మికంగా ఎదుగుతుంది" అని వివరించారు.వేడుకల అనంతరం సాయంత్రం మూడు గంటల నుండి చేనేత వస్త్రాలతో అలంకరించిన ఊరేగింపు ప్రారంభమైంది. సంఘ భవనం నుండి బయలుదేరిన చేనేత రథంపై ఒక సభ్యుడు మగ్గం నేస్తూ ఇంకో సభ్యుడు రాట్నం తో కండెలు చుట్టుతూ ఊరేగింపుతో బస్టాండ్, బైపాస్ రోడ్డు, అంగడి బజార్ చౌరస్తా మార్గంగా గ్రామపురవీధులలో ప్రదర్శింపబడింది. అనంతరం ఊరేగింపు తిరిగి సంఘ భవనానికి చేరుకుంది.కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కైలాసం సత్యనారాయణ, కోశాధికారి గాజుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మంచాల భూమేష్, మిట్టపల్లి మల్లేశం చెన్న శ్రీనివాస్.కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్థులు, కుల బంధువులు పెద్దఎత్తున హాజరై వేడుకను విజయవంతం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్
ఆదివారం,
ఆగస్టు 10 2025
కరీంనగర్



# గిరిజనులు తమ హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**యాచారం ఆగస్టు 09(తెలంగాణ పత్రిక):-**

గిరిజనులు తమ హక్కుల సాధనకై పోరాటం చేయడానికి సిద్ధం కావాలి అని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.శనివారం ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా మంతన్ గౌరెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసి గిరిజన పరిస్థితి రోజు రోజుకి దిగజారుతుందని 2022లో ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందని అన్నారు.అనేక ఆదివాసి గిరిజన తెగల్లో ఆకలి చావులతోపాటు కోట్లాదిమంది పేదరికంలోకి నెట్టబడ్డారని తెలిసింది అని అన్నారు.రాజ్యాంగంలో ఆదివాసిలకు కల్పించిన హక్కులు చట్టాలు రిజర్వేషన్లు వంటివి క్రమంగా దూరం అవుతున్నాయని వాటిని రక్షించాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు.గిరిజన తెగల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కు అప్పగించడంతో ఆరకరగా అమలవుతున్న రిజర్వేషన్ సైతం గిరిజనులకు అందకుండా



పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో అనేక సంవత్సరాలుగా అమలవుతున్న గిరిజన హక్కులు గత పదివేల కాలంలో కాలరాయపడ్డాయి అని అన్నారు.ఫలితంగా లక్షలాదిమంది గిరిజన యువత ఉద్యోగ అవకాశాలకు దూరమయ్యారని అన్నారు.దశాబ్దాలుగా అడుగులు అటవీ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులను ప్రాజెక్టు ఖనిజ తవ్వకాలు అభివృద్ధి పేరుతో వారి భూములను లాక్కొని బలవంతంగా గెంటేస్తున్నారని దీనివల్ల ఉన్న హక్కులు కోల్పోయి కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు నిరాసరులుగా మారి పొట్ట చేతపెట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలకు వెళ్లాల్సిన దురిస్థితికి నెట్టేయబడ్డ ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల కాలంలో గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం లక్షల కోట్ల ఖర్చు చేశామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని విమర్శించారు.నేటికీ వేలాది గిరిజన తండాలు గూడేలకు కరెంటు రోడ్డు మంచినీరు పక్క గృహాలు వంటి కనీస సదుపాయాలు కల్పించలేకపోతున్నాయని విమర్శించారు.పాలక బూర్జో పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక హామీలు గుప్పించి అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఆదివాసి గిరిజనుల పట్ల మరింత వివక్షత పాటిస్తున్నాయని విమర్శించారు.కావున గిరిజనులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ డిజి నరసింహారావు,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య,పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్,మండల నాయకులు కే.తావు నాయక్,మౌనిక,శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు,పార్టీ నాయకులు కే కుమార్,బట్టు జంగయ్య,భాస్కర్,రవి,గోపాల్ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):**

లోకేశ్వరం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మండల నాయక్ పోడ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని కొమురం భీమ్ విగ్రహానికి మండల నాయక్ పోడ్ సంఘ అధ్యక్షులు అట్టొలి రాజేశ్వర్, గౌరవ అధ్యక్షులు గంజాల గంగాధర్ లు సంఘ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురం భీమ్ ఆదివాసుల వంశవృక్షానికి ఆత్మగౌరవ ప్రతీక అని పోరాటమే తప్ప వెన్ను చూపని యోధుడు అయినటువంటి కొమురంభీం.. ఆదివాసీ, నాయక్ పోడ్ల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 'జల్-జంగల్-జమీన్' అనే నినాదంతో ఆనాడు నిజాం నవాబుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించి వారికి సింహస్వప్నంగా నిలిచాడని కొనియాడారు. ఆయన వారసులమైన మనమూ ఆయన చూపిన మార్గంలో నడిచి మన హక్కుల సాధనకై నిర్విరామంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా నాయక్ పోడ్ నాయకులు గుర్తు చేశారు. ఇంతటి పరాక్రమవంతుడైన ఆదివాసుల ముద్దుబిడ్డ కొమురంభీం జయంతి, వర్ధంతి వేడుకలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకపోడ్ సంఘ సభ్యులు గోనేటి జగదీష్, మెట్టు నరేష్,హన్మంతు శంకర్, నీలగిరి గంగాధర్,కొమ్ము రవి,



మెట్టు సాయిలు, బందారి దాసు, బందారి మదు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

ఆడపడుచులకు ప్రీతిపాత్రమైన రాఖీ పౌర్ణమి వేడుకలను శనివారం సోదరీ సోదరీమణులు తన అన్నదమ్ములకు రాఖీలు కట్టి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన కొనిజర్లతో పాటు సింగరాయపాలెం,తనికెళ్ళ,పల్లిపాడు పెద్దగోపతి చిన్నగోపతి అనంతారం తీగల బంజర లాలాపురం సాలె బంజర సిద్దిక్ నగర్ తదితర గ్రామాల్లో ఆడపడుచులు తన పుట్టినిల్లుకు చేరుకొని తనఅన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి ప్రత్యేకమైనటువంటి దీవెనలను అందించారు.సింగరాయపాలెం గ్రామంలో మోటపోతుల పృథ్వి రాజుకు తన సోదరీమణి మోట పోతుల స్వర్ణ మాధురిరాఖీ పౌర్ణమి సందర్భంగా తన సోదరుడు పృధ్వికి స్వీట్లు తినిపించి రాఖీ కట్టి ప్రత్యేకమైనటువంటి దీవెనలను అందించారు.ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సుఖసంతోషాలతో ఉండాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో కూడా ఆడపడుచులు చిన్నలు పెద్దలు వృద్దులు అనే తారతమ్యం లేకుండా కులాలు మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకొని ఎక్కడో సుధీర ప్రాంతాల నుంచి తన స్వగ్రామాలకు తన పుట్టినిల్లుకు చేరుకొని తన సోదరులను కలుసుకొని రాఖీ వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎక్కడ చూసినా ఆడపడుచులు సందడి కనిపించడంతో గ్రామాలలో ఇండ్లలో పండుగ వాతావరణం సంతరించుకుంది.ఈ వేడుకలలోఅనేక వర్గాల ప్రజలు రాఖీ పౌర్ణమి సందర్భంగా పాల్గొని తన ఆనందాన్ని పంచుకున్నారు.



# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీపౌర్ణమి

**-ఇంటింటా ఆత్మీయ రక్షా బంధన్**

**-మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 9**

తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం' ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని నేడు మండలంలో ఘనంగా జరుపుకోన్నారు అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర





ప్రాంతాల్లో ఉన్న ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపుతుంటారు భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరునికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ.. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ వేడుక.. రక్తసంబంధానికి ప్రతిరూపం.. తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం.. రక్షాబంధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు. ఆప్యాయతలకు సాక్షిభూతమై అవనిపై అజేయంగా వర్ధిల్లుతున్న సంబురం.తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా రాఖి పౌర్ణమి పండుగ సందర్భంగా కుటుంబ బంధాలు,రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని,మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందన్నారు .భారతీయ సంస్కృతికి,జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుంది రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనది అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారు

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీపౌర్ణమి

**-ఇంటింటా ఆత్మీయ రక్షా బంధన్**

**-వేములవాడ్లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**వేములవాడ ,ఆగస్టు, 9, తెలంగాణ పత్రిక.**

తనను ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే అన్నయ్యలంటే ప్రతీ చెల్లికి అభిమానమే. సోదరీసోదరుల ఆత్మీయతకు అద్దం పట్టేదే రక్షా బంధనం' ఇంటి ఆడపడుచు మహాలక్ష్మి స్వరూపంగా, పరాశక్తికి ప్రతీకగా భావించే సంస్కృతి మనది. కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను సోదరులు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ చిహ్నానికి, వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమిని వేములవాడ పట్టణంలో ఘనంగా జరుపుకోన్నారు. అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి మిఠాయి తినిపిస్తారు. తర్వాత వారు కానుకలు ఇస్తారు. ఇది వారి ప్రేమ, అనురాగానికి వారధిగా నిలుస్తుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న ఆత్మీయులకు పోస్టు ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా రాఖీలను పంపుతుంటారు భారతీయ ధర్మశాస్త్రాల్లో తెలిపిన రక్షాబంధన్ రోజున సోదరునికి తిలకధారణ గావించి అక్షింతలతో ఆశీర్వదించి రక్షణ కవచాన్ని కడుతుంది ఇది దేవతారక్షగా కాపాడుతుందని వారి నమ్మకం.తరాలు మారినా తరగని వన్నెతో తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయ వేడుక.. రక్తసంబంధానికి ప్రతిరూపం.. తోబుట్టువుల తియ్యటి జ్ఞాపకం.. రక్షాబంధన్. దీనినే రాఖీ పౌర్ణమిగా పిలుస్తారు.తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల నడుమ అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారు.



# ఈనెల 10వ తారీఖున జరిగే డి జె ఎఫ్ 5 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**-పిలుపునిచ్చిన డీజే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

**- డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్**

**వేములవాడ, ఆగస్టు, 09, తెలంగాణ పత్రిక**

డి జె ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, డీజే ఎఫ్ వేములవాడ కమిటీ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రంలో డీ జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించబడిన డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్, డి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్, డీజే ఎఫ్ వేములవాడ అధ్యక్షులు బుచ్చి రాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈనెల 10వ తారీఖున ఆదివారం పెద్దపల్లి లో జరిగే ఐదవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉన్న జర్నలిస్టులు అందరూ ఈ మహాసభలో పాల్గొని జర్నలిస్టుల ఐక్యతను చాటాలని రాజన్న సిరిసిల్లజిల్లా లో ఉన్న జర్నలిస్టులు అందరూ ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జువ్వాజి అంజయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు మిరియాల శ్రీనివాస్, వేములవాడ పట్టణ డీజే ఎఫ్ అధ్యక్షులు బుచ్చి రాములు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున డి జె ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు, డి జె ఎఫ్ వేములవాడ పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో నులు పోగు దినోత్సవ వేడుకలు

**-గంభీరావుపేట పట్టణ పద్మశాలి సంఘంలో**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 09**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు మార్కండేయ దేవాలయంలో జంధ్యాల నూలు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే రాఖీ పౌర్ణమినీ పద్మశాలిలు నూలు పౌర్ణమి వేడుకలుగా నిర్వహిస్తారు .ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మార్కండేయుని చిత్రపటానికి పూలమాలవేసి అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాయత్రి మంత్రోపదేశ0 చేస్తూ సామూహిక యజ్ఞోపవీతం (జంధ్యం) ధరింపజేశారు ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షులు యల్లె దేవేందర్ మాట్లాడుతూ నూలు పౌర్ణమి రోజున యజ్ఞోపవీతం మార్చుకోవడం ద్వారా, తమను తాము శుద్ధి చేసుకుంటారని నమ్ముతారన్నారు.నూలు పౌర్ణమి గురు శిష్య సంబంధాన్ని సూచిస్తుందనీ గురువు శిష్యుడికి ఉపదేశం ఇచ్చి, అతని ఆధ్యాత్మిక ప్రగతికి బాటలు వేస్తాదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నాగపెల్లి లక్ష్మి నరసింహా స్వామి గిరి ప్రదక్షణ

**-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ అజయ్**

**వెల్గటూర్ ఆగస్టు 09(తెలంగాణ పత్రిక)**

వెల్గటూర్ మండలం కిషనరావుపేట లోని శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్బంగా ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు నైనాల అజయ్,శివ, పుదరి రమేష్,కాశ నరేష్, ఆలయ అర్చకులు, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఆదివాసుల హక్కుల కోసం పోరాటం సాగిస్తాం

**-జగిత్యాల జిల్లా అధ్యక్షులు మట్ట సంజీవ్**

**మల్లాపూర్ ఆగస్టు 9 తెలంగాణ పత్రిక**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జిల్లా అధ్యక్షులు మట్ట సంజీవ్ గ్రామ అధ్యక్షులు బిచాల అనిల్ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది. అధ్యక్షులు సంజీవ్ మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని దీనికోసం అందరూ కలిసి పోరాడాలని కోరారు.



# హిందూ ధర్మ పరిరక్షణకై కృషి చేయాలి

**మల్లాపూర్ ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక)**

మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి హైస్కూల్ లో ఆర్ఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.. రాష్ట్రీయ స్వయం సేవక్ సంస్థ స్థాపించి వచ్చే దసరా కి 100 సంవత్సరాలు పూర్తవుతుందున హిందూ ధర్మ పరిరక్షణ కై ఏడాది పాటు యువత, మహిళలు, మేధావులు, కుల సంఘాల తో సమ్మేళనాలు నిర్వహించి వేడుకలు జరుపుకొనున్నట్లు తెలిపారు.పాల్గొన్న వారు ఆర్ఆర్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముక్ తిరుమల జీ, జిల్లా కార్యవహ్ మహేందర్, మండల బాధ్యులు ఎగ్యారపు వెంకటేశ్వర్లు, తోట రవీందర్, సాంబారి శంకర్, లవంగ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం

**మునగాల - ప్రతినిధి, ఆగస్టు 9, (తెలంగాణ పత్రిక)**

చిరందాసు ఉపేంద్రా చారి, మంజుల కుమార్తె చిరందాసు నిర్మల జన్మదిన సందర్భంగా మునగాల మండలం ముకుందాపురం గ్రామ పరిధిలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజును అనాధాశ్రమంలో జరుపుకోవడం అభినందనీయం అన్నారు. వృద్ధులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. నిర్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ రావు, గ్రామస్తులు నర్రా సత్యనారాయణ రెడ్డి, నర్రా ఇంద్ర శేఖర్ రెడ్డి, సరికొండ నాగరాజు, ఉపేందర్, పనస నాగేశ్వరరావు, దామెర రవి, దాశరాజు పెద్ద లక్ష్మయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గీసుకొండ మండల తాజా మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య గౌడ్ . నాకు రాఖీ కట్టి నా శ్రేయస్సు కోరినటువంటి భీమ గాని సౌజన్య చల్లగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని సీఎం దీవించారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందని అన్నారు. మహాభారతంలో, శ్రీకృష్ణుడు శిశుపాలుడిని చంపేటప్పుడు అతని వేలికి గాయం అవుతుంది. ఆ సమయంలో ద్రౌపది తన చీర కొంగును చించి కృష్ణుడి వేలకు కడుతుంది. ఆమె చేసిన ఈ కృషికి ప్రతిఫలంగా, శ్రీకృష్ణుడు ఆమెకు.. ఎప్పటికీ నీకు రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు. ఆ తరువాత దుశ్శాసనుడు ద్రౌపదిని సభలోకి లాక్కెళ్లి, ఆమె చీరను తీయడానికి ప్రయత్నించాడు, కాని శ్రీకృష్ణుడు ఆమెకు అంతులేని చీరను ప్రసాదించి ఆమెను రక్షించాడు. ఇది రక్షా బంధన్ పండుగకు మూలమని నాటినుండి పూర్వికుల ఆచారంతో వస్తున్న ఈ పండుగ అని కొనియాడారు.

# రాఖీ తోబుట్టువుకు రక్ష

-ఇంటింటా అన్న చెల్లెళ్ళ ఆత్మీయ బంధం

-మండల వ్యాప్తంగా రాఖీ వేడుకలు

మోతె , ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



ప్రతి కుటుంబంలో అక్క కు తమ్ముడు ,చెల్లెలు కు అన్నయ్య ఒకరికొకరు ప్రాణంగా పుట్టిన నాటి నుండి ఆత్మీయతకు అద్దం పట్టేలా ప్రతి ఆడ పడుచును ప్రాణానికి ప్రాణం గా భావించి కష్ట సుఖాల్లో తోడుగా నిలుస్తామని చెప్పే సందేశమే అనుబంధానికి అనురాగానికి ఆప్యాయతకు ప్రతీకగా నిలిచే బంధమే రాఖీ బంధమని తమ తోబుట్టువుల రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి కానుకలు ఇస్తారు ఈ పండుగ వచ్చిందంటే సుదూర ప్రాంతాలనుండి నేరుగా వచ్చి రాఖీ లు కడుతుంటారు రక్ష బంధన్ తరతరాలుగా మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా తియ్యటి జ్ఞాపకంగా ఉంటుందని అక్క చెల్లెళ్లు ,అన్న తమ్ముళ్ళు తమకు రక్షణగా నిలవాలని కోరుకుంటారు.

# సంగారెడ్డి లో భారీ వర్షం నీరు నిండినవ్యవసాయ కూరగాయల మార్కెట్

సంగారెడ్డి ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం...

సంగారెడ్డి వ్యవసాయ మార్కెట్లో అతి భారీ వర్షం పడడంతో గల్లీలన్నీ మార్కెట్ యార్డ్ మీరు వచ్చి పొంగిపొర్లుతున్నాయి. నాలాలు మార్కెట్ పక్క నుంచి ఉన్నందున మార్కెట్ నీళ్లు ఎక్కడ వెళ్లకుండా ఆగిపోయినాయి. నీళ్లను సాపు చేసే పని మూడు సంవత్సరాల నుంచి చెప్పిన ఎవరు పట్టించుకోకపోవడం మూలంగా ఇలా తయారైందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎన్ని చెప్పినా పట్టించుకోకపోవడంతో ఇప్పటి ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడంతో వ్యవసాయ మార్కెట్ కి ఏర్పడిందని వారు తెలిపారు. ప్రతి సంవత్సరము వర్షాలు వస్తున్నాయంటే భయంతో వనిపోతున్నామని తెలిపారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని మోరీలు సాబ్ చేసి మార్కెట్ నీళ్లను సాబ్ చేయాలని తెలిపారు.

# కర్తవ్యం లో తమ్ముడిని మారవని అక్క

డోర్నకల్ ఆగస్టు 09(తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ బస్సులో ఖమ్మం డిపోకు చెందిన ఖమ్మం నుండి తొర్రూరు సర్వీస్ లో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న కుప్పల శైలజ , తన సోదరుడు అయిన గడేగని నరేష్ గౌడ్ రాఖీ పౌర్ణమి సందర్భంగా నిలికుర్తి స్టేజ్ కి పిలిపించుకొని తన తమ్ముడికి రాఖీ పండుగ సందర్భంగా బస్సులోనే రాఖీ కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన మహబూబాబాద్ మరిపెడ మండలం నిలుకుర్తి స్టేజ్ పైన శనివారం జరిగింది.

# మంత్రి తమ్ముని కూతురు వివాహానికి హాజరుకావాలని మండల నాయకులకు పెండ్లి పత్రికలు అందజేశారు



తెలంగాణ పత్రిక ఆగస్టు9

రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం కు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి తమ్ముని కూతురు వివాహానికి రావాలని మంత్రి పెండ్లి పత్రికలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# " అన్నచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ"

ఎల్లారెడ్డి, ఆగస్టు9(తెలంగాణ పత్రిక):




అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల ఆత్మీయ అనురాగానికి ప్రతీకైన రక్షాబంధన్ వేడుకలను సదాశివనగర్ మండల వ్యాప్తంగా ప్రేమానురాగాలతో జరపుకొన్నారు.సోదరీమణులు తమ ఆత్మీయబంధం పదిలంగా ఉండి సుఖసంతోషాలతో వర్థిల్లాలని కోరుకుంటూ తమ పుట్టిళ్లకు వెళ్లి తోబుట్టువులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి సంబురాలు జరుపుకొన్నారు.ఆడబిడ్డలు,బంధువుల రాఖతో పల్లెలన్నీ సందడిగా కనిపించాయి.గ్రామాలు,పట్టణాలకు వెళ్లే వారితో బస్టాండ్లన్నీ రద్దీగా మారాయి.పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ.

-యువతే ఒక శక్తి, యువతే దేశ భవిష్యత్తు.

-యువత కొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో ముందుకు సాగాలి.

-యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్

జమ్మికుంట ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక)





తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా, సమ సమాజ స్థాపనకు నిత్యం కృషి చేసిన సమత మరియు ఐక్యత మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి యువజన కాంగ్రెస్ నాయకురాలు రాఖీ కట్టడం జరిగింది.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూబీ మన దేశంలోనే యువత నాయకత్వం వహిస్తున్న, అత్యంత బలమైన ఆర్గనైజేషన్ గా యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉందనీ, యూత్ కాంగ్రెస్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో పరిమితం కాకుండా, సబ్బండ వర్గాల యువత దేశం నలుమూలల నుండి కోట్లాదిగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ లో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి, యువజన కాంగ్రెస్ ముఖ్య భూమిక పోషించిందనీ కొనియాడారు. యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదనీ యువతతోనే ఏదైనా సాధ్యమవుతుందని, ఈ దేశ దశ దిశను మార్చేది యువతే నన్న గట్టి సంకల్పంతో యువతలో ఉత్సాహాన్ని నింపుతూ, యువతలో మరింత రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడం కోసం రాహుల్ గాంధీ ఏనలేని కృషి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలందరి ఆశీర్వాదాలతో దేశంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, పర్లపెల్లి నాగరాజు, జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషర్మెన్ కాంగ్రెస్ పింగిలి రాకేష్, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి రోమాల రాజ్ కుమార్, జమ్మికుంట మండలం ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి వెంకటేష్, యువజన నాయకులు పాతకాల ప్రవీణ్, సురేష్, జావిద్, సతీష్, బషీర్, వెంకటేష్, అశోక్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

-వల్లూరి ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పడమటింటి యేసుపాదం

దేవరుప్పుల ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):

వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ వీఆర్ శ్రీనివాసరావు సమక్షంలో అవార్డుల ఎంపిక జరుగుతున్నట్లు వల్లూరి ఫౌండేషన్ ఇండియా సెక్రెటరీ దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లూరి ఫౌండేషన్ ఇండియా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఈనెల 17న రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి



అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క ఎమ్మెల్సీ విజయశాంతి ఓయు ప్రొఫెసర్ కాసిం సినీ ప్రముఖులు బాబు మోహన్ అలీ సుమన్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందజేస్తారని తెలిపారు. సామాజిక, సేవా పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా రంగం, కళ, విద్య, వైద్యం, వ్యాపారం, సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర రంగాలలో సదిభావంతులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో అందజేసే ఎన్టీఆర్ సేవారత్న అవార్డు, రతన్ టాటా సేవా రత్న అవార్డు, మదర్ తెరిసా సేవా రత్న అవార్డు, సావిత్రిబాయి పూలే సేవా రత్న అవార్డు, జ్యోతిరావు పూలే సేవా రత్న అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా రత్న అవార్డు, స్వామి వివేకానంద సేవా రత్న అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవా రత్న అవార్డు, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవా రత్న అవార్డు, ఎస్పీ బాలసుబ్రమణ్యం సేవా రత్న అవార్డు, దళిత రత్న అవార్డు, పద్మ చక్ర అవార్డు, గౌరవ డాక్టరేట్ తదితర పేరుగాంచిన అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని యేసుపాదం తెలిపారు. ఈ అవార్డుల ఎంపిక కోసం ఈనెల13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నాయని ఆసక్తి గల ప్రతిభావంతులు పూర్తి వివరాలకు 93810 13197 గల సెల్ నెంబర్ ను సంప్రదించగలరని కోరారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

-హాజరైన ప్రముఖ ఆదివాసీ నాయకులు

-అధికారికంగా ఆగస్టు 9న సెలవుదినంగా ప్రకటించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలో పెంట్లం గ్రామ పరిధిలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కారం శివ దొర హాజరై జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా కారం శివ మాట్లాడుతూ ప్రతి విభాగంలోనూ ఆదివాసీ నాయకులు వెనకంజలో ఉన్నారని ఏజెన్సీ పరిధిలో 1/70 యాక్టు నీ అధికార యంత్రాంగం మరియు కొందరు తుంగలో తొక్కుతూ అభాగ్యులైన ఆదివాసీలను అన్ని రంగాలలో లో కించపరుస్తూ ఎదుగుదలకు ప్రలోభాలు లేకుండా కీచక నిర్ణయాల పట్ల ఆదివాసీల వ్యవస్థ అంతర్యంలోనే ఉండిపోతుందని, ప్రస్తుత సమాజ పట్ల అధికార యంత్రాంగం ఆదివాసీలపై దృష్టిని సహకరించి ఆదివాసీలకు అన్ని విధాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటి మురళీ, మాజీ ఉప సర్పంచ్ తాటి చంద్రరావు, తాటి వెంకటేశ్వర్లు (పి.పి) సవలం ప్రకాష్, చాప వీరాస్వామి, కోర్స జోగయ్య, కారం రమేష్ , కోర్సా రాములు, తాటి శివ, మడివి కామేష్, కోర్స నాగరాజు, కొర్స వెంకటేశ్వర్లు, కారం రాంబాబు, తాటి నాగరాజు, మాడకం సోమేష్, కారం రాజులు కర్సం నాగరాజు , మాడివి శశాంక్, తాటి సురేష్, కారం సంతోష్, కొర్స సిద్దు, కోర్స రామారావు, మడివి వంశి, చాప దాసు, చాప బుచ్చిబాబు, సవాలం గోపాలరావు, సున్నం రాజేష్, కుర్సం అర్జున్, కురం శ్రీను, తాటి రమేష్, కారం వీరభద్రం, సడియం శివ, కారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి కళ్యాణ మండపానికి అన్ని రకాలుగా తోడుంటా :కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 09 ( తెలంగాణ పత్రిక)



కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు ఈరోజు శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ మందిరంలో రాఖీ పూర్ణిమ పండుగను జంజరాల పూర్ణిమ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యారు అనంతరం కామారెడ్డి శాసనసభలు రాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారిని పట్టణ పద్మశాలి సంఘం కుల బాంధవులు శాలువా మెమొంటోతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కామారెడ్డి శాసనసభ్యులు కాటి పల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పట్టణ పద్మశాలి సంఘం పెద్దమనుషుల, విజ్ఞప్తి మేరకు పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులకు కామారెడ్డి నియోజవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా రాఖీ పండుగ ఔన్నత్యాన్ని అక్క అన్న చెల్లె తమ్ముడు అనుబంధాన్ని గుర్తుచేసే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమని అన్నారు ఈ సంస్కృతిని నేటి యువతీ యువకులు ఈ ఆచారాన్ని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ ప్రధాన కార్యదర్శి తుమ్మ రమేష్ కోశాధికారి రూమాండ్ల మహేందర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య జిల్లా కోశాధికారి షబ్బని ధర్మపురి కౌన్సిలర్ అవధూత నరేందర్, ఖ్యాతంసిద్ధిరాములు, గురుదాస్ గోవర్ధన్ ఉపాధ్యక్షులు సామల బాల నరసయ్య చౌకి హరిదాస్ సబ్బని శంకర్ పడిగే శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు కైరం కొండ రమేష్ చౌకి లక్ష్మీనారాయణ పద్మశాలి సంఘం నాయకులు వంగ ప్రసాద్ కుర్రి రవి యువజన సంఘం నాయకులు సురేష్, రాజు మహిళా సంఘం జిల్లా సంఘం నాయకులు పట్టణ పద్మశాలి సంఘం కుల బంధువులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# మనకుదానం చేయాలంటే చాలా వున్నాయి

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,ఆగస్టు 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మనం ఎదుటి వారికి ఏమి ఇస్తే అదే తిరిగి వస్తుంది అనే మాట చాలా సార్లు విని ఉన్నాము కా దా,చాలాసార్లు ఎవరో ఎవరికో డబ్బు సాయం చేశారని పేదల ను ఆదుకున్నారని భగవంతు నికి బంగారు కిరీటం సమర్పిం చారని లేదా ఇంకేదో అర్పించా రని వినగానే మనకు ఉంటే ఇవ్వకపోదునా? నా దగ్గర ఏ మి ఉంది ఇవ్వటానికి అను కుంటాము కదా, ఇలాగే ఆలో చించిన ఒక పేదవ్యక్తి బుద్ధుని అడిగాడటనేను పేదవాడిగా ఎందుకు ఉన్నాను?" అని.అం దుకు సమాధానంగా బుద్ధభగ వానుడు.నీ దగ్గర ఉదారత లే ని కారణంగా, నీ దగ్గర ఉన్నది ఇచ్చే గుణం లేకపోవడం వల్ల!" అన్నాడట నేనే పేద వాడిని నేను ఎవరికి ఏమి ఇవ్వగలను అన్నాడట ఆ పేదవాడు. అప్పుడు బుద్ధుడు నీ దగ్గర అయిదు ఐదు గొప్ప విషయా లు ఉన్నాయి, కానీ నువ్వు అవి ఎవరికీ పంచటం లేదు. వాటిని పంచటం ద్వారా నీ ఉదారత్వం చూపించవచ్చు. నా దగ్గర ఐదు విషయాలు ఉన్నాయా? అదీ నాకు తెలి యకుండా అంటూ అంతులేని ఆశ్చర్యానికి లోనయ్యాడు ఆ పేదవాడు. అందుకు బుద్ధుడు మొదటిది నీ చిరునవ్వు. ఎదు టి వారిని చూడగానే అంద మైన చిరునవ్వుని చిందించ వచ్చు. కానీ అది నీవు చేయ వు.అలాగే రెండవది, నీవు ఈ లోకాన్ని చూసే కనులతో దయ ప్రేమ, శ్రద్ధ ఎదుటివారికిఅందిం చవచ్చు.కానీఅదినీవుచేయవుమూడవది నీవు తినటానికి, మాట్లాడటానికి మాత్రమే అను కునే నోటితో నాలుగు మృదు వైన మంచి మాటలు చెప్పవ చ్చు.కానీ నువ్వుఅదిచేయవు. నాలుగవది నీ హృదయమంది రం నుంచి మనస్ఫూర్తిగా ఎదు టివారినిఅభినందించవచ్చు. కానీ నువ్వు అది చేయవు. ఇంకా ముఖ్యంగా ఐదవది నీ శరీరంలోని అవయవాలు అ న్నీ చక్కగా ఉన్నాయి. నీ కాళ్ళని చేతుల్ని ఉపయోగిం చి ఎంతయినా సేవ చెయ్య గలవు కానీ నువ్వు అది చేయ వు.ఇక్కడ మనం అర్థంచేసుకో వలసిన విషయం ఏమిటంటే మనం ఎన్నో కలిగిఉన్నాము. దానం అంటే ఉదారత్వం.అం టే ఎదుటి వారికి డబ్బు లేదా వస్తువులు ఇవ్వటం మాత్రమే కాదు, మనకి ఉన్నంతలో చేత నయినంతలో ఇతరులకి ఇవ్వ టమే ఉదారత్వం అంటూ తెలి యచేశాడుబుద్ధభాగవానుడు. బలిచక్రవర్తి,సత్యహరిచంద్రుడు,దాన కర్ణుడు,కాలికాలంలో మదర్ తెరిస్సా,సిస్టర్ నిర్మల ఆధునిక కాలం మైక్రోసాఫ్ట్ అధినేత ,సుధమూర్తి,సంకల్పం ఉంటేఏదైనాచేయగలం.డబ్బు రూపంలో నే కాదు సేవరూపంనీ కంటి ముందు ఉన్న వారికి సహాయంచెయ్యు,విద్యాదానం,అవయవదానం,రక్తదానం, నీటి దానం,ఎన్నో రకాలుగా చేయవచ్చు.మానవ సేవేమాధ వ సేవ,అదే సత్యం,ప్రాణం పోయినతర్వాతఅగ్నికో ,భూమి లో ఆకారం లేకుండా మారి పోతుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అన్నకు రాఖీ కట్టి ఆశీర్వదించిన చెల్లెలు

నర్సంపేట ఆగస్టు 9 తెలంగాణ పత్రిక

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ దంపతులకు వారి చెల్లెలు కత్తి విజయలక్ష్మి వారి అన్నకు వదినమ్మకు తిలకం దిద్దీ అన్నకు రాఖీ కట్టి రక్షబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర



సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందని అన్నారు. మహాభారతం లో, శ్రీకృష్ణుడు శిశుపాలుడిని చంపేటప్పుడు అతని వేలికి గాయం అవుతుంది. ఆ సమయంలో ద్రౌపది తన చీర కొంగును చించి కృష్ణుడి వేలకు కడుతుంది. ఆమె చేసిన ఈ కృషికి ప్రతిఫలంగా, శ్రీకృష్ణుడు ఆమెకు.. ఎప్పటికీ నీకు రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు. ఆ తరువాత దుశ్శాసనుడు ద్రౌపదిని సభలోకి లాక్కెళ్లి, ఆమె చీరను తీయడానికి ప్రయత్నించాడు, కాని శ్రీకృష్ణుడు ఆమెకు అంతులేని చీరను ప్రసాదించి ఆమెను రక్షించాడు. ఇది రక్షా బంధన్ పండుగకు మూలమని నాటినుండి పూర్వీకుల ఆచారంతో వస్తున్న ఈ పండుగ అని కొనియాడారు.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-420 హామీలతో ప్రజలను నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం**

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 9 ( తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జడ్పీటిసి గంట రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కారు కక్ష కారణంగా ఈ ఏడాది ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు పడవు పడిందన్నారు. ప్రస్తుతం నీటి లభ్యత ఆధారంగా ఖరీఫ్‌లో గోదావరి బేసిన్‌లో మొత్తంగా 6 లక్షల ఎకరాలకే నీళ్లివ్వాలని నీటి నిర్వహణ కమిటీ కమిటీ నిర్ణయించిందని,రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 55 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉండగా, 3,93,430 ఎకరాల్లో వరి పంటకు, 78,307 ఎకరాల్లో ఆరుతడి పంటలకు నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు..! ఎస్సారెస్పీ ఫేజ్-1 లో 9.65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా ప్రభుత్వం 2.34 లక్షల ఎకరాలకు మాత్రమే అందించింది,అంటే దాదాపు 7.3 లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టే పాపానికి ఈ ప్రభుత్వం ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.!ఎస్ ఆర్ ఎస్ పి కింద 6.5 లక్షల ఎకరాలకు తగ్గకుండా నీరు ఇస్తామని గత నెలలో చెప్పి, ఇప్పుడు 2.3 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం దారుణమన్నారు.. ఫేజ్-2 ఊసేలేదని చెప్పారు. లక్షలాది ఎకరాల్లో నాట్లు పూర్తికావస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పుడు నీటి లెక్కలు ప్రకటించడం ఏంటి అని ప్రశ్నించారు. ఈ ఏడాది ఎస్సారెస్పీ ఆయకట్టుకే సాగునీరు దిక్కులేకుండా పోయిందని, ఎల్ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకే పూర్తిస్థాయిలో నీరివ్వలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొన్నదన్నారుకాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా సాగునీరందించామని ప్రగల్బాలు పలుకుతూ గత యాసంగిలో ఆయకట్టుకు నీరందిస్తామని కాంగ్రెస్ ప్రకటించి తుదకు నీరివ్వలేక చేతులేత్తేసిందని అన్నారు..! ఉమ్మడి పాలనలో ఏనాడూ మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత 2022 లోవానకాలం, యాసంగి కలిపి ఏకంగా 24,30,753 లక్షల ఎకరాలు సాగవడం SRSP చరిత్రలోనే రికార్డు..అందేలా సాధ్యమైందంటే కాళేశ్వరం ప్రాజెక్టు చలవేనని, 2019లో ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి గోదావరి జలాలను పరిపూర్ణంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు..! కాకతీయ కాలువనే కాదు డిస్ట్రిబ్యూటరీల కింద ఉన్న చెరువులను కూడా గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనుసంధానించి ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా నీటితో నింపింది.!ప్రస్తుతం ఎస్ ఆర్ ఎస్ పి ఎల్లంపల్లి, కడెం లో 55 టీ యం సీ లు ఉంటే 550 టీ యం సి నీటిని ఎన్ని ప్రాజెక్టుల్లో నింపుతారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు..అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి.. యూరియాతో పాటు డీ ఏ పి, పొటాష్, కాంప్లెక్స్, ఎస్ ఎస్ పి ఎరువులు కలిపి 22 లక్షల మెట్రిక్ టన్నులు ఎల్ ఎమ్ టీ ఇచ్చినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. కానీ రాష్ట్రంలో యూరియా 9 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే, 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చారని, ఇంకా కావాల్సిన యూరియా 5 లక్షల మెట్రిక్ టన్నులు అందాల్సి ఉందని అన్నారు..! యూరియా వాడకం ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా అవసరం ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యంతో రాష్ట్రంలో యూరియా కొరత విలయతాండవం చేస్తున్నదని, పాస్ బుక్ ఆధార్ కార్డు చూపిస్తే ఎకరానికి ఒక బస్తా యూరియా ఇస్తున్నానని చెప్పారు..?ప్రైవేటు షాపుల్లో యూరియా బస్తా కావాలంటే 266 బదులు 350 నుండి 400 వరకు అమ్ముతున్నారని, దానితో పాటు 400 రూపాయలు గంట గోళీలు, లేదా 650 రూపాయలు ట్రై గోల్డ్ తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారని గుర్తు చేశారు. ఈ పరిస్థితికి కారణం ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడమే, రేవంత్ సర్పంచ్ రైతాంగాన్ని ఆదుకునేందుకు కాళేశ్వరం నుండి నీటిని పంప్ చేసి, రిజర్వాయర్, చెరువు నింపి ఉంటే, రైతు 4 ఎకరాలు ఉంటే 2 ఎకరాలు మాత్రమే పంట వేసిన రైతు, 4 ఎకరాల్లో సాగు చేసే వారిన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు లేక, లోవోల్టేజ్ తో మోటార్లు, ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయి, అధికారుల చుట్టూ తిరిగితే వ్యవసాయం ఎప్పుడూ చేస్తారు..! కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఎరువుల కొరత ఉండేది కాదు..!కేసీఆర్ పాలనలో సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకున్నారు. అసలు కొరత ఎందుకు వస్తున్నది..? దీనికి పరిష్కారం ఏమిటి? వంటి అంశాలపై లోతైన పరిశీలన చేశారు. ఏప్రిల్, మేలోనే కేంద్రంతో, కంపెనీలతో చర్చలు జరిపి.. డబ్బులు చెల్లించి ఎరువులు కొనుగోలు చేశారు. యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి.. ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను 3 లక్షల టన్నులకు తగ్గించినట్టు తెలిసింది. దీంతో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి.. పంటనిల్వ చేయడానికి తెలంగాణ రాక ముందు 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు ఉండేవని, కెసిఆర్ గారు 25 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించారు..!కెసిఆర్ పాలనలో రైతు నాటి వేసినా నుండి పంట కోతల వరకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వ్యవసాయం పండుగ లా సాగింది..! 600 రోజుల రేవంత్‌రెడ్డి పాలనలో 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం అంత్యంత బాధాకరం, రైతు ఆత్మహత్యలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫ్యలాలే కారణం..! కాంగ్రెస్ ప్రభుత్వం రూ.49 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి నేటి వరకు కేవలం రూ.21 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నది రేవంత్ సర్కార్అందరికీ రుణమాఫీ అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాల్లో జరుపుకున్నారని గుర్తు చేశారు..కేసీఆర్ హయాంలో 11 విడతల్లో రూ.72 వేల కోట్ల రైతుబంధు వేశాం అన్నారుఈ మధ్యలో సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ మాట్లాడుతూ 9 వేల కోట్లు ఒకేసారి ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని, ప్రెస్ మీట్ లో పదేపదే చెప్పడం జరిగింది, కేసీఆర్ రైతులకు ఇచ్చిన రైతు బంధు లెక్క చేబితే మీరు ఇచ్చింది ఎంతం..?మంత్రి లెక్కలు తెలుసుకోకుండా ప్రజల ముందు ఏది బడితే అది మాట్లాడితే అభాసుపాలవుతారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, జక్కుల శ్రీకాంత్, గోపు ఐలయ్య,నారాయణదాసు మారుతీ, జిట్టవేన ప్రశాంత్ కుమార్, బొడ్డుపలి శ్రీను, నిమ్మరాజుల సాగర్, హర్షన పెల్లి, శ్రీనివాస్, బుర్రి వెంకన్న, రామరాజు,రమణ, మాచర్ల నరేష్, తాటికొండ శంకర్, అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, నూనె కుమార్, కనవేన శ్రీనివాస్, మేకల సంపత్, ఉప్పరి శ్రీనివాస్, కొట్ట భూమయ్య, ఆకుల గట్టయ్య, పెగడ శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, అనిల్ గౌడ్, నారాయణ, రాజ్ కుమార్ సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు

**-వారం రోజులలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలను పంపాలి**

**-సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన**

**-డిప్యూటీ సిఎం.భట్టి విక్రమార్క మల్లు**

పెద్దపల్లి,ప్రతినిధి ఆగస్టు 9 ( తెలంగాణ పత్రిక )





గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రెటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజులలో పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజులలో పంపాలని అన్నారు. ఆర్వోఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఎన్.పి.డి.సి.ఎల్ గంగాధర్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించాలి

**-అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**

అనంతగిరి: ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక)

అనంతగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించే బోనాల ఉత్సవాల సందర్భంగా మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబసభ్యులతో కలిసి సంతోషకర వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీర్వాదాలు అందాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. బోనాల ఉత్సవాల్లో ప్రజలంతా శాంతి భద్రతలకు లోబడి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు భద్రత చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బోనాల ఉత్సవాల్లో ప్రజలతో మమేకమై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.



## రాఖీతో బంధం స్వదేశీతో దేశాభివృద్ధి



మంగపేట,ఆగస్టు 09(తెలంగాణ పత్రిక)

మండలంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మోహమ్మద్ యాకూబ్ పాషా జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రావు పొదెం రవీందర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చల్ల రాంకి హాజరయ్యారు ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ టివిఆర్ సూరి కి పోలీస్ శాఖ సిబ్బందికి సిఆర్పిఎఫ్ జవాన్లకు రాఖీలు కట్టి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు రాఖీలు కట్టి నాకు నీవు రక్ష నీకు నేను రక్ష మనిద్దరం కలిసి దేశానికి ధర్మాన్ని కాపాడుతూ స్వదేశీ వస్తువులను వాడి దేశానికి ఆర్థిక బలం చేకూర్చుదాం అనే నినాదంతో వ్యాపారస్తులు రైతులు కూలీలు ఉద్యోగస్తులు విద్యార్థులు స్థానిక ప్రజలతో కలిసి దేశభక్తి స్ఫూర్తిని నింపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గోమాసు సావిత్రి బూత్ అధ్యక్షులు దిడ్డి రమేష్ ఎడ్లపల్లి సాయి పొడెం సుధాకర్ అల్ల హేమంత్ బీరు మేట అజయ్ కుమార్ నరసింహ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

మంగపేట,ఆగస్టు 09(తెలంగాణ పత్రిక)



మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు మొదటగా బోరు నర్సాపూర్ నుండి మంగపేట చౌరస్తా గంపోనిగూడెం మీదుగా కొత్త బస్టాండ్ కొమురం బీమ్ విగ్రహం వరకు గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో గోండు కోయ నృత్యం ఆట పాటలతో రోడ్డు మీద భారీ ర్యాలీతో చేరుకొని గంపోనిగూడెం వద్దా కొమురం బీమ్ చిత్రపటానికి పూలతో అలాగే కొత్త బస్టాండ్ వద్దా కొమురం బీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ముఖ్య అతిథిలుగా ఎస్ఐ టీవీఆర్ సూరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికతను నేర్పింది ఆదివాసులు పకృతిని దైవంగా భావించే నాగరికత ఆదివాసీ గిరిజనులు అన్నారు ప్రపంచమే ఆదివాసుల అస్తిత్వం ఎందరో గిరిజన మహానుభావులు పోరాటం వలన ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రకటించడం జరిగింది ఇలా మండలంలో అందరం కలసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో గొప్ప వీరయ్య తాటి నాగరాజు ఎట్టి సారయ్య గుగ్గిళ్ల సురేష్ అయ్యోరి యాణయ్య కబ్బాక లక్ష్మణ్ గొప్ప సమ్మారావు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు జబ్బ రవి కుర్సం రమేష్ జబ్బ కర్ణాకర్ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జాద్యాల పున్నమి

ఎల్లారెడ్డి, ఆగస్టు9(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి జాద్యాల పున్నమినీ ఘనంగా నిర్వహించారు. మార్కుండేయ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాద్యాలను ధరించారు. ఒకరు నొకరు రాఖీ కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మ సాయిబాబా,ఉపాధ్యక్షులు చౌకి ఆంజనేయులు,కోశాధికారి శామయి మహేందర్,కార్యదర్శి మేరుగు వెంకటస్వామి,రాజారాం,తిరుపతినర్సయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.

## MLA మేఘన్న చేయూత

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ ఆగస్టు 9



మండల పరిధిలోని నాగరాల గ్రామంలో మొదటి సెంటర్ కు చెందిన పూర్ణంకంటి పోశమ్మ ఆగస్టు 06 తేదీనాడు మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న నాయకులు అర్ నరేందర్ రెడ్డి వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా MLA మేఘా రెడ్డి చెప్పగా నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డీ చేతులు మీదుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుతం ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నాయకులు కేశపాగ చందు బత్తిని గట్టయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 9 ( తెలంగాణ పత్రిక )



యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముక లాంటిదని అన్నారు. పార్టీ ఇచ్చిన ఏ పిలుపునైనా యూత్ కాంగ్రెస్ తప్పకుండా పాటిస్తుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారు చాలామంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులయ్యారని గుర్తు చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూషణవేణ సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డపల్లి జగదీష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల అధ్యక్షుడు జడల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రావణ్, ఓదెల, జూలపల్లి మండలాల అధ్యక్షులు రాహుల్, దేవేందర్, నాయకులు రాకేష్, అయూబ్, నాంసాని శ్రీనివాస్, తూముల మహేష్, పవన్ కుమార్, శ్రీనివాస్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

ఇల్లంతకుంట ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా జిల్లా వ్యవస్థ ప్రముఖ్ మండే మల్లికార్జున స్వామి హాజరై, రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను వివరించి,సోదర – సోదరీమణుల బంధాన్ని సాంప్రదాయాల పరిరక్షణలో సమాజం పాత్రను వివరించారు. పంచ పరివర్తన అంశాలైన పర్యావరణ పరిరక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సమరస్యత, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, పౌర నియమాల పాటించటం గురించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఖండ కార్యవహ తాటిపెల్లి మహేష్, కాసుపాక కిషన్, నాగసముద్రాల బాలకృష్ణ, బొల్లం ధనుంజయ్, కంకటి శ్రీకాంత్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి బాచుపల్లి లోని తన నివాసం వద్ద రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుబంధాల వేడుకను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా మహిళల రక్షణ, సంక్షేమం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు

మణుగూరు ఆగస్టు 9, తెలంగాణ పత్రిక



రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి కి అక్షర మహిళా మండలి సభ్యులు స్వయంగా తన యింటికి వెళ్లి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప మనసున్న మనిషి గురజాల గోపి కి రాఖీలు కట్టడం మా అదృష్టంగా భావిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజత,నాంపల్లి రమణ, కోరస పార్వతి, పద్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 32 కేజీల గంజాయి పట్టివేత

-గంజాయి విలువ 16 లక్షలు, సిఐ పాటి నాగబాబు వెల్లడి.

మణుగూరు ఆగస్టు 9, తెలంగాణ పత్రిక.



భద్రాచలం నుంచి వరంగల్ కు ఆటోలో తరలిస్తున్న 32 కేజీల గంజాయిని మణుగూరు ఎస్సై రంజిత్ సిబ్బందితో కలిసి శనివారం పట్టుకున్నారని మణుగూరు సిఐ పార్టీ నాగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన శ్రీనివాసు, మహబూబాబాద్ కు చెందిన కుమార్ లు ఆటోలో గంజాయిని తరలిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మణుగూరు మండలం తోగూడెం గ్రామం వద్ద ఈ రోజు ఉదయం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా ఉన్న ఆటోను పరిశీలించగా 15 ప్యాకెట్లు ఉన్న గంజాయిని పట్టుకోవడం జరిగిందని అన్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.16 లక్షలు ఉంటుందని, భద్రాచలం నుంచి వరంగల్ కు ఆటోలో తరలిస్తున్న 32 కేజీల గంజాయిని మణుగూరు ఎస్సై రంజిత్ సిబ్బందితో కలిసి శనివారం పట్టుకున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన శ్రీనివాసు, మహబూబాబాద్ కు చెందిన కుమార్ లు ఆటోలో గంజాయిని తరలిస్తున్న క్రమంలో మణుగూరు మండలం తోగూడెం గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తు అనుమానాస్పదంగా ఉన్న ఆటోను పరిశీలించగా 15 ప్యాకెట్లు ఉన్న గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.16 లక్షలు ఉంటుందని సిఐ నాగబాబు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి

-యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అధ్యక్షుడు బీస బాల్ రాజు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు, బీస బాల్ రాజు మాట్లాడుతూ ఒక నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ ఒక మంచి వేదిక అని అన్నారు. అదే విధంగా కల్వకుర్తి మండలం,పట్టణంలో మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి అండతో నా వంతు బాధ్యతగా యువజన కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి క్షణం కృషి చేస్తున్నానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిల గెలుపు కొరకు మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లో కి తీసుకెళ్తామని కల్వకుర్తి మండలంలోనీ అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి , కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు పుస్తకాల రాహుల్, నాని యాదవ్, అనిల్ గౌడ్ ,విజయ భాస్కర్, రవి,సైదులు , ఆరిఫ్,పాండు రంగా రెడ్డి, ఆంజనేయులు,దున్న భాస్కర్,బండి సుదర్శన్, వెంకటేష్, మాలిక్, ప్రేమ్ కుమార్,వెంకట్ రెడ్డి, మధు కాంత్ , జంగయ్య తదితరులు ఉన్నారు.

# దోపిడి బంగారం ఆభరణాలు స్వాధీనం

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, ఆగస్టు 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిదజాతీయ రహదారులపై దోపిడీలు, గ్రామాల్లో ఇళ్ల దొంగతనాలకు పాల్పడిన పార్ధి గ్యాంగ్‌లో ప్రధాన నిందితుడు భాస్కర్ బాపూరావు చవాన్ (ఎ 2 ) ను గాంధారి పోలీసులు ఈ నెల7న అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అతను దొంగ సొత్తును మహారాష్ట్రకు చెందిన బీరదర్ అభిషేక్, ఇర్ఫాన్ నూర్ ఖాన్‌లకు అమ్మినట్లు బయటపడింది. దొంగ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసిన ఈ ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ ఇద్దరినీ రిమాండ్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దొంగ సొత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయరాదనీ, ఎవరికైనా ఇలాంటి సొత్తు అందినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ కేసు ఛేదనలో భాగమైన సదాశివ నగర్ సిఐ బి. సంతోష్ కుమార్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ బి. ఆంజనేయులు, సిసిఎస్ ఎస్ఐ ఉస్మాన్, సిసిఎస్ సిబ్బంది, స్థానిక పోలీసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



వెల్దండ మండల కేంద్రంలోని యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, ఉపాధ్యక్షుడు మహేష్ నాయక్ లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ యువత రాజకీయాలలో కి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు, మన ప్రభుత్వం చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తామని కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల అనుబంధ సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, బచ్చు రామకృష్ణ,ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, అంజయ్య,రమేష్, చంద్రశేఖ యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు దళపతి, బాణావతి శంకర్ నాయక్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్ నాయక్, కిష్టాలు, మహేష్, జంగిలి కొండలు ,రేవెల్లి రాజు, మారేపల్లి శ్రీను, రాణి, దాసరి మహేష్, సమీర్, రమేష్, తదితరులు ఉన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై మెరుపు దాడి

తెలంగాణ పత్రిక/కొల్చారం



మండల పరిధిలోని చిన్న ఘనపూర్ శివారులో గల ఏడుపాయలకు వెళ్ళు సెకండ్ బ్రిడ్జి సమీపంలోని అంకుశం గెస్ట్ హౌస్ లోని రూమ్ నెంబర్ 3 పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కొల్చారం ఎస్ఐ మరియు వారి సిబ్బంది వెళ్లి దాడి చేయగా ఐదు మంది వ్యక్తులు ఆగు 1. గుండు మాణిక్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వాయిస్ 39 సంవత్సరాలు కులం రెడ్డి మూర్తి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం విలేజ్ శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా మరియు 2. ఏనుగు గోవర్ధన్ రెడ్డి తండ్రి నాగిరెడ్డి 30 సంవత్సరాలు కులం రెడ్డి వృత్తి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 3. మాచన్న గారి నరేందర్ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి వయసు 33 సంవత్సరాలు కులం రెడ్డి మృతి వ్యవసాయము గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 4. రుద్రారం రవీందర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి వయసు 30ని సంవత్సరాలు కులం రెడ్డి గ్రామం వ్యవసాయం గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా 5. కాడి గారి రాజశేఖర్ రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి వయసు 41 సంవత్సరంలో కులం రెడ్డి మృతి వ్యవసాయం గ్రామము మహాలింగాపురం శంకర్పల్లి మండలం రంగారెడ్డి జిల్లా గార్లు మూడు ముక్కల పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోగా వారి వద్ద నుండి 29.370 రూపాయలు మరియు ఐదు సెల్ ఫోన్లు మరియు ఇన్నోవా కృష్ణ కారును స్వాధీన పరుచుకొని పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి కేసునమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు నిర్వహిస్తున్నామని కొల్చారం ఎస్సై తెలిపారు

# ప్రాజెక్టులను రాజకీయం చేయొద్దు

-జూలకంటి రంగారెడ్డి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు.

మఠంపల్లి, ఆగస్టు 9(తెలంగాణ పత్రిక)

రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. కేంద్రం రాష్ట్రాల మధ్య త గవుపెట్టకుండా బాధ్యతగా వ్యవహరించాలి. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయ జోక్యం తగదని సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు దూలకుంట రంగారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కన్నా రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని భావించాలని హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కొరకు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదికను అఖి



పక్షాన్ని పిలిచి ప్రజలందరికీ తెలిసేలా నిజానిజాలు వివరించాలని తెలిపారు.బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటు తేల్చకుండా ఇరు రాష్ట్రాల మధ్య తగువపెట్టేలా వివరించడం సరైంది కాదన్నారు.ప్రాజెక్ట్ లు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఎస్టిమేషన్లు పెరిగి ప్రజాధనం దుర్వినియోగం అవుతుందన్నారు.ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితులను సమాజానికి తెలియజేయాలని బనకచర్ల ప్రాజెక్టు విషయంలో జలవనరుల శాఖ,కేంద్ర ప్రభుత్వం,ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు సాంకేతికంగా, నికరజలాలు,మిగులు జలాలు, తెచ్చిన తర్వాతనే ముందుకు పోవాలని సూచించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని లిఫ్ట్ లన్ని ప్రాజెక్టు అంతర్భాగంలో చూడాలని పూర్తి నిర్వహణ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు.ఎస్ ఎల్ బి సి టన్నల్ ప్రాజెక్టు పనులను పూర్తిచేసేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో రైతులకు కావాల్సిన యూరియా కొరత లేకుండా అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి వాళ్ళని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, పల్లె వెంకటరెడ్డి,వట్టేపు సైదులు,మండల కార్యదర్శులు మాలోత్ బాలునాయక్, పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,అంజి తదితరులున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీల దినోత్సవం

-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకపోడు సంఘం అధ్యక్షులు మనుబోతుల వెంకటేశ్వర్లు

భీమారం ఆగస్టు 09 తెలంగాణ పత్రిక:

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భీమారం మండలానికి చెందిన ఆదివాసి నాయక పోడు సంఘం వాళ్ల కమ్యూనిటీ నందు జెండా ఆవిష్కరించి అనంతరం భీమారం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకపోడు సంఘం అధ్యక్షులు మనుబోతుల వెంకటేశ్వర్లు మరియు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు రవి మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను అమలు చేయాలని ప్రతి మండల కేంద్రంలో ఆదివాసి భవన స్థలం ఏర్పాటు చేసి ఆదివాసి భవన నిర్మాణానికి ప్రభుత్వాలు చొరవ చూపాలని అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో కొమరం భీం





విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ఆదివాసులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 40 శాతం షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్న ఆదివాసీలను షెడ్యూల్ ప్రాంతాలుగా పరిగణించాలని ఐటీడీఏ ద్వారా టెక్రాన్ లోన్లు ఇచ్చి యువతను ప్రోత్సహించాలని భీమారం మండల కేంద్రంలో ఐటిడి ని ఏటాయించాలని ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ పూజారి కృష్ణమూర్తి, జాయింట్ భూమిని సుధాకర్, భీమారం గ్రామ అధ్యక్షులు మారినేని లచ్చన్న, జాయింట్ సెక్రెటరీ భైరనేని ప్రసాద్, మరియు ఆదివాసి నాయక పోడు సంఘం సభ్యులు గ్రామ పెద్దలు నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గిరిజన ఆదివాసీ కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

-అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ప్రపంచ ఆదివా సీ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 9



తెలంగాణ గిరిజన భవన్‌లో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో గౌరవనీయ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆదివాసీ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసులు మన సమాజానికి వెన్నెముకని వారి సంస్కృతి సంప్రదాయాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తూ ఆదివాసీల హక్కులు భూములు జీవనోపాధి రక్షణకు కట్టుబడి ఉందన్నారు విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల్లో ఆదివాసీ యువతకు మరింత సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఆదివాసీ కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్టు వివరించారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం





తెలంగాణ పత్రిక ఆగస్టు 9 దండేపల్లి

దండేపల్లి మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుడిమెత తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం కు పెద్దపీట వేయాలని అలాగే వారి యొక్క హక్కులను రక్షించాలని కొమురం భీం యొక్క ఆశయాలను సాధించాలని ఆదివాసి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ గ్రామ పెద్దలు ముత్తేబాపు తోట రమణయ్య జంగిలి సాగర్ కొండ నరేష్ కుర్షింగా వెంకటేశం సుధాకర్ మరియు మాజీ సర్పంచ్ విట్టల్ లింగంపల్లి బాపు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గుండాల మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**-ఆదివాసీల ఐక్యతతోనే హక్కుల సాధన.**

గుండాల ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక)





ప్రపంచ ఆదివాసి దినోత్సవం గుండాల మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనేం రమణ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా గుండాల గ్రామపంచాయతీ నుండి భారీ ర్యాలీగా ప్రదర్శన చేసి జవ్వాజి లక్ష్మీనారాయణ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించరూ. అనంతరం, ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్యదొర, ఏ.ఐ.టి.ఎఫ్ జాతీయ అధ్యక్షులు ముక్తి సత్యం, (సి.పి.ఐ) ఎం.ల్ ప్రజాపంథా మాస్ లైన్ గుండాల మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య గుండాల సీ.ఐ ఎల్. రవీందర్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనేం శ్రీనివాస్ ఇల్లందు మాజీ శాసనసభ సభ్యులు గుమ్మడి నరసయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నాని.మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతతోనే హక్కులు, చట్టాలు సంక్షేమ పథకాలు, అమలు సాధ్యమని ఏజెన్సీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రపంచంలో ఆదివాసీలపై ఏదో ఒక మూలన ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండించాలంటే ఆదివాసిలంతా ఐక్యంగా పోరాటం చేయాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనేం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్,గోగ్గేలా. సుధాకర్ పెండకట్ల. మహేందర్,తదితరులు,స్థానిక నాయకులు, ఆదివాసీ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు గుండాల మండల ఆశవర్కర్లు ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమర్ రాజా ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి

**-నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి...**

**-ముఖ్య అతిథిగా హాజరైన**

**-టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)





మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేశంలోనే మూడవ నూతన కేంద్రాని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమర్ రాజా గ్రూప్ ఆధ్వర్యంలో రాజన్న ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దేవశంలోనే మూడవ కేంద్రం మహబూబ్ నగర్ పట్టణకేంద్రంలో ప్రారంభించడం సంతోషించాల్సిన విషయమని పాలమూరు నిరుద్యోగ యువతకు ఇదొక సువర్ణా ఆ వకాశమని,గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతిక,సాఫ్ట్ స్కిల్ మరియు జీవన నైపుణ్యాలను అందించి, వేలాది మంది గ్రామీణ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప ప్రయత్నం అని,ఆరు నెలల మల్టీ స్కిల్ టెక్నీషియన్ కోర్సులో బాగంగా ప్రాక్టికల్ థియరీ ట్రైనింగ్ తో పాటు పరిశ్రమల ప్రత్యక్ష అనుభవంతో ఉద్యోగ అవకాశాలు అందిస్తుంది, ఆరు నెలల కోర్సులో ఉచిత బోజన వసతి మరియు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తూ మన పాలమూరు గ్రామీణ ప్రాంత యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ప్రతినిధుల బృందంతో మరియు అమర్ రాజా మరియు రాజన్న ఫౌండేషన్ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏనుముల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాఖీ కట్టిన కామారెడ్డి మాజీ మున్సిపాల్ ఛైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా

కామారెడ్డి టౌన్, ఆగస్టు 09 ( తెలంగాణ పత్రిక)

ఈ హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఇందు ప్రియా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుంది అని తెలిపారు. ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం, ఆరోగ్యంతో గడపాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఆడబిడ్డల కోసం గృహజ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరా క్యాంటీన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ మహిళలకే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళలందరూ భాగస్వాములయ్యే వరకు ప్రజా ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు.





# గ్రామపంచాయతీ భవనం నుంచి మొదలు సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్‌లు

**-ఇందిరా సౌర గిరిజల వికాస పథకం అమలును వేగవంతం చేయాలి.**

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక కొత్తగూడెం:





రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఏ పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లుకాస్ నియామకం

**-నియామక పత్రాలు అందజేసిన సూర్యాపేట జిల్లా టీజేఏ అధ్యక్షుడు షేక్ సైదా, జిల్లా కమిటీ**

నేరేడుచర్ల: ఆగస్టు 9 తెలంగాణ పత్రిక







తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టి.జే.ఏ)రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా శనివారం పాలకీడు మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్ మీరా, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా పాశం లూకాస్ లను నియమిస్తూ టీజేఏ జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ పాలకీడు, నేరేడుచర్ల మండలాలలో టీజేఏ జర్నలిస్ట్ యూనియన్ ను బలోపేతం కోసం త్వరితగతిన మండల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల హక్కుల సాధన సంక్షేమం కోసం పనిచేయాలన్నారు.అనంతరం టి.జే.ఏ పాలకీడు మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా,నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పాశం లూకాస్ లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో టీజేఏ పాలకీడు, నేరేడుచర్ల మండల అధ్యక్షులుగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీకి, అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్,టీ జే ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ యం ఆర్ ఘోరీ ల కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర, మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ పాల్గొన్నారు.

## పండగ రోజు కానుకగా ఎల్ఓసి అందజేసిన మంత్రి

**-కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



భీమారం ఆగస్టు 09 తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం లో శనివారం రోజున కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ చెన్నూర్ ఎమ్మెల్యే , కార్మిక శాఖ , మైనింగ్ శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కి నిరుపేద మహిళా అయినా సెగ్యం లక్ష్మీ భర్తపేరు బొందయ్య, ఆర్థిక పరిస్థితి బాగాలేక హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తూన్నారు. అత్యవసర నిమిత్తం డబ్బులు లేక చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సంప్రదించగా తక్షణమే స్పందించి అపరేషన్ కొరకు సీఎం సహాయ నిధి నుండి 2,50,000/- ఎల్ ఓ సి మంజూరు చేశారు. సెగ్గం లక్ష్మి కుమారుడు మాట్లాడుతూ .. మా అమ్మ అనారోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యేకు వివరించగానే తక్షణమే స్పందించి రెండు లక్షల 50 వేల ఎల్ ఓ సి అందించి మాకుటుంబానికి ఎంతో సహాయం చేసినందుకు ఎల్లప్పుడు మేము రుణపడి ఉంటామని అన్నారు. నా తరఫున , భీమారం మండల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సెగ్యం రాజం, ఆవిడపు మహేష్,జరుపుల రమేష్ , పుట్ట కుమార్, కోట రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి నియోజకవర్గ సోదరి మనులందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఆయన సోదరి రామేశ్వరమ్మ కుమార్తె సరళ ఎమ్మెల్యే కి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పవిత్ర మైన బంధానికి ప్రాతిక రక్షాబంధన్ పండుగ అని సోదరుడు తన సోదరికి జీవితాంతం రక్షణగా అండగా ఉంటానని రక్షాబంధన్ ద్వారా హామీ ఇస్తాడు అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారులు దుర్గా ప్రసాద్ రెడ్డి, కృష్ణ వంశీధర్ రెడ్డి ఉన్నారు.ం

## సంగారెడ్డి లో భారీ వర్షం నీరు నిండిన వ్యవసాయ కూరగాయల మార్కెట్

సంగారెడ్డి ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం...



సంగారెడ్డి వ్యవసాయ మార్కెట్లో అతి భారీ వర్షం పడడంతో గల్లీలన్నీ మార్కెట్ యార్డ్ మీరు వచ్చి పొంగిపొర్లుతున్నాయి. నాలాలు మార్కెట్ పక్క నుంచి ఉన్నందున మార్కెట్ నీళ్లు ఎక్కడ వెళ్లకుండా ఆగిపోయినాయి. నీళ్లను సాపు చేసే పని మూడు సంవత్సరాల నుంచి చెప్పిన ఎవరు పట్టించుకోకపోవడం మూలంగా ఇలా తయారైందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎన్ని చెప్పినా పట్టించుకోకపోవడంతో ఇప్పటి ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడంతో వ్యవసాయ మార్కెట్ కి ఏర్పడిందని వారు తెలిపారు. ప్రతి సంవత్సరము వర్షాలు వస్తున్నాయంటే భయంతో వనిపోతున్నామని తెలిపారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని మోరీలు సాబ్ చేసి మార్కెట్ నీళ్లను సాబ్ చేయాలని తెలిపారు.ం

## సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పందా)లో చేరికలు

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య.**

గుండాల ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక)



సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం, మటన్ లంక గ్రామాల నుండి ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఊకె బాబు, కుంజా కృష్ణ చేరికలు మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని, వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపందా ఎంచుకున్న మార్గం సరైందని భవిష్యత్తులో ఈ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజా పందా) నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, ఈసం చంద్రయ్య, బోర్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్,వూకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ ,అరేం రమేష్, మోకాళ్ళ పోతయ్య ,ఊకే వెంకన్న, ఈసం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం

తెలంగాణ పత్రిక ఆగస్టు09





జహీరాబాద్ రాంనగర్ హనుమాన్ మందిరంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగినది ఓంకారం గణపతి గౌరీ గాయత్రి మహా మృత్యుంజయ మంత్రం తో పాటు హనుమాన్ చాలీసా పారాయణం లింగాష్టకం హనుమాన్ భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి కాలనీవాసులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## మంగళ్ తండా లో ఘనంగా తీజ్ పండుగ సంబరాలు

-ఎమ్మెల్యే పద్మావతి సహాయ సహకారాల పట్ల హర్షం వ్యక్తం -

-గ్రామ శాఖ అధ్యక్షుడు వీరు నాయక్ -





కోదాడ : ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక )

గిరిజన సంప్రదాయంగా తొమ్మిది రోజులు జరుపుకునే తీజ్ పండుగ సంబరాల వేడుకలను ఘనంగా శనివారం కోదాడ మండల పరిధిలోని మంగళ్ తండా గ్రామంలో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్ మాట్లాడుతూ. గ్రామంలోని పెళ్ళికాని ఆడపిల్లలు తొమ్మిది రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 9వ రోజు ఘనంగా మొలకెత్తిన గోధుమ నారును ఆటపాటలతో పంట కాలువలో బతుకమ్మల వదిలిపెడతారు. మొలకెత్తిన గోధుమ నారును తీసుకొని ఇంటి గుమ్మానికి దేవుళ్ళ చిత్రపటాల వద్ద ఉంచడం వల్ల అంతా మంచి జరిగిద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగు, పంతుల్య, వాసు, శ్రీను, నాగ్య, రూప్ల, దూర్మా, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మొదటి వార్షిక మహెూత్సవ వేడుకలు

నేరేడుచర్ల: ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మొదటి వార్షికోత్సవ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప ఆలయంలో ఈరోజు ఘనంగా నిర్వహించుకున్నాం. స్వామివారికి అభిషేకాలు హెూమాలు లింగాల పూజారులుచే నిర్వహించడం జరిగింది. అభిషేకాలు హెూమాలు అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి దంపతులు, కొనతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కొనతం చిన్న సీతారాం రెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, కొనతం సత్యనారాయన రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కట్ట గణేష్ రెడ్డి, మన్యం దుర్గారావు,యారవ సురేష్, వెంకట రమణారెడ్డి, దొంతి రెడ్డి కరుణాకర్ రెడ్డి, చింత కుంట్ల పూర్ణచంద్రారెడ్డి , పేరబోయిన వీరయ్య, లక్ష్మారెడ్డి , చిన్న పల్లి శ్రీనివాస్ ,చిట్యాల శ్రీనివాస్ , పొనుగోటి జంగయ్య, పోనుగోటి శ్రీనివాసరావు, సప్పిడి నాగిరెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి కసిరెడ్డి రాంరెడ్డి ఖమ్మం సీతారాం రెడ్డి, కనకా రెడ్డి, వీరారెడ్డి, షావయ్య ,శివశరణ్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ గా వైరాలో వాడవాడల రక్షాబంధన్ వేడుకలు

తెలంగాణ పత్రిక ఆగస్టు 9 ఖమ్మం స్టాపర్/ వైరా



వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రతి ఇంట వాడవాడలా రాఖీ పౌర్ణమి వేడుకలను తమ్ముళ్లకు అక్కలు ప్రేమ అనురాగాల మధ్య గ్రాండ్ గా జరుపుకున్నారు తమ్ముళ్ల,చెల్లెళ్ల అనుబంధానికి అక్క తమ్ముళ్ల ఆప్యాయతే రక్షాబంధన్ రక్త బంధానికి రూపం రక్ష ఆత్మీయ బంధానికి ఆధారం రాఖి ఈ రెండు తో సమ్మిళితమైన తోబుట్టువైన తీయటి జ్ఞాపకం రక్షాబంధన్ ఇంతటి ప్రత్యేకమైన పండుగను వైరా లో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు ఒకరినొకరు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని వైరాలో ఏర్పాటు చేసిన రాఖీల కొనుగోలు కేంద్రాలు స్వీట్ షాపులు కళకళలాడాయి, ఈ దృశ్యాలన్నీ స్మార్ట్ బంధించి తీపి జ్ఞాపకం గా గుర్తు చేసుకుంటారు.

## అన్న చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ

-వేములవాడ ఆర్టీసీ కండక్టర్ రేణుక

వేములవాడ, తెలంగాణ పత్రిక, ఆగష్టు 09.



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధం గుర్తుగా చేసుకునేదే రాఖీ పండుగ అని వేములవాడ టిఎస్ ఆర్టీసీ డిపో లో కండక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న రేణుక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ రాఖీ పండగ సోదర సోదరీమణుల మధ్య గల అనుబంధాన్ని, ప్రేమను, మరియు రక్షణను సూచించే ఒక ముఖ్యమైన పండుగ. ఈ పండుగలో, సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, అతని ఆయురారోగ్యాలను కోరుకుంటుంది. సోదరుడు తన సోదరికి రక్షణగా ఉంటానని వాగ్దానం చేస్తాడని తెలిపారు.వేములవాడ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అక్క చెల్లెలు అన్నదమ్ముల వలె మోదులుతారని వారిని పొగిడారు. శనివారం విధుల్లో ఉన్న తన తోటి డ్రైవర్ రవికుమార్ కు రేణుక బస్సులోనే రాఖీ కట్టింది . పండగ కు సెలవు దొరక్కపోవడంతో శనివారం ఆమె డ్యూటీలోనే ఉంది. డ్యూటీలో ఉన్న డ్రైవర్ కు రాఖీ కట్టారు. ఎంతో ఆప్యాయంగా మిఠాయిలు తినిపించారు. వారిద్దరి ఆప్యాయతను చూసిన ప్రయాణికులు ఆనందంతో అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఆంధ్రప్రభ రిపోర్టర్ ఎట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

-ఆశీర్వదించిన ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా వేడుకలు

యాచారం ఆగస్టు 09( తెలంగాణ పత్రిక):-



యాచారం ఆంధ్రప్రభ రిపోర్టర్,సీనియర్ జర్నలిస్టు,మాజీ వార్డు సభ్యులు బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏట్టి లక్ష్మయ్య జన్మదిన వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో,మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే రంగారెడ్డి మాజీ వార్డు నెంబర్ లక్ష్మయ్యను శాలువాతో సన్మానించి,కేకు కట్ చేసి,తినిపించి ఆశీర్వదించారు.మొండి గౌరెల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఆ గ్రామ అభివృద్ధికి అండర్ డ్రైనేజ్,సీసీ రోడ్ల పనులకు 30 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి,వార్డు సభ్యులు గెలుపు దిశగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమీక్ష చేశారు.ఎట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే సమక్షంలో జరుపుకోవడం ఆయన ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పిన సూచనలు మేరకు. యాచారం మండల పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ,ఇతర సీనియర్ నాయకుల ఆ దేశాల అనుసారం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎడెల్లి యాదయ్య,మాజీ వార్డు సభ్యులు ముత్యాల రెడ్డి,సంఘం. రవి,ఎట్టి యాదయ్య,గుర్రం రఘు మా రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనంలో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్







- బాలికలు, శిశువులకు కొత్త దుస్తులు అందజేత

తెలంగాణ పత్రిక కరీంనగర్ :

కరీంనగర్ బాలసదనంలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. బాల సదనం బాలికలతో మమేకమై వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. బాలికలు కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కు మిఠాయి తినిపించారు. అనంతరం బాలసదనంలోని 16 మంది బాలికలకు, శిశు గృహాలో పెరుగుతున్న 9 మంది శిశువులకు సుమారు 100 కొత్త దుస్తులు అందజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన మేరకు కుట్టు మిషన్ శిక్షణ పొందిన కొంత మంది బాలసదనం, శిశు గృహ పిల్లల నుండి కొలతలు తీసుకుని ఈ దుస్తులు కుట్టించి ఇచ్చారు. ఈ దుస్తులను రాఖీ పౌర్ణమి సందర్భంగా పిల్లలకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలసదనంలోని పిల్లలంతా ఒకరికొకరు స్నేహపూర్వకంగా ఉంటూ ఉన్నత విద్య అభ్యసించాలని అన్నారు. చదువుపై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డిసిపిఓ పర్వీన్, సూపరింటెండెంట్ సంతోషిని, శిశు గృహ మేనేజర్ తేజస్విని, ఉపాధ్యాయుడు మల్లయ్య పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో తీవ్ర యూరియా కొరత

-యూరియా అందక అన్నదాతల్లో ఆందోళన

-ఫర్టిలైజర్ షాపుల వద్ద రైతులు పడిగాపులు

-రైతన్నలకు తిప్పలు తప్పదా.?

-రైతులకు ఎరువులు అందివ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

-వేరే మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం

-ఫెర్టిలైజర్స్ యజమానుల దే ఇష్టారాజ్యం చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు

-బస్తా రేట్ ఒకటి తీసుకునే రేట్ మ(రో)ఒకటి

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )

వర్షాకాలం మొదలై నెలరోజులు గడుస్తున్నా పంటలకు అవసరమైన యూరియా లేక తాము అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న, పత్తి పంటకు అవసరమైన యూరియా అందుబాటులో లేక దూర ప్రాంతాలకు వెళ్లి మరి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. వచ్చే కొద్దిపాటి యూరియా కోసం తమలో తాము గొడవలు పడాల్సి వస్తుందని రైతన్నలు చెప్పుకొచ్చారు. దీనంతటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని మొక్కజొన్న, పత్తితో పాటు వరి నాట్లు కూడా ప్రారంభమైన కారణంగా రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో లేవని ఒకవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదని స్పష్టం చేసినప్పటికీ పెద్దపెల్లి జిల్లాలో మాత్రం దీనికి విరుద్ధంగా నడుస్తుంది .పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాలలో ఫెర్టిలైజర్స్ దుకాణాలలో యూరియా కొరత ఉందని రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు .ఏదైనా ఒక మందుబస్తను లేదా గంట మందును తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తామని షాప్ యజమానులు చెబుతున్నారని ఆ మందుతో అవసరం లేకున్నా కేవలం యూరియా కోసమే ఆ మందు వేల రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావలసిన రైతులు .గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన విధంగా కొంటున్నారు . జిల్లాలోని సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా షాప్ యజమానులపై ఎ లాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు . ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు

## చిన్నారుల తో రాఖీ కట్టి హెల్మెట్లు కానుక ఇచ్చిన

-రాపోలు నవీన్ కుమార్

నేరేడుచర్ల: ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు చిన్నారుల తో వాహన దారులకు రాఖి కట్టి చేతికి గులాబీ అందించి వారికి గిఫ్ట్ గా హెల్మెట్ బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తల మరియు హృదయానికి బహుమతి రాఖీ అని భారతదేశంలో ప్రతిరోజూ 400 మందికి పైగా రైడర్లు రోడ్లపై మరణిస్తున్నారని, రోడ్డు భద్రతను ప్రోత్సహించడానికి రాఖీ సంప్రదాయాన్ని తిరిగి వ్రాయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు నాలుగు వందల మంది ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మన సోదరుల భద్రత కోసం చేతులు కలుపుదాం అని పిలుపు నీచ్చారు ఈ కార్యక్రమం లో పెద్దలు ఒంటెద్దు పిచ్చిరెడ్డి గారు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, రాం సైదులు, షేక్ ఇంతియాజ్, ఏఐ వై ఇ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, షేక్ నాగుల్ మీరా, సామాజిక కార్యకర్త తకెళ్ళనాగార్జున, జింకల భాస్కర్, సారెడ్డి సుబ్బారెడ్డి, కనుకు జోసెఫ్, రాపోలు ఫిలిప్ అభిగయెల్ తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఏర్పాటు పై సమీక్ష

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి, ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ కె.హైమావతి పాల్గొని జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, కోతుల బెడద అధికంగా ఉన్నందున సోలార్ యూనిట్ చుట్టూ ఫెన్సింగ్ వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## జిల్లాలోని ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

# ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

-కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు.
-కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పోలీస్ అధికారులు,ఆదివాసీ నాయకులుతో భారీ ర్యాలీ.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక





కొత్తగూడెం : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఈ ర్యాలీ నందు పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరపున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం,పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్ లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను,పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో మరియు చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది,ఆదీవాసీ నాయకులు వాసం రామకృష్ణ దొర, పునేం శ్రీనివాస్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ కార్యక్రమనీకి ముఖ్యఅతిథిగా హాజరైన

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ని సన్మానించిన
-లంబాడి హక్కుల పోరాట సమితి
-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. రమేష్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. చుంచుపల్లి తండాలో జరిగిన ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ప్రకృతిని ప్రేమించి ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలను కలిగి ఉన్న గిరిజనులు వారి ప్రత్యేకతలు చాటుకోవాలని సాంస్కృతి సంప్రదాయాలను వాటిని భావితరాలకు అందించాలని భద్రాద్రి జిల్లా కేంద్రంలో గిరిజనుల అభివృద్ధికై నా వంతు కృషి చేస్తూ రాజ్యసభ సభ్యురాలు గౌరవ శ్రీ రేణుకా చౌదరి, సహకారంతో బంజారా భవన్ నిర్మాణానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వీరబాబు గారికి ఘనంగా సన్మానించిన ఎల్ హెచ్ పి ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్ నవీన్ నాయక్ మురళి నాయక్ రాధాకృష్ణ బాబు,కిషన్ నాయక్ ,హున బాయి, బుజ్జి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా రాఖీ వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక





రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వదించిన తోబుట్టులు వారిని చల్లగా దీవించిన సోదరులు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. రక్షాబంధన్ అనేది అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా దేశవ్యాప్తంగా రాఖీ పండుగ వేడుకలు జరుపుకుంటారు.అనురాగం, అనుబంధం, ఆత్మవిశ్వాసం.. అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, ఎల్లలు లేని ప్రేమకు, వెలకట్టలేని విలువలకు ఇది ఓ చిహ్నం. కలిసిమెలిసి పెరిగినా.. అల్లరి చేస్తూ గడిపినా.. కష్టాల్లో తోడుగా నిలిచినా సోదర సోదరీమణుల ప్రేమ ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుంది.మహాభారతం ప్రకారం, శ్రీకృష్ణుడు శిశుపాలుడిని చంపేటప్పుడు అతని వేలికి గాయం అవుతుంది. ఆ సమయంలో ద్రౌపది తన చీర కొంగును చించి కృష్ణుడి వేలకు కడుతుంది. ఆమె చేసిన ఈ కృషికి ప్రతిఫలంగా, శ్రీకృష్ణుడు ఆమెకు.. ఎప్పటికీ నీకు రక్షణగా ఉంటానని మాట ఇస్తాడు. ఆ తరువాత దుశ్శాసనుడు ద్రౌపదిని సభలోకి లాక్కెళ్లి, ఆమె చీరను తీయడానికి ప్రయత్నించాడు, కాని శ్రీకృష్ణుడు ఆమెకు అంతులేని చీరను ప్రసాదించి ఆమెను రక్షించాడు. ఇది రక్షా బంధన్ పండుగకు మూలమని నమ్ముతారు.

## ఆదివాసీ ముద్దు బిడ్డ కొమరం భీమ్ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.దసూరారంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు ఎం.ఎల్.ఏ కూనంనేని తో కలిసి పాల్గొన్న కొత్వాల,ఆదివాసుల ముద్దు బిడ్డ,కొమరం భీమ్,ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని పాత సూరారం గ్రామంలో జరిగిన,కొమరం భీమ్, విగ్రహావిష్కరణ కు,కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, తో పాటు,కొత్వాల,పాల్గొన్నారు.,కొమరం భీమ్, విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. ఆదివాసీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో,కొత్వాల,మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూమి కోసం, భు క్తి కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి,కొమరం భీమ్, అని కొనియాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధికై కృషి చేస్తున్నదని కొత్వాల అన్నారు. కొత్వాలకు రాఖీ కట్టి, సన్మానించిన మహిళలు,ఈ సందర్భంగా సూరారం ఆదివాసీ మహిళలు కొత్వాల,కు రాఖీ కట్టి శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,ఆదివాసీ నాయకులు మోషయ్య, పాడియం వీరాస్వామి, మెస్సు రాములు, కొర్సు వీరభద్రం, పాడియం సత్యం, తోలెం బాబూరావు, తోలెం కృష్ణ, సోడె మహేష్, మెస్సు ప్రవీణ్, సోడె వెంకన్న, పాడియం అప్పారావు, కొర్స వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సిపిఐ,నాయకులు ముత్యాల విశ్వనాధం, వీసంశెట్టి పూర్ణ, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, సందు ప్రభాకర్ రావు, దారా చిరంజీవి, గడ్డం రాంబాబు, గంగుల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఆరేం ప్రశాంత్, సోయం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోము

నార్సింగ్ ఆగస్టు 09 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగ్ మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అసభ్య పదజాలంతో ఇష్టారీతిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. మల్లన్న సాగర్ లో నీరు ఉండి కూడా రైతుల పొలాలు ఎండుతున్నా నీరు వదలడం లేదని,ఇన్చార్జి మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అంటే చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమస్యను పరిష్కరించకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం విడ్డూరమని నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోమని మండి పడ్డారు.దుబ్బాక నియోజకవర్గం లో శ్రీనివాస్ రెడ్డిని ఎక్కడికక్కడ నిలువరిస్తామని నియోజకవర్గం లో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. రెండు సార్లు ఎన్నికలలో కనీసం డిపాజిట్లు కూడా రాని అభ్యర్థి అయి ఉండి రెండుసార్లు ఎంపీగా చేసి ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని విమర్శించడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేసారు.నోరు ఉంది కదా అని మాట్లాడితే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు,పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్,నాయకులు రోమాల రాజు,ఆంజనేయులు,జెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దుల అన్నాదమ్ములకి కి మంద మధు మోహన్ రావు జానకి రామ్ కు రాఖీ కట్టిన పందిర్ల అరుణ్ మణి గౌడ్



(తెలంగాణ పత్రిక)జూన్9 ఖమ్మం జిల్లా : కూసుమంచి

మండలం గ్రామంలో మంద మధు మోహన్ రావు జానకిరామ్ ఆయనకు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలియజేసిన పందిర్ల మణి అరుణ్ గౌడ్ నా తెలంగాణ ఆడపడుచులకు, నా ప్రియమైన అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. అన్నా చెల్లెళ్ల అనుబంధం వ్యక్తం చేస్తూ 'నీ కోసం నేనున్నాను' అనే భరోసా కల్పించే శుభ సందర్భమే రాఖీ పర్వదినం. అందుకే రాఖీ పౌర్ణమి మనందరికి ప్రత్యేకం. మీ అందరికి ఒక అన్నగా గా మీకు రక్షణ కల్పించే, మీ జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత నాది అని రాఖీ పండుగ సందర్భంగా మరో సారి ప్రకటిస్తున్నాను. ఆడబిడ్డల బాగుకోసం మరొక్కమారు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన లిమంద మోహన్ రావు మోహన్ రావు జానకి రామ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు మంద నాగులు విజయలక్ష్మి పందిర్ల అరుణ్ మణి మధు స్వర్ణలత జానకిరామ్ ప్రసన్న గౌడ్ మంద మోహనరావు నళిని తదితరులు పాల్గొన్నారు.

## 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

-కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్, ఎం.డి రజాక్





కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )

. కొత్తగూడెం ఏరియా జీఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసి లో రజాక్ పర్యటిస్తూ కార్మికులతో కలిసి మాట్లాడారు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈనెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి,భీముడు,పోశం శ్రీనివాస్, కొమురయ్య భరత్ సీతారామరాజు వసంత కుమార్ నాగమోహన్ దుర్గా సింగ్, రవీంద్ర రావు,లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టిన

-మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రాఖీ పండుగ పురస్కరించుకొని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, యూసఫ్, అంబుల వేణు, ప్రసాద్, తొగరు రాజశేఖర్ మరియు ఖాజా భక్ష్, బాబు జానీ, శామ్మీ, అమన్, షరీఫ్, ఆసిఫ్, హైమద్, మున్ను, షఫీ, కిరణ్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాలకు రాఖీ కట్టి అనుబంధాన్ని తెలిపిన ముస్లిం యువతి

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేంద్రంలోని.రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,కు పాత పాల్వంచకు చెందిన,ముస్లిం యువతి సయ్యద్ జాకీరాలి రాఖీ కట్టి అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని చాటింది. పాత పాల్వంచలోని,కొత్వాల, స్వగృహంలో మహిళలు ఆయనకు రాఖీలు కట్టారు. పాల్వంచ మండలం పరిధిలోని పాత సూరారం గ్రామానికి చెందిన ఆదివాసి యువతులు,కొత్వాల, కు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ తన మీద అభిమానంతో రాఖీలు కట్టిన మహిళలకు జన్మ జన్మలకు రుణపడి వుంటానని, వారి కుటుంబాల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు.

## ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే

-అమాయక ఆదివాసీలపై నిర్బంధాలకు స్వస్తి చెప్పాలి
-ఆపరేషన్ కగర్ పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులు, హత్యలు ఆపాలి
-జల్ జంగల్ జమీన్ (భూమి, అడవి, నీరు మాదే) అనే నినాదంతో అడవి బిడ్డలను
-ఏకంచేసిన గొప్ప నాయకుడు కొమరం భీమ్
-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని.పాత సూరారం గ్రామంలో కొమరంభీం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## 'బంజారాల తీజోత్సవ పండుగ షురూ

**-వేడుకలకు సర్వం సిద్ధం.**



కామారెడ్డి,ఆగస్టు9(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

గిరిజనుల సంస్కృతి,సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు ప్రతీక తీజ్.సాంకేతిక యుగంలోనూ గిరిజనులు తమ కట్టుబాట్లు,జీవన విధానాన్ని తప్పకుండా పాటిస్తున్నారు.ప్రతి శ్రావణమాసంలో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.కామారెడ్డి జిల్లాలో తొమ్మిది రోజులపాటు పెండ్లికాని యువతులు,మహిళలు బుట్టల్లో గోధుమలు,శనగలు అలికి ఆలయం వద్ద పందిళ్లపై పెడతారు.రోజూ వాటికి నీరు పోస్తూ.. కూడళ్ల వద్ద ఆడిపాడుతారుఈ సందర్భంలో వేషధారణ,చేసే నృత్యాలు విభిన్నంగా,ఆకట్టుకునే విధంగా ఉంటాయి.చివరి రోజు మొలకల బుట్టలను బావులు,చెరువుల్లో నిమజ్జనం చేయడంతో వేడుక ముగుస్తోంది.ఈ వేడుకతో కామారెడ్డి జిల్లా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది.దీంతో ఆడపడుచులకు పెండ్లిళ్లు పంటలు సమృద్ధిగా పండుతాయని,పంటలు సమృద్ధిగా బంజారుల నమ్మకం.

## రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలి
## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ఆగస్టు 9 తెలంగాణ పత్రిక



రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా చేయిస్తున్నదని రైతులు18 -59 సంవత్సరములు (14-08-1966 14-08-2007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ 05-07 2025 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని అన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చేయించుకోవాలని అన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## పండుగ పూట విషాదం

**-నిద్రలోనే ప్రాణాలు విడిచిన యువకుడు**
**-రాఖీ పండుగ పూట గ్రామంలో విషాదం**

గొల్లపల్లి ఆగస్టు 09తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో రాఖీ పండుగకు బంధువులు రాఖీలు కట్టిన అనంతరం భోజనం చేసి పడుకున్న యువకుడు నిద్రలోనే ప్రాణాలు విడిచిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామంలోని గరిగంటి అనిల్ (24) అనే యువకుడు హైద్రాబాద్ లో పీజీ చదువుతున్నాడు. రాఖీ పండుగకు నాలుగు రోజుల క్రితం ఇంటికి రాగా అక్క బంధువులు రాఖీ కట్టిన అనంతరం భోజనం చేసి మధ్యాహ్నం పడుకున్నాడు. సాయంత్రం నిద్ర లేపడానికి వెళ్లగా చప్పుడు లేక పోవడంతో వెంటనే ప్రభుత్వ అస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. కాగా నిద్రలోనే హార్ట్ ఎటాక్ వచ్చినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.

## నేడు మఠంపల్లి లో ముత్యాలమ్మ జాతర

మఠంపల్లి, ఆగస్టు 9(తెలంగాణ పత్రిక )

మండల కేంద్రమైన మఠంపల్లి లో ఆదివారం ముత్యాలమ్మ పండుగను నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ కులపెద్దలు గ్రామంలో టామ్ టామ్ వేయించారు. కులాలకు అతీతంగా గ్రామస్థులు జాతరలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అక్కాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ

గుండాల ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక).



సోదర సోదరీల అనుబంధాన్ని మరింత బలపరిచే పవిత్రమైన రాఖీ పండుగను ఈ సంవత్సరం ఆగస్టు 09 తేదీన ఘనంగా జరుపున్నారు. ఈ పండుగ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి, ఆయుష్షు, ఆరోగ్యం, అభివృద్ధి కోరుతూ ప్రార్థనలు చేస్తారు. సోదరులు తమ సోదరీమణులను రక్షిస్తాననే హామీ ఇస్తారు.

## మంత్రికి రాఖీ కట్టిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ సతీమణి



రాయికోడ్ మండల కేంద్రంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్ గారి సతీమణి మంత్రి దామోదర్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసిన

**-మహిళా సమైక్య నాయకురాలు. కరిసే, రత్నకుమారి**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 9 తెలంగాణ పత్రిక.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని పాత సూరారం గ్రామపంచాయతీ నందు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా గౌరవ విగ్రహానికి పూలమాల వేసిన వాళ్ల అర్పించిన. మహిళా సమైక్య నాయకురాలు కరిచే రత్నకుమారి మాట్లాడుతూ. ఆదివాసీలు ఈరోజు సమాజంలో తలెత్తే విధంగా. ఉన్నారంటే అది కూర సాధనకే. పనిచేయాలని. ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విగ్రహ ఆవిష్కరించిన స్థానిక శాసనసభ్యులు. కూనంనేని సాంబశివరావు. జిల్లాకార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా, ఈ కార్యక్రమంలో రక్ష బందన్ శుభాకాంక్షలు తెలియజే స్థ, పాషా,శ్వనాథం,పూర్ణ, అన్నలకి, రాకీలు,కట్టి మహిళా సమాఖ్య తరుపున. శుభాకాంక్షలు తెలియజే స్తున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మండల నాయకులకు పెండ్లికి ఆహ్వానించిన మంత్రి దామోదర



తెలంగాణ పత్రిక ఆగస్టు9

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోదరుడు రామంచదర్ కూతురు వివాహానికి మండల నాయకులు హాజరు కావాలని శనివారం మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పెండ్లి పత్రికను ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా ధర్మపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,ప్రవీణ్ గార్లను ఆహ్వానం పలికాడు. ఈ కార్యక్రమంలో దర్మాపూర్ గ్రామస్తులు అయిన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శాంతకుమార్,నాయకులు ఖాజమీయ, చాన్ సాబ్, నజీమ్,గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వైభవంగా 31వ కొండగట్టు గిరి ప్రదక్షిణ







**-స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తి**
**- అర్చకుడు సురేష్ ఆత్మారాం మహారాజ్**

కొడిమ్యాల ఆగస్టు 09 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామ పరిధిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద 31వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ సంవత్సరం శ్రావణ మాసం, శనివారం, రాఖీ పౌర్ణమి రోజు శ్రవణ నక్షత్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడగా,చిలుకూరు బాలాజీ శివాలయం అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.ప్రదక్షిణ మార్గమధ్యంలో సీతమ్మ భాయి వద్ద రాఖీ పండుగను పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, అన్నాచెల్లెళ్ల అనుబంధంతో రాఖీలు కట్టి నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం కలిసి దేశానికి ధర్మానికి రక్షగా ఉందాం అని రాఖీ కట్టి పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులు పారాయణం, భజనలు, కీర్తనలు చేస్తూ స్వామివారి స్మరణతో గిరిప్రదక్షిణను కొనసాగించారు.ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ,"గిరి ప్రదక్షిణ స్వామివారి ప్రసాదం కోసం కాదు, ధర్మ పరిరక్షణ కోసం, దేవాలయాల సంరక్షణ కోసం, దేశం కోసం చేస్తున్న ఆధ్యాత్మిక ప్రయత్నం"అని స్పష్టం చేశారు. అంతరం శ్రవణా నక్షత్రం శ్రావణమాసం శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా కోడిమ్యాలలోని నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ నూతనంగా ఈరోజు చేపట్టారు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానికుల తోడ్పాటుతో గిరిప్రదక్షిణ మరింత వైభవంగా సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**-ముఖ్య అతిథిగా హాజరైన జహీరబాద్ నియోజకవర్గం అధ్యక్షులు న్యాయవాది శంకర్ ముదిరాజ్**

తెలంగాణ పత్రిక ఆగస్టు9



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకొల్ గ్రామంలో ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో పురవీధుల గుండ అంగరంగ వైభావంగా పండుగ సాయన్న జయంతి సందర్భంగా భారీ ఊరేగింపు అనంతరం కంకొల్ లో జెండా ఆవిష్కరణ చేసి కంకొల్ గ్రామంలో ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి ఉత్సవాలు ప్రభు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని కంకొల్ గ్రామంలో పురవిధుల గుండా పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని ముదిరాజ్ సంఘం నాయకులు వివిధ మండలాల నాయకులు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా పండుగ సాయన్న జెండాను తీసుకువచ్చి గ్రామ సమీపంలో గల చౌరస్తాలో జెండా ఆవిష్కరించి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది సభలో పండుగ సాయన్న విగ్రహం జహీరాబాద్ కు చెందిన సంగప్ప ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి విగ్రహం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు ఆతరువాత తరువాత జహీరాబాద్ సదాశివపేట మునిపల్లి జరసంఘం మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న 18వ శతాబ్దానికి చివర్లో జన్మించినాడని ప్రజా వీరుడు తెలంగాణ సుపరిచితుడు పాలమూరు బిడ్డ 38 సంవత్సరాల మధ్య చంపివేయబడ్డాడు అతని గురించి ఎంత చెప్పినా తక్కువేనని అదేవిధంగా అందోల్ నియోజకవర్గం అభివృద్ధి కి మారుపేరు అయినటువంటుంటి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలవడానికి జోగిపేటలో ముదిరాజ్ నాయకులు పెద్ద ఎత్తున బహిరంగ సభ చేసి ఓట్లు వేసి గెలిపించుకోవడం జరిగిందని ముదిరాజ్ సంఘం జహీరాబాద్ అధ్యక్షులు న్యాయవాది శంకర్ తెలియపరిచారు ప్రస్తుత పరిస్థితుల్లో దామోదర్ సార్ గారు మ నిరుపేదలైన ముదిరాజుల పట్ల సానుభూతి తెలిపి ముదిరాజుల భవనానికి అందోల్ నియోజకవర్గం లో మరియు ప్రతి మండలానికి ఒక ముదిరాజ్ భవనం కు స్థలాని కేటాయించి ముదిరాజ్ బిడ్డలను గుండెల్లో పెట్టుకునే నాయకుడు దామోదర్ రాజనర్సింహా అని కొనియాడారు గత ప్రభుత్వంలో జహీరాబాద్ లో ఎకరం భూమి ఒక కోటి రూపాయలు ముదిరాజ్ భవనానికి మంజూరి చేసినారు ప్రభుత్వం మారడంతో వాటిని మళ్లీ తిరిగి తీసుకోవడం జరిగిందని ఇచ్చి తీసుకోవటం ముదిరాజ్ లను కించపర్చటమే కావున దయచేసి మంత్రి గారు మ జహీరాబాద్ మళ్ళీ భవన నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించి ఇచ్చిన స్థలానికి ప్రభుత్వం ద్వారా అన్ని రకాల అనుమతులు ఇప్పించి న్యాయం చేయగలరని వేడుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో ప్రభు ముదిరాజ్ కన్న బోయిని శివకుమార్ జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి రఘుముదిరాజ్, సదాశివపేట శ్రీను కోహిర్,మల్లేశం మొగుడంపల్లి మల్లేశం జహీరాబాద్ ముదిరాజ్ సంగం ప్రధాన కార్యదర్శి విట్టల్ రమేష్, వీరిశెట్టి సంగప్ప మల్లికార్జున్ పల్లి ముదిరాజ్ నాయకులు రాజు యస్ యస్ ఛానల్ చైర్మన్ నర్సిములు తెలంగాణ యూత్ జర్నలిస్ట్ పేడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్నలిస్ట్ శేఖర్ ముదిరాజ్, నాగ్వర్ తాజా మాజీ సర్పంచ్ పాండు ముదిరాజ్ తదితర మండలాల గ్రామాల ముదిరాజ్ బంధువులు పెద్దలు యువకులు అభిమానులు భారీగా పాల్గొన్నారు

# నాటి..., గిరిజన జీవనం ..?





మణుగూరు ఆగష్టు 9, తెలంగాణ పత్రిక.

గిరుల నడుమల హరివిల్లులా సంస్కృతి నిలయం ! పవనములను బవనములుగా నిర్మించే జల శిఖరం ! పలు కళలు తలుపు తెరచే అడవిజాతి ఆహ్వానం ! బువినెక్కడ శోధించిన దొరకని ఆచారాల నిది ! రాయి రవికి భువికి వనముకు పూజించే నిస్వార్థ విధి ! నగదులేని అర్థాత ! విక్రయాల బాధ్యత ! ముడిసరుకు నాణ్యత ! వస్తువు మార్పిడిద్వారా వనరులన్నీ విఖ్యాత ! ఎరువులు కరువులు రాని ఎడ్లపేడ జీవన పరువు ! పాములు జీవులు కాపాడే పంటలోని అణువణువూ ! సేంద్రియ వ్యవసాయమే లేని !శ్రమదోపిడి కానరాని ! ఉమ్మడి పనుల పంపకాలు ! అనాదిగా వస్తున్నా వృత్తులవారి దాన్యపంపకాలు ! నాగలిగొర్రు బండి చక్రం నరికిన వడ్రంగికి ఓ బస్తా ! సౌరం గడ్డం జుట్టు చేసి మంగలి మరుబస్తా ! పొడిచిన సూర్యుణ్ణి చూస్తూ ఒక కుండా !పడమటి వాలే సూర్యుణ్ణి చూస్తూ మరు కుండా ! తాటికల్లుతాతకు సంవత్సర వడ్ల భాగం ! పొలము గొడ్డు చూసే పనివాడికి పంట భాగం ! కోసినపంటని కొలిచి తురుపాళ్లు తూకమేసి కుంచాలుగా ఓడిన పోసి ! చివరికి చెరువుల పొలముల తల్లులని మొక్కి ! కోళ్లు మేకలు కోసి కూలివారి జాతర ! పొలముకు బలమును పెంచే తొలి పూజ ఏరువాక ! రోహిణి శ్రావణుల నడుమా వణపూజలు వర్షముకై ! ఇల్లులు పెళ్లిళ్లు కట్టేముందు పాలకట్టే కుటుంబమేట్టు ! ఎముకలు గీముకలు విరిగి మేకపాలు చెట్ల బెరడు ! చిన్నపిల్ల సందులు ఉమ్మెత్త బంధువు ! తల్లిపోసి దేవతకి తాటికల్లు వరబోసి ! బెణుకుడు మన శరీరాలు పందికొవ్వే తగ్గే నాడు ! ప్లాస్టిక్ బూతులు లేని భూతాల స్వర్గధామం ! వేటకు విల్లును వదిలే ఏకలవ్య జాతి గుణం ! ఇప్పపువ్వు సారాయి ఈక్కడవిరికి దొరికే మత్తుపాని ! పారె వాగుల స్నానం! పొద్దంత్త చేపల కోసం ! పడమటి సంధ్య రాగం ! ఇల్లు చేరే నిత్యా కార్యం ! పురుడుకు వచ్చిన ప్రసరకి మంత్రసాని మహాత్య వరం ! చెట్టుకు ఉయ్యాల వేసి! నెలల బిడ్డని దానిలోసి ! చేనుకు చాకిరీ చేసి ! పెంపుడు జంతువు కాపలా గాసి ! సేదతీరి రోజులవి ! పక్షులు గూడును వెతకని గిరిజన గృహాలు పక్షిగూళ్ళు ! పాములు పగ పట్టని ప్రతికారమే లేని ప్రకృతి భూమి ! వెన్నెల రాత్రుల్లో నులక మంచాల అరుగులు ! పేదరాశి పెద్దమ్మ చాత్రాలు !చీకటి చలిమంటలలో చిగురించే చిత్రాల ప్రేమలు ! రాయి ని మొక్కి పసుపు కొమ్ము మొక్కు తోటి ఏకమయ్యే ఆదివాసి కొత్త జంట ! పొమ్మనలేక పొగపెట్టే తేనెపెట్ట తేనెకై ! వెదురు కంచె గోడలు ! కట్టెల పొయ్యి మీద వంటకాలు ! ఎంతకీ ఎదగని అహంకారాలు ! మొక్కమొక్క లో ప్రకృతి వైద్యం చూపే నిత్యా సంజీవ నిలయం ! నూనె వెలుగు దీపాలు ! నూనూగు మీసాల పోరగాళ్ల పోటీలు ! దేవర చెప్పే దేవతల సత్యాలు ! అసత్య మాటే ఎరుగని కట్టుబాటులు ! బండారి బొట్టుపెట్టి బాలా దీవిస్తే బతికినాటకాలం భక్తుడిగా మారినా మరుపురాని వైనాలు ! కోతి లోన మారుతీ !సింహములో నృసింహుడు ! పులిలోన అయ్యప్ప ! పాములోన నాగరాజు ! ఎలుగుబంటి భల్లూకం ! వేపచెట్టు సత్యనారాయణ ! రావిచెట్టు జేస్తమాత ! మారేడు శివపాదము ! జమ్మిచెట్టు పాండవుల గట్టు ! చెట్టుచెట్టులో చుట్టాన్ని చూపెట్టి చుట్టాలే అడవిబిడ్డలు ! వచ్చి పోయే అన్నలకు వండిపెట్టే అన్నాలు ! అమాయక నవ్వులే వారికున్న విన్నపాలు ! అంతరించు గద్దలకు ఆత్మబంధువు గిరిజనులు ! తేనెలు వెతుకు వారి నిర్దేశాలు గరుడ మార్గాలు తుదకు పంపకాలు ! కాకి తెచ్చు ఇనుపతీగలు ! కంచెలు కట్టు వాహకాలు !చీకటినా మిణుగురులు ! చిత్రమైన వెలుతురులు ! చినుకులకి తడిసిన తొలి వాసనలు ! చింతచెట్టు చిగురులు ! పచ్చి చింత చారులు ! తునికాకు తునికి కాయ !ఎక్కులు తెచ్చే ఎలగపండు ! మడ అడవిలా ఉండే మారేడు గుజ్జు పలం! కొలతలు లేని అంచనా మిగులు అమ్మకాలు ! నాటుకోడి వంటలు నాటు గుడ్డు మందులు !నాటకాలు వేసే పండగ తిరునాళ్ళు !గజఈత గంతులు ! చెట్ల కింద పైసలటా ! తగిన మైకంలో తన్నులుతిన్న వైనాలు !తన్నిన వైపులు ! చెప్పుకుంట పోతుంటే గిరిజన జీవనమనుగడ భాగవతము దాటునంట !(ఒకనాటి అడవి బతుకు నేటి వ్యధాలల్లో చిరునామా ! నేటి గిరిజన స్థితి... వనములు రణముల ద్వారా ఖననం అవుతుతున్న క్షిణితి ! వలసలు మలుపులు దాటి జన సముద్రనా వికృతి ! గనులతో ధ్వంసం చేస్తూ ! వన్య జీవుల మనుగడ కోస్తూ ! వనరులను ఆవిరిచేస్తూ ! అటవీసంపదని మేస్తూ ! గిరిజన ఆచారాలలో అరాచకాలు సృష్టిస్తు ! మాత మార్పిడి విషసర్పం వేస్తూ ! దళారుల ఉన్మాదం భరిస్తూ ! అమాయకాయక గిరిజన రిజర్వేషన్ బినిమిగా మారుస్తూ ! రసాయనిక ఎరువులు సారం కోల్పోతున్న బూతల్లి స్థితి ! తాటికల్లులోనే కుళ్ళు మొలసే ! రాత్రికిరాత్రే విషము కలిపే ! మెడికల్ క్యాంపులు పెట్టి గిరిజనులపై ప్రయోగాల చుట్టి ! ఇంఫార్మర్ గా ముద్ర పెట్టి ! జీవితాన్ని మట్టుబెట్టి ! ఇంటికో విధవ ! ఊర్లకు ఉర్లె ఇంటి పెద్ద కొదవ ! కొండదిగిన కొండా జాతి ! అనకొండలా మింగుతున్న ప్రాశ్చత్య సంస్కృతి ! చలకలకు నీరులేక కళ్లలో కన్నీరు రాక ! అల్లరి మూకల రాక ! అడ్డుచెప్పే వరులేక ! గిరిజన బతుకుల రోడ్డు గతుకుల రోడ్డయె ! [illegible] మార్గాలు ! [illegible] కూలుతున్న కుటుంబాలు ! [illegible] చూస్తూ ! [illegible] నేటి సంస్కృతి ! గిరిజనుల ద్వారా బలవంతపు గంజాయి సాగు ! [illegible] చావు పాడే నేటికీ దవాఖాన వాహనాలు ! కనిపించని కరెంటు స్తంభం ! కనికరించని ప్రభుత్వ సంక్షేమం ! [illegible] సువబుల్ వాణిజ్జపు కబ్జాలు ! [illegible] దుర్మార్గులు ! గిరిజన సర్టిఫికెట్ [illegible] అంతరించిపోతున్న వారి జీవన ప్రమాణాలు ! అల్లూరిని కొమరం బీమ్ కన్నా విశ్వాసపు గిరిజన చరిత నీదు ఆధునిక యాంత్రికల కింద నలుగుతున్న నగరీకరణ హతులు చెప్పుకుంటూ పోతుంటే ఋగ్వేదము కన్నీళ్లు పెట్టె... వ్యాసరూప



కల్పన, డాక్టర్, తమ్మిసెట్టి. సాంబశివ రావు. మణుగూరు.